సమీక్ష
గత వారంరోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

19-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 351 పేజీలు: 12 వెల: 8.00

## తొలిరోజునే ట్రంప్ 10 ఉత్తర్వులు!

రేపు ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

## కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్ల దాడి

9లో


# ప్రతిష్ఠాత్మకంగా 'స్వచ్ఛాంధ్ర'

- ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఇదే కార్యక్రమం
- సీమరైతు మీసం తిప్పేరోజొస్తుంది
- రెండేళ్లలో పోలవరం పూర్తి
- పేదరికం లేని సమాజమే ఎన్టీఆర్ లక్ష్యం: సిఎం చంద్రబాబు



**కడప, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని, నెలలో ప్రతి మూడవ శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం మాత్రమే నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి శనివారం మైదుకూరులో శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా మాజీ సిఎం దివంగత ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో చంద్రబాబు మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర విజయవంతానికి ఐదు సూత్రాలు అమలు చేస్తామని, తద్వారా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారుస్తామని అభిప్రాయపడ్డారు. 12 నెలల్లో ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని, ప్రతి ఇంటి వద్ద నూరు శాతం చెత్త సేకరణ ద్వారా విద్యుదుత్పత్తితోపాటు మరికొన్ని లాభాలు కూడా ఉంటాయని తెలిపారు. అక్టోబర్ 2వ తేదినాటికి ఎక్కడ కూడా చెత్త లేకుండా చూస్తామని పూర్తి స్థాయిలో అక్టోబరు 26 నాటికి ఈ కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర ద్వారా స్వచ్ఛభారత్‌లో ఎపిని అగ్రగామిగా నిలబెడతానని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి సభలకు బయట నుంచి జనాలను తరలించి ఆర్భాటం చేశారని, ఇక నుంచి దీనికి చెక్ పెట్టినట్లు సిఎం పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో పోలవరం పూర్తి చేసి రాయలసీమ ప్రాంతంలోని ప్రాజెక్టులకు ఎన్టీఆర్ జలయజ్ఞంలో భాగంగా నీరందిస్తామని హామీ ఇచ్చారు. తద్వారా కరవుసీమలో రైతు మీసం తిప్పే రోజు దగ్గరలోనే వస్తుందని అన్నారు. ఎన్టీఆర్ వల్లే సీమలో ప్రాజెక్టుల నిర్మాణం జరిగిందన్నారు. గోదావరి పెన్నా పోలవరం పెరకచర్ల వరకు అనుసంధానం చేస్తే గేమ్ చేంజర్‌గా తయరవుతుందని ఎట్టి పరిస్థితుల్లో పెరకచర్లకు నీరు తీసుకురావడం తన జీవిత ఆశయమన్నారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పి పేదల జీవితాలను మార్చిన ఘనత ఆయనదేనన్నారు. ఆనాడే రూ.35 పింఛన్ పథకాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టగా ఆయన స్ఫూర్తితో ఇప్పుడు రూ.4వేలు పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కడప జిల్లాను

>>2



శనివారం రాత్రి విజయవాడ వచ్చిన అమిత్‌షాతో భేటీ అయిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్

# ఎపికి పూర్తి సాయం

- హామీలన్నీ అమలు..
- ఎన్డీయె సర్కార్లకు ఢోకాలేదు..
- సిఎం చంద్రబాబు నివాసంలో విందుకు హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా
- నేడు గన్నవరంలో ఎన్డీఆర్ఎఫ్ వేడుకకు హాజరు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఎన్డీఏ కూటమి అభ్యున్నతి బాటలో సంఘటితంగా ముందుకు సాగుతుందని కేంద్రమంత్రి అమిత్‌షా వ్యాఖ్యానించారు. కేంద్రంలోను, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం బహుళ ప్రయోజనాలున్నాయని వ్యాఖ్యానించారు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ ఆయనను టిడిపి, జనసేన, బిజెపికి చెందిన 14మంది కీలక రాష్ట్ర నాయకులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో నేరుగా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేరుకున్నారు. ఆయనకు అక్కడ సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. ఆ వెంటనే అమిత్‌షా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడారు.

>>2

# నేడు దావోస్ పర్యటనకు సిఎం

## డబ్ల్యుఇఎఫ్‌లో బిజినెస్ దిగ్గజాలతో భేటీలు

**విజయవాడ, జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** బ్రాండ్ ఎపి ప్రమోషన్ నినాదంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు ఈ నెల 19వ తేది అర్ధరాత్రి దాటి తరువాత వెళుతున్నారు. ప్రపంచ బిజినెస్ దిగ్గజాలు వచ్చే ఈ సదస్సులో భాగస్వాములు అవ్వడం ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో పెట్టుబడుల సాధనకు సిఎం చంద్రబాబు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. దేశానికి సంబంధించి పలు దిగ్గజ సంస్థలతో పాటు గూగుల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు కూడా ఇప్పటికే ఎపిలో పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పారిశ్రామిక దిగ్గజాలతో ఉన్న పరిచయాలు, గతంలో సాధించిన విజయాలు కారణంగా 7 నెలల కాలంలోనే పెద్ద సంఖ్యలో పెట్టుబడులవచ్చాయి. ముఖ్యంగా పారిశ్రామిక వేత్తల్లో నమ్మకాన్ని కల్గించిన చంద్రబాబు... పెట్టుబడుల విషయంలో ఒక పాజిటివ్ వాతారణాన్ని తీసుకురాగలిగారు. దీంతో దేశంలోని ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులపై ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు రూ. 4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులపై ఒప్పందాలు జరిగాయి. వీటిలో కొన్ని ప్రాజెక్టులకు ఇప్పటికే శంకుస్థాపనలు కూడా జరిగాయి. రానున్న రోజుల్లో అర్సెల్లార్ మిత్తల్ స్టీల్ పరిశ్రమ, బిపిసిఎల్ వంటి ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభం కానున్నాయి.

**జాబ్ ఫస్ట్ విధానం**

ఎన్నికల్లో ప్రకటించినట్లు 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాల సాధన లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 20 లక్షల ఉద్యోగ, ఉపాధి

>>2

## ఆర్జీకర్ కేసులో సంజయ్‌రాయ్ దోషి

## పట్టుబడిన సైఫ్ కేసు నిందితుడు

## అద్దె ఇళ్లలోని వారికి సైతం ఉచిత విద్యుత్: కేజ్రీవాల్ హామీ

9లో



శనివారం పోలవరం డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభించిన దృశ్యం

## పోలవరం డయాఫ్రంవాల్

# నిర్మాణం ఆరంభం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు వద్ద నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గత వైఎస్సార్సీ హయాంలో ప్రాజెక్టు పనులు నిలిచిపోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పనులను మళ్లీ పట్టాలెక్కించారు. ఈ నేపథ్యంలోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన పనులను ఇవాళ కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది.

ఇందులో భాగంగా ఉదయం 10:19 గంటలకు కొత్త డయాఫ్రంవాల్ నిర్మాణ పనులను జలవనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. ముందుగా ప్రాజెక్టు ప్రాంతంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. అనంతరం భారీ యంత్రాలకు పూజలు చేశారు. పనులను బావర్ కంపెనీ ప్రతినిధులు ప్రారంభించగా ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించారు. ఈ నిర్మాణం కోసం ప్లాస్టిక్ కాంక్రీట్‌టీ5 మిశ్రమాన్ని వినియోగించనున్నారు. మొత్తం ప్రాజెక్టు పూర్తయితే 194 టిఎంసిల మేర నీటిని నిల్వ చేయవచ్చు. గతంలో టిడిపి హయాంలోనే డయాఫ్రం వాల్ నిర్మించినా వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2020 గోదావరి వరదలకు అది మూడు చోట్ల దెబ్బతింది.

>>2

## తొక్కిసలాట ఘటనపై కేంద్రహోంశాఖ విచారణ

**తిరుమల, జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** పది రోజుల వైకుంఠద్వారదర్శనాలకు ఆఫ్‌లైన్‌లో ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లు జారీకి ముందే తిరుపతిలో తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతిపై కేంద్ర హోంశాఖ కూడా విచారణ చేపట్టనుంది. ఇప్పటికే ఈ ఘటనపై పలువురు జాతీయ మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం, హైకోర్టులో న్యాయవాది పిల్ దాఖలు చేయడం వంటి వాటితో కేంద్రహోంశాఖ స్పందించింది. ఈనెల 8వతేదీ తిరుపతిలో ఏం జరిగింది, తొక్కిసలాటకు కారణాలు, తిరుమల లడ్డూవితరణ శాలలో అగ్ని ప్రమాదం ఘటనపై విచారణ చేయాలని కేంద్ర హోంశాఖ ఆదేశించింది. దీనికోసం అదనపు కార్యదర్శి సంజీవ్ కుమార్ సోమ

>>2

# స్వచ్ఛాంధ్రకు అంకితం కావాలి

## 35 మంది పారిశుధ్య కార్మికులను సత్కరించిన డి. సిఎం పవన్



శనివారం చెత్తవాహనం ప్రారంభించి, స్వయంగా నడుపుతున్న పవన్ కల్యాణ్

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నంబూరు గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త వివిధ నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మికంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కళ్యాణ్‌కు చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని పవన్ కళ్యాణ్ అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల

>>2

# వెంకన్న సాక్షిగా.. పుష్ప'విలాపం'!




భక్తుడు సమర్పించిన విగ్రహాలు

## కోటి రూపాయల పుష్పాలంకరణ తొలగింపుపై ఓ దాత ఆగ్రహం

## భక్తుల ఎదుటే తీవ్రస్థాయిలో ఆవేదన

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు పురస్కరించుకుని దాతల సహకారంతో ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుతున్న పుష్పాలంకరణలు, దేవుని దశావతారాల విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఈ అలంకరణల్లో భాగంగా బెంగుళూరుకు చెందిన దాత సుమారు కోటిరూపాయలు విలువైన విగ్రహాలు, పలురకాల సువాసనల పుష్పాలను విదేశాల నుండి ప్రత్యేకంగా తీసుకువచ్చి

>>2



శనివారం ప్రయాగరాజ్‌లో కుంభమేళా ఉత్సవాల సందర్భంగా సంగమంవద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ తదితరులు

# ఎపికి పూర్తి సాయం

>> ఈ సందర్భంలోనే సిఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.అమరావతి రాజధాని నిర్మాణ పనులు తిరిగి ప్రారంభించేందుకు ముందస్తు కార్యచరణ ప్రారంభమైనట్లు సిఎం చంద్రబాబు అమిత్‌షాకు వివరించారు. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకుల ద్వారా భారీగా రుణాల మంజూరుకు కేంద్రం అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. పోలవరం కోసం ప్రత్యేక నిధుల కేటాయించడమేకాకుండా,నేటి నుంచి నూతన డయాఫ్రమ్‌వాల్ నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ. 11 వేల 440 కోట్లతో ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించింది. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం తమకు అధికారికంగా ఈ ప్యాకేజీని ప్రకటించడం పట్లచంద్రబాబు,పవన్ కల్యాణ్‌లు అమిత్‌షాకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్ని అనుసంధానించేందుకు కొత్త జాతీయ రహదారులు, రైలు మార్గాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖ రైల్వేజోన్ ఏర్పాటును పనులను ముమ్మరం చేసి,వెంటనే పూర్తి చేయాలని, పారిశ్రామిక కారిడార్లు వేగవంతంగా ఏర్పాటు చేసేలా కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాదిలో తలసరి ఆదాయం ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యల్పమనే విషయాన్ని గమనంలోకి తీసుకొని రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి కల్పనకు అనువైన పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు అందించాలని సిఎం విన్నవించారు. విజన్ 2047లో పేదరికం నిర్మూలన కీలకంశగా తీసుకున్న పలు నిర్ణయాలని సిఎం చంద్రబాబు కేంద్రమంత్రి అమిత్‌షాకు వివరించారు.గత ఐదేళ్లలో విపరీతంగా పెరిగిన అప్పుల భారంతో రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు చేయి దాటిన విషయాన్ని వివరించానని పేర్కొన్నారు.

రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గ్రామీణాభివృద్ధి కేంద్ర సహకారాన్ని పవన్ కల్యాణ్ అమిత్‌షాను కోరారు.ఎన్డీఏ ప్రభుత్వ పక్షాలన్ని నిర్మాణాత్మక వైఖరిలో ముందుకు అడుగులు వేయాలని అమిత్‌షా సిఎం, డిప్యూటీ సిఎంలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమగ్ర ప్రణాళిక రూపొందించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను తిరిగి పట్టాలెక్కిస్తామని సీఎం పేర్కొన్నారు.ఆ తరువాత చంద్రబాబు నివాసంలో జరగనున్న విందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. అంతకు తెలుగుదేశం పార్టీ నుంచి మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత, సత్య కుమార్, కూటమి నేతలు అమిత్‌షాకు విజయవాడ విమానాశ్రయంలో స్వాగతం పలికారు. చంద్రబాబు నివాసంలో అమిత్ షాకు విందు ఏర్పాటు చేశారు. అమిత్‌షా ఆదివారం గన్నవరంలోని ఎన్‌డీఆర్‌ఎఫ్ వేడుకల్లో పాల్గొనున్నారు. కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం గన్నవరం నుంచి ఢిల్లీ వెళ్లనున్నారు.

**విమానాశ్రయంలో ఘనస్వాగతం**

రెండురోజుల పర్యటన నిమిత్తం అమరావతికి వచ్చిన కేంద్రహోంశాఖామంత్రి అమిత్‌షాకు గన్నవరం విమానాశ్రయంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. అమిత్‌షా న్యూఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో శనివారం సాయంత్రం గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్రమంత్రులు నారా లోకేష్, సత్యకుమార్ యాదవ్, అచ్చెంనాయుడు, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారధి, ప్రభుత్వ విప్‌లు యార్లగడ్డ వెంకట్రావ్, తంగిరాల సౌమ్య, పంచుమర్తి అనురాధ, యంపిలు వల్లభనేని బాలశౌరి, కేశినేని శివనాథ్, సియం.రమేష్, బిజెపి రాష్ట్రఅధ్యక్షులు దగ్గుపాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహనరావు, శ్రీరాం తాతయ్య, బోడె ప్రసాద్, సుజనాచౌదరి, నక్కా ఆనందబాబు, బిజెపి నాయకులు చిగురుపాటి కుమారస్వామి, జిల్లాకలెక్టర్ డికె.బాలాజీ, ఎస్పీ గంగాధర్, తదితరులు విమానాశ్రయంలో హోంమంత్రికి పుష్పగుచ్చాలు అందించి ఘనస్వాగతం పలికారు.




శనివారం కడపజిల్లాలో చేపట్టిన స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న సిఎం చంద్రబాబు

# ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛాంధ్ర'

>> ఆర్టికల్చర్ హబ్‌గా మారుస్తామన్నారు. మైక్రో ఇరిగేషన్‌కు 90 శాతం సబ్సిడీ ఇస్తే, దాన్ని గత ప్రభుత్వం తీసేసిందని, మళ్లీ ఆ సబ్సిడీ డ్రిప్‌కు 90 శాతం సబ్సిడీ ఇస్తామని భరోసా ఇచ్చారు. సీమలో ఫ్యాక్షనిజాన్ని తమ ప్రభుత్వ హయాంలోనే రూపుమాపినట్లు పునరుద్ఘాటించారు. ప్రపంచంలోనే సుందరమైన ప్రదేశాలలో ఒక్కటైన గండికోట టూరిజాన్ని అభివృద్ధి చేసి ఉపాధి అవకాశాలను కల్పిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.80 కోట్లు మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా రాజోలి బండ ఆనకట్టను అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు సాగునీరందిస్తామని సిఎం హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో ఎపి అభివృద్ధి పరుగులు పెట్టనున్నట్లు తెలిపారు. పోలవరం పనులు పట్టాలెక్కించడంతోపాటు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజి వచ్చిందని రూ.50వేల కోట్లతో జాతీయ రహదారి అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రూ.70వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నామని, ప్రస్తుతం 12.94శాతం వృద్ధిరేటు సాధించామని, దీన్ని 16 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీఠ వేస్తున్నామని, అందులో భాగంగానే రూ.130 కోట్లతో కార్యకర్తల భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పుట్టా సుధాకర్‌యాదవ్, వరదరాజులరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, మాధవిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ శ్రీధర్, డిఐజి కోయ ప్రవీణ్, జెసి అదితిసింగ్, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దయాఫ్రంవాల్ నిర్మాణం ఆరంభం

>> ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, ఇసుకను వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం చేపడుతున్నారు. ఇందులో భాగంగా మొత్తం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించనున్నారు. కనిష్ఠంగా 20 మీటర్లు, గరిష్ఠంగా 94 మీటర్ల లోతు నుంచి నిర్మాణం చేపట్టనున్నారు. ఇందుకోసం 3 ట్రెంచ్ కట్టర్లు, 3 భారీ గ్రాబర్లు, 3 డిశాండింగ్ యూనిట్లు వంటి భారీ యంత్రాలను జర్మనీ నుంచి తెప్పించారు.1.396 కిలోమీటర్ల పొడవైన డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం ప్రణాళికలు రూపొందించారు. 1.5 మీటర్ల మందంతో నది ప్రవాహ మార్గంలో భూమి లోపల దీని నిర్మాణం చేపట్టనున్నారు. సగం నిర్మాణం పూర్తి కాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్ జారీ చేసింది. కొత్త డయాఫ్రం వాల్ కోసం రూ.990 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుంది. నిర్దేశించిన లక్ష్యానికి ముందుగానే దీని నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.డయాఫ్రంవాల్‌పైనే ప్రాజెక్ట్‌లో అత్యంత కీలకమైన ఎర్త్ కం రాక్‌ఫిల్ డ్యాం నిర్మించనున్నారు. దాదాపు 2 కిలోమీటర్ల పొడవైన ఇసిఆర్ఎఫ్ డ్యాం పూర్తయితే గోదావరి నీటిని రిజర్వాయర్‌లో ఒడిసిపట్టేందుకు వీలవుతుంది. మొత్తం ప్రాజెక్టు పూర్తయితే 194 టిఎంసిల మేర నీటిని నిల్వ చేయవచ్చు. గతంలో తెలుగుదేశం హయాంలోనే దయాఫ్రంవాల్ నిర్మించినా వైఎస్సార్సీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2020 గోదావరి వరదలకు దయాఫ్రమ్ వాల్ మూడు చోట్ల దెబ్బతింది. ఇసుక కోతకు గురై అగాధాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, ఇసుకను వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణం చేపడుతున్నారు.కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణంలో భాగంగా మొత్తం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమాన్ని వినియోగించనున్నారు. కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణానికి 998 కోట్ల రూపాయల వ్యయం కానుంది. ప్రస్తుతం ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు దయాఫ్రమ్ వాల్ సగం నిర్మాణం పూర్తయ్యాక సమాంతరంగా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం పనులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏడాదిన్నరలోగా కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూలు ఖరారు చేసింది.

# స్వచ్ఛాంధ్రకు అంకితం కావాలి

>> వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పొన్నూరు శాసన సభ్యులు దూళిపాళ్ల నరేంద్ర పాలుపంచుకున్నారు.ఇక ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలుకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్ల బహూకరించారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు.

## డి.సిఎం పవన్ క్యాంప్ ఆఫీస్‌పై ఎగిరిన

# గుర్తు తెలియని డ్రోన్

## తీవ్ర ఆందోళనలో జెఎస్పీ కార్యకర్తలు, డిజిపికి ఫిర్యాదు

**విజయవాడ.జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్యాంపు కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగరడం తీవ్ర కలకలం రేపుతోంది. శనివారం మధ్యాహ్నం 1:30 నుంచి 1:50 గంటల వరకూ దాదాపు 20 నిమిషాలపాటు డ్రోన్ ఎగిరినట్లు జనసేన నేతలు గుర్తించారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి పార్టీ నేతలు తెలియజేశారు. దీంతో భద్రతా పరమైన కారణాల దృష్ట్యా డిజిపి కార్యాలయానికి డిప్యూటీ సిఎం కార్యాలయ సిబ్బంది సమాచారం అందించారు. అలాగే గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం విషయాన్ని తెలియజేశారు నిర్మాణంలో ఉన్న పార్టీ కార్యాలయం భవనంపై డ్రోన్ ఎగరడం పలు అనుమానాలను తావిస్తోంది. ఇటీవల అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లా పర్యటనకు పవన్ కల్యాణ్ వెళ్లగా అక్కడ నకిలీ ఐపిఎస్ హడావుడి చేశారు. అనంతరం అతన్ని పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు విజయవాడలో ఇటీవల ప్రారంభమైన బుక్ ఫెస్టివల్‌లో స్టాల్స్‌ను పవన్ పరిశీలిస్తుండగా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. తాజాగా జనసేన కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగిరింది. ఇలాంటి వరస ఘటనలతో జనసేన శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నేతపై ఎవరైనా కుట్రలు పన్నుతున్నారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# నేడు దావోస్ పర్యటనకు సిఎం

కల్పన టాస్క్ ఫోర్స్‌కు మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టు బడుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఇతర రాష్ట్రాల పోటీని తట్టుకుని నిలబడేందుకు ప్రభుత్వం దాదాపు 15కు పైగా కొత్త పాలసీలను ప్రకటించింది. జాబ్‌ఫస్ట్ విధానంతో తెచ్చిన ఈ కొత్త పాలసీలతో పెట్టుబడుదారులను ఆకర్షిస్తోంది. ఇండస్ట్రియల్ డవల్మెంట్ పాలసీ, ఎంఎస్ఎంఇ పాలసీ, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ, ఎలక్ట్రానిక్ పాలసీ, ప్రైవేటు పార్క్ పాలసీ, క్లీన్ ఎనర్జీ పాలసీ, సెమికండ్టర్ పాలసీ, డ్రోన్ పాలసీ, డాటా సెంటర్ పాలసీ,స్పోర్ట్స్ పాలసీలు, టూరిజంకు పరిశ్రమ హోదా వంటి నిర్ణయాల ద్వారా పెట్టుబడుల కోసం ప్రయత్నాలు చేస్తోంది. ఈ అంశాలను దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో ప్రముఖంగా ప్రస్తావించి పెట్టుబ బడులకోసం నెట్వర్క్ చేయాలనేది ముఖ్యమంత్రి ఆలోచనగా ఉంది. రాష్ట్రంలో ఉన్న మానవ వనరులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ రాయితీలు, సమర్థవంతమైన నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించడం ద్వారా జాతీయ అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించేందుకు సిఎం దావోస్ పర్యటనను వేదికగా చేసుకోబోతున్నారు.

**నేటి రాత్రి ఢిల్లీ నుంచి జ్యూరిచ్‌కు సిఎం బృందం**

కొత్త పాలసీలు, రాష్ట్ర అనుకూలతలు వివరించి పెట్టుబడిదారులకు ఆహ్వానించే క్రమంలో ఆదివారం సాయంత్రం అమరావతి నుంచి దావోస్ ప్రర్యటనకు వెళ్లనున్నారు. సాయంత్రం 4 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బయలు దేరి ముందుగా ఢిల్లీ చేరుకుంటారు. ఢిల్లీ నుంచి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో తన బృందంతో జ్యూరిచ్‌కు చేరుకుంటారు. ముందుగా జ్యూరిచ్‌లో ఉన్న ఇండియన్ అంబాసిడర్‌తో భేటీ అవుతారు. అనంతరం హిల్టన్ హోటల్ లో 10 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశం అవుతారు. తరువాత అక్కడి నుంచి హోటల్ హయత్‌లో తెలుగు పారిశ్రామిక వేత్తలతో సమావేశంలో పాల్గొంటారు. మీట్ అండ్ గ్రీట్ విత్ తెలుగు డయాస్పోరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడులపై వారితో చర్చిస్తారు. ఎపిని ప్రమోట్ చేయడం, పెట్టుబడులకు వారిని ఆహ్వానించడంపై సమావేశంలో చర్చిస్తారు. అక్కడ నుంచి 4 గంటల పాటు రోడ్డు మార్గంలో ప్రయాణించి దావోస్ చేరుకుంటారు. తొలి రోజు రాత్రి పలువురు పారిశ్రామిక వేత్తలతో డిన్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొంటారు. తరువాత అర్సెల్లార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో ప్రత్యేక సమావేశంలో పాల్గొంటారు. తొలి రోజు సమావేశాలు ముగించుకుని హోటల్ కు చేరుకుంటారు. రెండవ రోజు సిఐఐ సెషన్ లో గ్రీన్ హైడ్రోజన్ అంశంపై చర్చలో పాల్గొంటారు. తరువాత సోలార్ ఇంపల్స్, కోకకోలా, వెల్ స్పన్, ఎల్ జి, కార్ల్స్ బర్గ్, సిస్కో, వాల్ మార్ట్ ఇంటర్ నేషనల్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ వంటి సంస్థల సీఈవోలతో, చైర్మన్‌లతో రెండో రోజు ముఖ్యమంత్రి సమావేశంఅవుతారు. యుఎఈ ఎకానమీ మినిస్టర్ అబ్దుల్లా బిన్‌తో సిఎం సమావేశం అవుతారు. అనంతరం వరల్డ్ ఎకనమిక్ ఫోరం నిర్వహిస్తున్న ఎనర్జీ ట్రాన్సిషన్ : వేర్ పబ్లిక్ పాలసీ మీట్స్ ప్రైవేట్ గోల్స్ అనే అంశంపై జరిగే చర్చలో పాల్గొంటారు. అనంతరం ది నెక్స్ వేవ్ పైనీరింగ్ ది బ్లూ ఎకానమీ ఆఫ్ టుమోరో అనే చర్చా కార్యక్రమంలో పాల్గొంటారు. రెండో రోజు ఈ భేటీలతో పాటు వివిధ జాతీయ అంతర్జాతీయ మీడియా సంస్థలు నిర్వహించే చర్చా కార్యక్రమాల్లో సిఎం పాల్గొంటారు. బ్లూమ్ బర్గ్ వంటి మీడియా సంస్థలకు ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇవ్వడం ద్వారా ఎపి పాలసీల గురించి వివరిస్తారు. మూడవ రోజు కూడా పలు బిజినెస్ టైకూన్‌లతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. రోజుకు కనీసం పదికిపైగా భేటీలు, సమావేశాల్లో చంద్రబాబు పాల్గొనబోతున్నారు. నాలుగవ రోజు ఉదయం దావోస్ నుంచి జ్యూరిచ్‌కు చేరుకుని అక్కడి నుంచి స్వదేశానికి రానున్నారు. షెడ్యూల్ మీటింగ్స్‌తో పాటు...నాలుగు రోజుల సమయంలో పలువురు పారిశ్రామిక దిగ్గజాలతో ప్రత్యేక సమావేశాల్లో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది. సిఎం బృందంలో పరిశ్రమల శాఖా మంత్రి టిజి భరత్, ఐటి మంత్రి నారా లోకేష్‌తో పాటు ఇండస్ట్రీశాఖ అధికారులు, ఇడిబి అధికారులు ఉన్నారు. 4 రోజుల దావోస్ పర్యటనలో బ్రాండ్ ఎపి ప్రమోషన్‌తో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేసేందుకు సిఎం ఆలోచనలు చేస్తున్నారు. దెబ్బతిన్న బ్రాండ్ పునరుద్దరణతో మళ్లీరాష్ట్రానికి దేశ, విదేశీ పెట్టుబడులు తెచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్రం ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. దీనికి ఈ పర్యటన దోహదం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

# విచారణ

>> వారం తిరుమలకు వస్తున్నారు. ఆయన స్వయంగా ఇక్కడ పరిశీలన చేసి వివరాలు తెలుసుకోనున్నారు. కాగా ఈ ఘటనలో ఇప్పటికే టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీదర్‌తోబాటు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి టౌన్ డిఎస్పీ వెంకటనారాయణను బదిలీ చేశారు. మరో ఇద్దరు అధికారులు సస్పెన్షన్‌కు గురయ్యారు. మరీ కేంద్రహోంశాఖ విచారణ తరువాత ఇంకెవరిపై చర్యలు ఉంటాయో అందరిలో ఉత్కంఠగా మారింది.

# పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుడు ఆత్మహత్య

**పలమనేరు,జనవరి 18,ప్రభాతవార్త:** పాఠశాల ఆవరణలో ఓ ఉపాధ్యాయుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిత్తూరు జిల్లా, పలమనేరు పట్టణంలో శనివారం చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు...పట్టణానికి చెందిన శ్రీనివాస శర్మ(50) స్థానిక గండికోట ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు.పాఠశాలలు సెలవు రోజులు కావడంతో పాఠశాల ఆవరణలో శనివారం ఉదయం ఆయన ఓ స్థంబానికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోగా స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.డిఎస్పీ దేగల ప్రభాకర్,సిఐ నరసింహరాజు,ఎస్ఐ స్వర్ణతేజా సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి మృతికి గల కారణాలను ధర్యాప్తు చేస్తున్నారు.



శనివారం సూళ్లేరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

# అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం

## మంత్రి దుర్గేష్ చేతులు మీదుగా ఎగ్జిబిషన్ స్టాల్ ఆవిష్కరణ

**సూళ్లూరుపేట, జనవరి 18 ప్రభాతవార్త:** సూళ్లూరుపేట కేంద్రంగా నేలపట్టు, పులికాట్ పక్షుల కేంద్రాల విశిష్టతను చాటుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని హోలీక్రాస్ జంక్షన్ నుంచి జూనియర్ కాలేజి మైదానం వరకు ఫ్లెమింగో ఫెస్టివల్ శోభాయాత్రను నిర్వహించారు. కళారూపాల విన్యాసాలు, డప్పు నృత్యాలు, కేరళ వాయిద్యాలు, టాల్‌మెన్ షో వంటి వినూత్న కార్యక్రమాలకు ఆద్యంతం శోభాయాత్ర కొనసాగింది. అనంతరం స్థానిక కళాశాల మైదానంలోని ఫ్లెమింగో ఫెస్టివల్‌కు వేదిక కానున్న ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను మంత్రి ప్రారంభించారు. ఫ్లెమింగో ఫెస్టివల్ బెలూన్ ఎగురవేసి పండుగకు శ్రీకారంచుట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన పశు సంవర్ధకశాఖ, ఉద్యానవన, డిఆర్‌డిఎ, ఆఫ్కో, శ్రీసిటీ, షార్, వన్యప్రాణి విభాగం, ఐసిడిఎస్ ప్రాజెక్టు, వ్యవసాయ శాఖ ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రిసందర్శించి వాటిని ఆవిష్కరించారు. అనంతరం అడ్వంచర్ ఆక్టివిటీస్‌లో భాగంగా నిర్వహించిన డ్రోన్ వినియోగం, దాని విన్యాసాలను మంత్రి ప్రారంభించారు. స్టాల్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన మంత్రి దుర్గేష్ కొత్తదనంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. అనతికాలంలోనే సమయం తక్కువగా ఉన్నప్పటికీ ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తిరుపతి జిల్లా యంత్రాంగానికి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, ఇతర నేతలకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, టూరిజం ఆర్‌డి రమణప్రసాద్, డిఎఫ్ఓ హారిక, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, మాజీమంత్రి పరసా రత్నం, ఆర్డీఓ కిరణ్మయి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సాక్షిగా.. పుష్ప'విలాపం'!



సిబ్బందితో వాగ్వాదానికి దిగిన భక్తుడు

>> టిటిడికి అందజేశారు. వైకుంఠద్వారదర్శనంలో ఏడవరోజు శుక్రవారం ఉదయం ఏడుకొండల వెంకన్న ఆలయం ముందు, ఆలయంలోపల మహద్వారం, ధ్వజస్తంభం ప్రాంతాల్లో పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు. అయితే ఈ అలంకరణలను దాతలకు తెలియకుండానే టిటిడి ఆలయ సిబ్బంది, ఉద్యానవన విభాగం సిబ్బంది శనివారం ఉదయం ఉన్నపళంగా తీసేసి చెత్తట్రాక్టర్‌లో పడేశారు. ఈ విషయాన్ని దాత బెంగుళూరుకు చెందిన సునీతగౌడ్ తెలుసుకుని కుటుంబంతో కలసి ఆలయం ముందుకు వచ్చారు. అక్కడ తాము ఎంతో భక్తివిశ్వాసాలతో దేవునికి సమర్పించుకున్న విదేశీ పుష్పాలు,విగ్రహాలను తీసేయడంతో ఆవేదన చెందారు. అంతేగాక తమకు తెలియకుండా ఇలా చేయడం మంచిదికాదని ఆలయం ముందే కన్నీటిపర్యంతమయ్యారు. తమ కష్టాలు తీర్చి అన్నీ శుభాలు కలుగుతాయని, తమ ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై భక్తివిశ్వాసాలతో తాము స్వచ్ఛంద విరాళంగా ఇచ్చిన పుష్పాలను, విగ్రహాలను ఇలా చెత్తలో పడేయడం ఎంతవరకు సమంజసమని అసహనం చెందారు. అప్పటికే ఆలయం ముందు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, ఏఎస్ఐ మోహన్‌నాయుడు, సిబ్బంది, టిటిడి ఉద్యానవనవిభాగం డిప్యూటీడైరెక్టర్ శ్రీనివాసులు అక్కడకు చేరుకున్నారు. దాతలతో మాట్లాడి సర్దిచెప్పారు. అయినా దాతలు మనసు అంగీకరించకపోవడంతో కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు పోలీసులు దాతలను ఆలయం ముందు నుండి పక్కకు తీసుకెళ్లడంతో పరిస్థితి సద్దుమణిగింది.అయితే ఆలయంలోపల ఏర్పాటుచేసిన విగ్రహాలను ఆలయం ముందు గొల్లమండపం సమీపంలో దాతలు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ విషయం కూడా వివాదాస్పదంగా మారింది. అయితే దాతలు ఎంతో భక్తితో, విశ్వాసంతో స్వామివారికి అలంకరణలకు ఇచ్చే పుష్పాలు, విగ్రహాలను ఇలా చేయడం టిటిడి అధికారుల నిర్లక్ష్యం, వింతవైఖరిని తెలియజేస్తుంది. దాతలను సగౌరవంగా ఆహ్వానించి ఇలా చేయడం పట్ల మాత్రం భక్తుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. మరీ దీనిపై టిటిడి అధికారులు రాత్రి 8గంటల వరకు స్పందించకపోగా మీడియాప్రతినిధులు సంప్రదించినా తగిన సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. సాధారణంగా రెండురోజుల వైకుంఠద్వారాలు తెరచి వుంచే రోజుల్లో దాతలు మైసూరు, బెంగుళూరు,కోయంబత్తూరు, చెన్నై ,తెలుగురాష్ట్రాలకు చెందిన వాళ్లు పుష్పాలు, ప్రత్యేక విగ్రహాలను ఇలా అందజేస్తారు. ప్రస్తుతం పదిరోజుల వైకుంఠద్వారాలు తెరచి భక్తులకు దర్శనం చేయిస్తుండటంతో తొలిరోజు, నాల్గవరోజు, ఏడవరోజు ,ఎనిమిదవరోజు ఇలా వరుసగా పుష్పాలంకరణలు దాతల సహకారంతోనే ఎప్పటికప్పుడు మార్పుచేస్తుంటారు. ఈ ఏడాది ఈ ఏడవరోజు ఆలంకరణలో దాతలకు తీవ్ర నిరాశ,ఆగ్రహం కలిగించారు.

# దాత తీరుపై టిటిడి స్పందన

## రంగనాయకుల మండపంలో నమూనా విగ్రహాలకు పూజలు చేయడం సరికాదు

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠద్వార దర్శనాల సందర్భంగా ఆలయంలో పుష్పాలంకరణ, నమూనా విగ్రహాలుకు పూజలు చేయడం దాత చేపట్టవచ్చని, ఆలయ నిబంధనల ప్రకారం ఆలయం వెలుపల నమూనావిగ్రహాలను ఉంచుకోవచ్చని టిటిడి ఆలయ అర్చకవర్గాలు తెలిపాయి. అయితే ఆలయంలో పుష్పాలంకరణ మరుగన నమూనా విగ్రహాలను దాత కుటుంబం రంగనాయకుల మండపంలో ఉంచి పూజలు చేసేందుకు ప్రయత్నించడం, ఆది ఆగమశాస్త్ర విరుద్ధమని వాటిని బయటకు పంపడం జరిగిందని టిటిడిపేర్కొంది. దాతలకు అన్నివిధాలా సహకారం ఉంటుందని, దాతకూడా తప్పిదం జరిగిందని వివరణ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

## వారం - వర్జ్యం

తేది : 19-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.31
ఉత్తర సా.5.29
వర్జ్యం : రా.2.56-4.44
దు.సా.4.29-5.14
శుభసమయం: ఉ.7.00-8.00
మ.6.15-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** మీ శత్రువర్గం మీపై చేయు దుష్ప్రచారాలను సమర్థవంతంగా త్రిప్పికొట్టగలుగుతారు.

**వృషభం:** బదిలీ యత్నాలను ముమ్మారం చేస్తారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**మిథునం:** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. కుటుంబసమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**కర్కాటకం :** గృహ నిర్మాణాలోచనలు కలిసి వస్తాయి. ఆకస్మిక ప్రయాణాలు చేసి తద్వారా లాభపడతారు.

**సింహం:** విద్యార్థినీ, విద్యార్థులు పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. వాహనయోగం పొందుతారు.

**కన్య :** ఇన్నాళ్లుగా మీ మనస్సులో దాగివున్న భయము, భ్రాంతి నిష్కారణమైనవేనని తేలిపోతుంది.

**తుల :** మనస్సు తేలిక పడుతుంది. మీ అలవాట్లలో మార్పులను సూచిస్తోంది. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**వృశ్చికం:** అడిగిన వారికి కాదనకుండా మీ పరిధులను అనుసరించి తగు సహాయ హకారాలను అందిస్తారు.

**ధనుస్సు:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది.

**మకరం:** సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి నూతన అవకాశాలు కలిసి వస్తాయి. కీలక నిర్ణయాలు తీసుకొంటారు.

**కుంభం:** సంతాన విద్యా విషయంలో ప్రత్యేకశ్రద్ధను కనబరుస్తారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**మీనం :** మదుపు చేసిన ధనాన్ని కొత్తపెట్టుబడులకు గాను పెట్టుబడిగా పెట్టే అవకాశాలున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

19-1Pg3exHMNWJQE.qxd:19-1Pg3exHMNWJQE.qxd 01/01/01 7:35 AM Page 1



## సిఎం చంద్రబాబు నేతృత్వంలోనే రాష్ట్రంలో అభివృద్ధి

### - మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని తాము మొదటి నుంచీ చెబుతూనే ఉన్నామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీకి రూ.11,440కోట్లు కేటాయించినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామిలకు ధన్యవాదాలు తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వం సాధించిన ఘనత అని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని చెప్పారు. అమృతరావు, తెన్నేటి విశ్వనాథం కృషి, వేలాదిమంది తెలుగువారి పోరాటం ఫలితంగా 32మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భంలో విశాఖలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగిందని గుర్తుచేశారు. ఆనాడు 64 గ్రామాల ప్రజలు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి సహకారం అందించిన చరిత్ర ఉందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అప్పుల ఊబిలో కూరుకుపోవడం, క్యాపిటల్ మైన్స్ లేని పరిస్థితి ఉందన్నారు. అక్కడ పని చేసే ఉద్యోగులు, కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితికి వచ్చిందని చెప్పారు. ఒక నెల 30శాతం, మరో నెల 60శాతం మాత్రమే జీతాలు ఇచ్చారని గుర్తుచేశారు. కార్మిక సంఘాల ప్రతినిధులను కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామి వద్దకు సీఎం చంద్రబాబు నాయుడు తీసుకెళ్లి పరిస్థితిని వివరించారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు.. ఆర్థిక సాయం అందజేసే ఆలోచన ఉన్నట్లు తమకు కేంద్ర మంత్రి కుమార స్వామి చాలా సందర్భాల్లో ధైర్యం చెప్పారని అన్నారు. ఎంతోమంది కృషి ఫలించి నేడు కేంద్ర ప్రభుత్వం రూ.11,440కోట్లు ఆర్థిక ప్యాకేజీ అందించడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో ఆనాటి ప్రధాని వాజ్ పేయ్ హయాంలో కూడా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ప్యాకేజీ ప్రకటించి స్టీల్ ప్లాంట్‌ను ఆదుకున్నారని చెప్పారు. ఇప్పుడు విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో మరోసారి రుజువైందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు.



**కడప ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైదుకూరు పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు ఇతర మంత్రులతో కలిసి కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....

## స్వచ్ఛాంధ్రలో అంతా భాగస్వాములు కావాలి: సిఎం చంద్రబాబు

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జిల్లా, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలో ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆలయాలు, ఆసుపత్రులు, బస్టాండ్లు, బహిరంగ ప్రదేశాలు, చెరువులు, కాలువలు, కుంటలు తదితర ప్రదేశాలలో చెత్తాచెదారాలను తొలగించే విధంగా నేడు జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడమైనది. పరిశుభ్రత ప్రతి ఒక్కరికి అత్యంత ముఖ్యమని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో పరిశుభ్రతను పాటించే విధంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మన సంస్కృతిలో కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఉందని ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన తరం, మన పిల్లలకు అలాగే భావితరాలకు కూడా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇచ్చేలా మనందరిలో ఒక చైతన్యం రావాలన్నారు. మన గ్రామంలోని చెత్తను, మురికి కాలువలను, పరిసరాలను ప్రజల భాగస్వామ్యంతో అటు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అందరూ సమిష్టిగా పరిశుభ్రతలో భాగస్తులు కావాలన్నారు.

రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను చెత్తరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్థాయి నుండి, జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు.

## చరిత్ర మరువలేని మహానేత ఎన్టీఆర్

### - టిడిపి కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్ర మరువలేని మహానేత దివంగత నందమూరి తారక రామారావు అని,ఆయన పేద ప్రజల పెన్నిదని పలువురు రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు అన్నారు.తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత , మంత్రులు అచ్చెన్నాయుడు , పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. బ్లడ్ డొనేషన్ క్యాంపును మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ సామాన్య కుటుంబంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగారన్నారు. ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగంలో మకుటం లేని మహారాజుల ఎదిగారని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి తీసుకు రాగలిగారని.. బీసీలకు రాజకీయ అవకాశం కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. దేశంలో సంక్షేమం అనే పదం పుట్టింది ఎన్టీఆర్ నోటి నుంచే అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటివేళ్లతో పెకిలించింది ఎన్టీఆర్ అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. ఒక ప్రాంతీయ పార్టీకి అధ్యక్షుడైన ఎన్టీఆర్ ఆనాడు దేశంలో ఉన్న పార్టీలన్నింటినీ ఏకతాటిపైకి తెచ్చారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను పునికి పుచ్చుకొని చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారన్నారు. "నాకు ప్రాణం తెలుగుదేశం పార్టీ. నా జీవితం తెలుగుదేశం పార్టీకి చంద్రబాబుకి అంకితం" అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. సినిమా రంగంలో రాముడైనా.. రావణాసురుడైనా ఎన్టీఆర్ అని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మహిళలు అన్నగా పిలిచిన... ఆరాధ్య దైవంగా పిలిచిన అన్న ఎన్టీఆర్ అని తెలిపారు. సినిమా రంగంలో నటన ఎన్టీఆర్‌కు తెలుసుగాని... రాజకీయరంగంలో నటన అనేదే ఎన్టీఆర్‌కు తెలియదన్నారు. కోటి దాటినా పార్టీ సభ్యత్వ నమోదుతో తాత ఎన్టీఆర్‌కు లోకేష్ నిజమైన నివాళులర్పించారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ పేరు ఎత్తకుండా ఏ రాజకీయ పార్టీ కూడా మనుగడ సాధించలేదన్నారు. ఎన్టీఆర్ పెట్టిన పార్టీకి ఒడిదుడుకులు ఎదురవుతున్న చంద్రబాబు నడిపిస్తూనే వస్తున్నారన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం చంద్రబాబు, లోకేష్ నిరంతరం శ్రమిస్తున్నారని హోంమంత్రి అనిత వెల్లడించారు. ఇక ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా విజయవాడ క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మంత్రి నిమ్మల రామానాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధుల భేటీ

**విజయవాడ.జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణహిత రీత్యా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఎలక్ట్రిక్ వెహికల్ పార్క్ ఏర్పాటు పర్యావరణహితమైన వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ నెలకొల్పేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఎం.ఓ.యూ. చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సి.ఈ.ఓ. టి.జి.విశ్వప్రసాద్ తెలియచేశారు. వాహన తయారీ, ఆర్. అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈ.వి. పార్క్. దీని ద్వారా రూ. 13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని వివరించారు. పవన్ కల్యాణ్ స్పందిస్తూ కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకి అనువైన విధానాలు తీసుకొచ్చింది అన్నారు. సమావేశ మైన వారిలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.



## విధుల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించండి

### - భక్తులకు నిషేధిత వస్తువుల రవాణాపై అవగాహన కల్పించండి
### - అలిపిరి తనిఖీకేంద్రంలో ఇన్‌ఛార్జి సివిఎస్‌ఒ చందోలు

**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి ప్రతిరోజూ పలు రకాల మనస్తత్వాలు కలిగిన భక్తులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తుంటారని, ప్రధాన ప్రవేశ ద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో సిబ్బంది విధుల నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించాలని టిటిడి ఇన్‌ఛార్జి సివిఎస్ఒ విఎన్ మణికంఠ చందోలు సూచించారు. భక్తులకు నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అవగాహన కల్పించాలని, వారిలో చైతన్యం కలిగించాలన్నారు. నిషేధిత వస్తువులు తనిఖీ చేసే సమయంలో భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా వ్యవహరించాలని సుతిమెత్తగా హెచ్చరించారు. తిరుమలకొండపై శనివారం మధ్యాహ్నం కోడిగ్రుడ్లుకూర, ఫలావ్‌అన్నం భక్తులు తీసుకెళ్ళడంతో అలిపిరి తనిఖీ కేంద్రంలో భద్రత, సిబ్బంది పనితీరుపై ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలిపిరిలో దాదాపు అర్ధగంటపైగా ఉండి తనిఖీ కేంద్రంలో భక్తులను ఎలా పరీక్షిస్తున్నారు, వాహనాలను ఎలా తనిఖీ చేసి పంపుతున్నారనే విషయాలను గమనిచారు. అక్కడ విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి, పనితీరుపై కొన్ని సూచనలు చేశారు. సిసి కెమెరాల పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. అలిపిరి తనిఖీ కేంద్రంలో భక్తులను మరింత నిశితంగా తనిఖీ చేయాలని, భక్తుల వాహనాలను, అనుమానాస్పద కార్యకలాపాలను, వస్తువులను పసిగట్టి బయటకు తీయాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, భక్తుల రద్దీ సమయంలో ఎటు వంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన విజిలెన్స్, ఎస్‌పిఎఫ్, టిటిడి సెక్యూరిటీ సిబ్బందికి సూచనలు చేశారు.

## తమిళభక్తుల మహాపచారం !

### - కోడిగుడ్లు, పలావ్ పాత్రతో తిరుమలకు
### - అలిపిరిలో విజిలెన్స్ సిబ్బంది తనిఖీల లోపం



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల ఆలయ పవిత్రతకు భంగం కలిగించేలా తమిళనాడుకు చెందిన భక్తులు ఏకంగా కోడిగ్రుడ్లుతో తయారుచేసిన కూర, ఫలావ్‌అన్నం ఉన్న పెద్దపాత్రతో కొండపైకి చేరుకుని భోంచేయడం మహాపచారంగా మారింది. ఈ విషయం శనివారం మధ్యాహ్నం తిరుమలలో రాంభగీచా బస్టాండ్ సమీపంలోని పార్కింగ్‌స్థలంలో చోటుచేసుకుంది. తమిళనాడు రాష్ట్రం తిరువళ్ళూరుసమీపంలోని గుమ్మడిపూండికి చెందిన 28మంది భక్తబృందం శనివారం మధ్యాహ్నం ఓ వాహనంలో తిరుమలకు చేరుకున్నారు. వీళ్ళు ముందుగానే వండి తయారుచేసిన కోడిగ్రుడ్ల కూర, ఫలావ్‌అన్నం పెద్దపాత్రతో తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం దాటుకుని తిరుమలకు వచ్చారు. కొండపై నిత్యం భక్తుల రద్దీతో కిటకిటలాడే రాంభగీచా బస్టాండు ప్రాంతంలోని పార్కింగ్ స్థలంలో అందరూ కూర్చుని భోజనం చేసే సమయంలో యాత్రికులు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తిరుమల 2టౌన్ పోలీసులు, ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్ అక్కడకు చేరుకున్నారు. ఆ నాన్‌వెజ్ భోజనాలను,పాత్రను సీజ్ చేశారు. భక్తులు ఎక్కడా ఇలాంటి భోజనం తినడం నిషేధమని తెలిసినా ఎలా వచ్చారు అని ప్రశ్నించారు. అయితే ఆ భక్తబృందం తిరుమలలో నిబంధనలు గురించి మాకు తెలియదని, తెలియక తప్పుచేశామని చింతించారు.

### తిరుమలలో అపచారాలకు విజిలెన్స్ నిఘా వైఫల్యమే : వైఎస్సార్సీనేత భూమన

**తిరుపతి,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు చెప్పేమాటలకు, జరుగుతున్న విషయాలకు పొంతనలేకుండా పోయిందని, తిరుమలలో ఏకంగా నిషేధిత పదార్థాలతో, మాంసాహారంతో భక్తులు రావడం విజిలెన్స్‌పూర్తిగా నిఘా వైఫల్యమేనని టిటిడి మాజీ ఛైర్మన్,వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. గత ఏడునెలల కాలంలో తిరుమలలో ఎర్రచందనం స్మగ్లర్లు విజృంభించారని, దుంగలను పట్టుకోవడం, దొంగలను అరెస్టుచేయడం నామమాత్రంగామారిందని దుయ్యబట్టారు. తిరుమలలో మాంసాహారం, మద్యం పట్టుబడుతుండటం దేనికి సంకేతమనిప్రశ్నించారు. శనివారం రోజు తమిళనాడు భక్తులు మాంసాహార భోజనంతో తిరుమలకు రావడం విజిలెన్స్ వైఫల్యమేనని మండిపడ్డారు. టిడిపి నాయకుల సేవలో ఛైర్మన్ తరిస్తున్నారని, భక్తులను పట్టించుకోవడంలేదని విమర్శించారు.

## కేన్సర్ బాధితులకు ఉచిత చికిత్స

### 50వేల మంది గుర్తింపు, చికిత్సలకు రూ.624 కోట్ల వ్యయం

**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఏటా దాదాపు 40 వేల మందికి పైగా ప్రాణాలను బలి తీసుకుంటున్న క్యాన్సర్ మహమ్మారిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది. డాక్టర్ ఎన్ టిఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 201920లో రు.217 కోట్లు ఖర్చు పెట్టగా, 202324 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్య ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 సంవత్సరాల పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారు (సిహెచ్‌ఓ)లు, 3,944 మంది ఎఎన్‌ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తారు. ఎఎన్‌ఎం, సిహెచ్‌ఓలు అ సాంక్రమిక వ్యాధుల (ఎన్సిడి) సర్వేలు నిర్వహించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, హిమొగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. గ్రామీణ ఆరోగ్యకేంద్రం స్థాయిలో జరిపే స్క్రీనింగ్లో వైద్యాధికారులు అనుమానిత కేసులను పరిశీలించనున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నిర్ధారించి చికిత్స అంద చేస్తారు. అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం జుుతి పరీక్షతో పాటు హెచ్‌ఐవి, హెచ్ సివి, హెచ్బిఎస్ఎజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ (పిఓయు) స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పిఓయులను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమో థెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రులలో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకూ దాదాపు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు.

# తిరుమల సమాచారం

## నేటి అర్ధరాత్రికి మూతపడనున్న వైకుంఠద్వారాలు

### - పదిరోజులు 7.20లక్షలమందికి దర్శన అవకాశం



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన ధనుర్మాసంలో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం (నేటి)అర్ధరాత్రితో మూతబడ నున్నాయి. వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని ఈనెల 10వతేదీ వేకువజామున 2గంటలకు తెరచుకున్న తిరుమల ఆలయంలోని వైకుంఠ ద్వారం నిరవధికంగా పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయిస్తున్నారు. 10వతేదీ వైకుంఠఏకాదశి,11నద్వాదశి ఘడియలతో బాటు అదనంగా ఎనిమిదిరోజులు జనవరి 19వతేదీ ఆదివారం అర్ధరాత్రి 12గంటల వరకు వైకుంఠద్వారాలు తెరచి భక్తులను అనుమతిస్తున్నారు. రోజుకు సరాసరి 65వేలమంది భక్తులకు ప్రశాంతంగా మూలవిరాట్టు ఆనందనిలయుడి దర్శనంతోబాటు వైకుంఠద్వార దర్శనాలు చేయిస్తున్నారు. గత తొమ్మిదిరోజుల వైకుంఠద్వారదర్శనాలు 6,60,547మంది భక్తులు శనివారం రాత్రివరకు దర్శనం చేసుకోగలిగారు. హుండీ ఆదాయం 27.50కోట్ల రూపాయలు వరకు చేకూరింది. నేడు ఆదివారంతో కలుపుకుని పదిరోజులపాటు సరాసరి 7.20లక్షలమంది భక్తులు స్వామివారిని వైకుంఠద్వారంలో దర్శనం చేసుకునేలా టిటిడి అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. జనవరి 10నుండి మొదలైన ఈ దర్శనాలు తొమ్మిదిరోజులు పాటు 6.60లక్షలమందికి దర్శనం చేయించారంటే మాటల్లోచెప్పలేనిది. ఆఫ్‌లైన్‌లో 4.35లక్షల టోకెన్లు,ఆన్‌లైన్‌లో ఎస్ఇడి టిక్కెట్లు 1.40లక్షలు, శ్రీవాణి బ్రేక్ 19,500, దాతలు 8వేలవరకు ,ఇకప్రోటోకాల్ ప్రముఖులు ఇలా వరుసగా 65వేలమంది వరకు దర్శనాలు చేసుకోగలుగుతున్నారు. దేశవిదేశాల నుండి భక్తులు తిరుమలకు చేరుకుని వైకుంఠద్వారంలో వెంకన్నను దర్శనం చేసుకుని ఆధ్యాత్మికతతో పులకించారు.

## స్వామివారి ఆశీస్సులతోనే అంతా మంచి జరుగుతోంది

### - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులతోనే రాష్ట్రానికి మంచి జరుగుతోందని, త్వరలో ప్రభుత్వం మరిన్ని మంచికార్యక్రమాలు కూడా చేపట్టనుందని ప్రముఖులు తెలిపారు. గతంలో శ్రీవారిని దర్శించుకుని రాష్ట్రం అన్ని విధాలా పురోగతి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వైకుంఠద్వార దర్శనాల సమయంలో శనివారం రోజు తిరుమలకు చేరుకుని స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం రాజస్థాన్ గవర్నర్ హరిబాకీసమ్రావ్‌బగాడే, ఎంపి సిఎం రమేశ్, తెలంగాణా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఎంఎల్‌సి దువ్వాడశ్రీనివాసులు, సినీనిర్మాత ఏక్తాకపూర్, పుష్పాలంకరణ దాత సునీతతిమ్మగౌడ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు.వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అందరూ సాంప్రదాయదుస్తులు ధరించి నుదుటిన తిరునామంతో గోవింద నామస్మరణ చేసుకుంటూ ఆలయంలో భక్తిని చాట ఎకున్నారు. వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యంతో ఆనందం వ్యక్తం చేశారు.

## మహా కుంభమేళాలో శ్రీనివాసకల్యాణం

### - గోవిందనామస్మరణలతో ప్రతిధ్వనించిన ప్రయాగ్‌రాజ్



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** నిత్య కల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లే కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆలయంలో నిర్వహించే రీతిలోనే ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో శనివారం శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహించారు. ప్రయాగ్ రాజ్‌లోని శ్రీవారి నమూనా ఆలయం ప్రాంగణంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చకులు శ్రీదేవిభూదేవిసమేల మలయప్పస్వామి ఉత్సవర్లను కల్యాణవేదికవద్దకు వేంచేపు చేశారు. అక్కడ ఉదయం 11గంటల నుండి 12గంటల వరకు వేదపండితులు వేద మంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ, అగ్నిప్రతిష్టాపన, యజమాని సంకల్పం, భక్త సంకల్పం, మాంగళ్యపూజ, మంగళసూత్ర ధారణ మొదలైన ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. చివరగా స్వామి అమ్మవార్లకు నక్షత్రహారతి ,మంగళహారతి సమర్పించడంతో కల్యాణం విజయవంతంగా ముగిసింది. అక్కడ తిలకించిన భక్తులు పులకించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు గోపీనాథ్‌దీక్షితులు, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీరామ్‌రఘునాథ్, డిప్యూటీ ఇఒ గుణభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## ధార్మికక్షేత్రంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణాలను ఆపాలి

### - ప్రభుత్వం తక్షణమే అనుమతులు రద్దుచేయాలి:తిరుక్షేత్రాల రక్షణ సమితి



**తిరుమల,జనవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికనగరం తిరుపతికి సమీపంలోని అలిపిరి ప్రాంతంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణ పనులను వెంటనే ఆపాలని, గత ప్రభుత్వం ,గత పాలకమండలి ఇచ్చిన అనుమతులు తక్షణం రద్దుచేయాలని తిరుక్షేత్రాల రక్షణసమితి స్వామీజీలు, ప్రతినిధులు డిమాండ్ చేశారు. తిరుమల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రమని, అలాంటిది అలిపిరిలో ముంతాజ్ హోటల్ ఎలా నిర్మిస్తారని ,అనుమతులను టిటిడి ఛైర్మన్, కూటమి ప్రభుత్వం రద్దుచేయాలన్నారు. ముంతాజ్ హోటల్ నిర్మాణాన్ని ఆపేయాలని డిమాండ్ చేస్తూ తిరుక్షేత్రాల రక్షణ సమితి తుమ్మ ఓంకార్ ఆధ్వర్యంలో శనివారం హిందూ సంఘాలు, స్వామీజీలు, టిటిడి ఇఒ శ్యామలరావును కలసి వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం రద్దుచేస్తున్నట్లు ప్రకటించినా నిర్మాణాలు సాగుతుండటం దేనికి నిదర్శనమన్నారు. దేవునితో చెలగాటమాడితే ఎవరినైనా శిక్షిస్తాడని అన్నారు. గత ప్రస్తుత జిఒలను వెంటనే రద్దుచేయాలని సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానందసరస్వతిస్వామి, ఓంకార్, శివానందస్వామి, గణేష్‌స్వామి, నీలకంఠ, కిరణ్‌కుమార్, మహేశ్‌డేగల పాల్గొన్నారు.

### కాజీపేట-గుంటూరు రూట్‌లో రైలు మార్గం పనులు! - ఫిబ్రవరి వరకు పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే,జనవరి 18,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే కాజీపేట-డోర్నకల్-విజయవాడ-గుంటూరు గ్రాండ్ ట్రంక్ ప్రధాన రైలు మార్గంలో జరుగుతున్న రైలు మార్గం నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాజీపేట-డోర్నకల్-కాజీపేట మధ్య తిరిగే నెంబర్ 67765/66మెమో పాసింజర్ రైలుతో పాటు డోర్నకల్-విజయవాడ-డోర్నకల్ మధ్య తిరిగే నెంబర్ 67767/68మెమో పాసింజర్,విజయవాడ-గుంటూరు-విజయవాడ మధ్య తిరిగే నెంబర్ 67769/70మెమో పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 20(సోమవారం) నుంచి ఫిబ్రవరి 28వరకు రద్దు.

# నీరే నిప్పుగా మారితే?

కృష్ణా,గోదావరి నీటిని రాయలసీమ తరలించడానికి బనకచర్ల కీలకంగా మారబోతున్నది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తరహా లో పోలవరంను వాడుకొంటారు. తెలంగాణ ప్రథమ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిర్మించిన మల్లన్నసాగర్, కొండ పోచమ్మ తరహాలో చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన కొత్త ప్రాజెక్టుకు బొల్లపల్లి రిజర్వాయర్ కీలకంగా మారబోతుంది. ఆంధ్ర ప్రదేశ్ నలు చెరగులా సాగు, తాగునీరు అందించడానికి గోదావరిబనకచెర్ల లింక్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. లింక్ ప్రాజెక్టును గేమ్‌చేంజర్‌గా, గేట్ వే ఆఫ్ రాయలసీమగా అభివర్ణించారు. వీలైనంత త్వరగా పనులు కూడా చేపడతామని ముఖ్యంగా ప్రతిజ్ఞకూడా చేశారు. మొదటి దశలో పోలవరం ప్రాజెక్టుకుడి ప్రధాన కాలువపై ఏర్పాటు చేసిన తాడిపూడి లిఫ్ట్ ప్రధాన కాలువ ద్వారా జలాలను 175 కిలోమీటర్ల దూరంలోని ప్రకాశం బ్యారేజ్‌కు తరలిస్తారు. రెండో దశలో అక్కడి నుంచి జలాలను ఆరు దశల్లో లిఫ్ట్ చేస్తారు. 84వ కిలోమీటరు వద్ద 150 టీఎంసీల సామర్థ్యంతో బొల్లపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తారు. మూడో దశలో బొల్లపల్లి నుంచి 110 కిలోమీటర్ల కాలువ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ దిగువన ఉన్న బనకచర్ల రెగ్యులేటర్‌కు గోదావరి జలాలు పెన్నా బేసిన్‌కు తరలిస్తారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలతోపాటు రాయలసీమ జిల్లాలన్నింటికీ సాగునీరందించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుమారు 80,112 వేల కోట్ల రూపాయలు గోదావరి నీళ్ళను కృష్ణాబేసిన్ తోపాటు రాయలసీమకు తరలించడానికి వ్యయం చేయబోతున్నది. నీరే నిప్పుగామారి తెలుగు ప్రజల సఖ్యతను దెబ్బతీయకుండా మమతల పూలు పూసేలా పాలకులు సముచిత నిర్ణయం తీసుకోవాలి, కొట్లాటలు లేకుండా చూసుకోవాలి.

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

గుండెలో సుడిగుండాలున్నా నిండుగ నవ్వును ఏరు"-సినారె కితాబు ఇచ్చిన గోదావరి కూడా ఇప్పుడు కృష్ణానదికి తోడైంది. కృష్ణాజలాల కోసం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాలు పరస్పరం ఫిర్యాదులు చేసుకోవడమే కాదు ఆనకట్టలపై ఇరురాష్ట్రాల పోలీసులను దింపి బాహాబాహి పోరాటంకు ఉసిగొల్పుకుంటున్న సంఘటనలు, ఆర్‌డిఎస్ వద్ద గలాటలు తెలుగు ప్రజల మనసుపొరల్లో ముల్లులా గుచ్చుకొని తొలుస్తున్నది. కర్ణాటక, తమిళనాడు మధ్య చిచ్చురేపిన కావేరి జలవివాదం వలే తెలుగు రాష్ట్రాలలో కృష్ణా గోదావరి జలాల వివాదం నానాటికీ పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. నదీ జలాల పంపిణీకి జాతీయ, అంతర్జాతీయ న్యాయసూత్రాలు ప్రామాణికంగా తీసుకొని బెసిన్‌దాటి తరలించకుండా బేసిన్ లోని ప్రతి ఎకరాకు తడుపుకొనేందుకు ఉభయ రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదు.హెల్సింకి రూల్ నుంచి మొదలుకొని ప్రస్తుతం అమలులోఉన్న యునైటెడ్ నేషనన్స్ వాటర్ కోర్సెస్ కన్వెన్షన్ (యుఎన్‌డబ్ల్యుసి- 1997) వరకు నీటి వినియోగాల్లో నది బెసిన్ ప్రాంతాలకు సమన్యాయం, సహేతుకతపై ఆధారపడి నీటి కేటాయింపులు చేయాల్సి ఉన్నప్పటికి కేంద్రప్రభుత్వం కూడా "చేటలో తౌడు పోసి కుక్కలు ఎగదోసినట్లు" ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. ఫలితంగా తెలుగు రాష్ట్రాలలో జలవివాదం. కృష్ణానీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తే గోదావరి నదిలో మా వాటాతేల్చాలని ఆంధ్రప్రదేశ్ పట్టుబడుతోన్నది. తెలంగాణ కోరిన విధంగా కృష్ణాజలాల పంపిణీ వ్యవహారంలో బ్రిజేష్ కుమార్ ట్రెబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్యనీటి విభజన వ్యవహారంలో కేంద్రప్రభుత్వం సమర్పించిన అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌పై మొదట విచారణ చేపట్టాలని ట్రెబ్యునల్ నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 89ప్రకారం కాకుండా తొలుత ఐఎస్ఆర్‌డబ్ల్యు డిఎ- 1956 చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని తెలిపింది. ముందుగా 811 టీఎంసీల్లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలవాటాను ముందే తేల్చాల్సిన అవసరం ఉందని ట్రెబ్యునల్ పేర్కొంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు ఇరు రాష్ట్రాల వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపులు తెలుస్తామని బ్రిజేష్‌కుమార్ ట్రెబ్యునల్ స్పష్టం చేసింది. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పోతిరెడ్డిపాడు సామర్థ్యంను 80వేల క్యూసెక్కులకు పెంచిన నాటి నుంచి తెలంగాణలో వ్యతిరేకత వ్యక్తమైంది. దీనికి తోడు రాష్ట్ర విభజన తరువాత



ఆంధ్రప్రదేశ్‌కు కృష్ణా జలాలలో512 టిఎంసిలు, తెలంగాణకు 299 టిఎంసిలు నీటిని పంపిణీ చేయడంతో తెలంగాణకు మరింత అన్యాయం జరుగుతోందనే భావన మొదలైంది. శ్రీశైలం ప్రాజెక్టులో 881అడుగులకుమించి నీటిమట్టాలు ఉన్నప్పుడే హెడ్ రెగ్యులేటర్ పూర్తిగా నీటినితోడే అవకాశం సంవత్సరానికి 10,15రోజులు ఉందని పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ కెనాల్ వ్యవస్థ విస్తరణనుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థించుకొంది. అంతేకాదు శ్రీశైలం నుంచి డెడ్ స్టోరేజిలో నీటిని తోడుకొనేందుకు మౌలిక వసతులను ఆంధ్రప్రదేశ్ వైఎస్ జగన్‌హయాంలో నిర్మించుకొంది. రోజుకు 8 టిఎంసిలను శ్రీశైలం నుంచి తీసుకొంటూ కృష్ణాబేసిన్ ఆవలకు నీటిని పంపుతుందని తెలంగాణ నుంచి విమర్శలు వెలువడుతున్నాయి. దీనికి ప్రతిగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు అనుమతులు లేకుండా అనేక నీటిపారుదల ప్రాజెక్టులను చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిడబ్ల్యుసికి ఫిర్యాదు చేస్తూ వచ్చింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత 150.53 టీఎంసీల కృష్ణా నది నీటిని వినియోగించుకోవడం కోసం తెలంగాణ ఐదు కొత్త ప్రాజెక్టులను చేపట్టింది. దీనివల్ల 16.87లక్షల ఎకరాల ఆయకట్టు కొత్తగా సృష్టించబడుతుంది. రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేయనుందనికేఆర్ఎంబీ, సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ),అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తీసుకోకుండానే ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం సెక్షన్89కి భిన్నంగా ప్రాజెక్టులు చేపట్టారని ఆనాటి ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆదిత్యనాథ్ దాస్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టులపై ఆంధ్రప్రదేశ్ గతంలో పలుమార్లు నిరసనలు తెలిపిందని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి (ఎల్ఐఎస్) లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్, డిండి లిఫ్ట్, భక్త రామదాస్ లిఫ్ట్, మిషన్ భగీరథ కింద వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు, తుమ్మిళ్ల లిఫ్ట్‌వంటి ఐదు ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టుల ఉనికికి ప్రమాదంకలిగించే అవకాశం ఉందని ఫిర్యాదుల చేశారు. ప్రస్తుతంఉన్న కల్వకుర్తి ఎల్ఐఎస్,నెట్టంపాడు ఎల్ఐఎస్, శ్రీశైలం ఎడమ గట్టుకాలువల పరిధిని 77 టీఎంసీల నుంచి 105.4 టీఎంసీలకు పెంచారని,ఆయకట్టు 7.2లక్షల ఎకరాల నుంచి 9.93లక్షల ఎకరాలకు పెరిగిందని ఆంధ్రప్రదేశ్ లేఖలో ఆందోళనపడుతు ఆవేదన వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో ఎలాంటి ఒప్పందాలు చేసుకోకుండానే డిపిఆర్ వివరాలు అందించకుండానే గోదావరి నదిపై కొత్త ప్రాజెక్టులు అనేకం చేపట్టారని గోదావరినది యాజమాన్య బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. గోదావరి పరివాహక ప్రాంతంలోని జలాలలో ఆంధ్రప్రదేశ్ నీటివాటా తేల్చాలని ట్రిబ్యునల్‌ను ఆంధ్రప్రదేశ్ కోరింది. గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులను కూడా గోదావరి నది యాజమాన్య బోర్డులు ఆధీనంలోకి తీసుకోవాలనికోరుతోన్నది. ఇప్పటికే కృష్ణానది యాజమాన్యబోర్డు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ తమ పరిధిలోకి తీసుకొన్నాయి. దానిని తెలంగాణ పూర్తిగా వ్యతిరేకిస్తున్నది. జీఆర్ఎంబికి గోదావరి ప్రాజెక్టులను కూడా స్వాధీనం చేసుకోవడానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదనే పట్టుదలతో తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై అనేక వేదికలపై ఫిర్యాదు చేస్తున్నది. పోలవరం ప్రాజెక్టును ఆదినుంచి తెలంగాణ చత్తీస్‌ఘడ్ ఒరిస్సా ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్నాయి. మరోవైపు ఇటీవల భూకంపం ములుగుజిల్లా అడువుల్లో కేంద్రంగా రావడంతో కూడాగోదావరి నదిపైకట్టే ప్రాజెక్టులవల్ల భవిష్యత్‌లో సంభవించబోయే ప్రమాదాలపైకూడా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గోదావరి నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను పోలవరంనుంచి బనకచర్ల మీదుగా పెన్నా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా అంతరాష్ట్ర రివర్ లింక్ ప్రాజెక్టుకు ప్రణాళికలు రూపొందిస్తుండటంతో తెలంగాణఅభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. ఈప్రాజెక్టు కోసం నిధులు మంజూరు చేయాలని ఇటీవలే కేంద్రాన్ని చంద్రబాబు సర్కార్‌కోరింది. ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా గోదావరి నీళ్ల తరలించుకొనిపోవడానికి చేస్తున్న కుట్రగా తెలంగాణ సాగునీటి రంగనిపుణుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇదిపూర్తిగా గోదావరినదినే చెరబట్టేందుకు ఎపి పన్నుతున్న పన్నాగమన్న వాదనలు వినిపిస్తున్నాయి. పోతిరెడ్డిపాటు హెడ్‌రెగ్యులటరీ విస్తరణతో కృష్ణాజలాలను కొల్లగొట్టేందుకు నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుట్రలు చేస్తే,నేడు జీబీలింక్‌తో గోదావరి జలాలను చెరబట్టేందుకు చంద్రబాబు కుతంత్రాలు చేస్తున్నాడని సాగునీటి రంగనిపుణులు హెచ్చరిస్తున్నారు. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరినీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లించినట్టయితే, ఎంతనీటిని మళ్లిస్తారో ఆమేరకు కృష్ణాబేసిన్‌లోని రాష్ట్రాలకు వాటాకేటాయించాల్సి ఉంటుంది. పోలవరం నుంచి 80 టీఎంసీలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు మళ్లించారు. ఈ నేపథ్యంలో 80టీఎంసీల జలాలను కృష్ణాబేసిన్‌లోని నాటి ఉమ్మడి ఏపీకి 45టీఎంసీలు, కర్ణాటకకు 21, మహారాష్ట్రకు 14టీఎంసీల చొప్పున ట్రిబ్యునల్ వాటాను కేటాయించింది. అందుకు ఉమ్మడి ఏపీప్రభుత్వం సైతం అంగీకరించింది. ప్రస్తుతం ఏపీ జీబీ లింక్‌ద్వారా 200 టీఎంసీలు మళ్లిస్తామనిచెప్పున్న బేసిన్ రాష్ట్రాలవాటాపై ప్రస్తావించకపోవడం తెలంగాణ రాష్ట్రం వివాదంచేస్తోన్నది.కృష్ణాలో తెలంగాణకు వచ్చేఅదనపు వాటాను ఎగ్గొట్టడానికే ఏపీ గోదావరిలో లేని వరద జలాల కాన్సెప్టును తెరపైకి తెస్తున్నదని తెలంగాణ వాదిస్తోంది. ●

# 'కుంభ్' కళ..

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

కనీవినీ ఎరుగని ఒక మహా సమ్మేళనం. ప్రపంచం నలు మూలల నుంచి బారులు బారులుగా వస్తున్న జనం. గంగా తరంగాల సుస్వరనాద హోరు నడుమ ఎలుగెత్తి వినిపించే సాధుసంతుల మహాప్రభంజనం.గతవారం ప్రయాగ్ రాజ్‌లో మొదలైన మహాకుంభమేళా.అన్ని జాతులవారు, అన్ని దేశాలవారు, అన్ని సంస్కృతుల వారు ఒక్కచోట కనిపించే ఈ మహా సమ్మేళనానికి త్రివేణీ సంగమ స్థలి అయిన ప్రయాగ్‌రాజ్ వేదిక అయింది. గత సోమవారం భోగి(13,జనవరి) రోజున అసాధారణ రీతిలో ప్రారంభమైన ఈ మహాకుంభ్‌లో నిత్యం సగటున రెండు కోట్ల మంది 'అమృత స్నానం' ఆచరిస్తున్నారంటే ఆ జనహోరును ఎలా కొలవగలం! గత ఆరు రోజులలో సందర్శకుల సంఖ్య దాదాపు 13 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా చెప్పడాన్ని బట్టి ప్రయాగ్‌రాజ్‌లోని 'జనజాతర' ఎంత ఉధృతంగా సాగుతున్నదో ఊహించుకోవచ్చు. ధార్మిక ఘోషతో జరిగే ఈ వేడుకలు రానురాను అనేక పరిణామాలు చెంది కాలానుగుణంగా వచ్చిన మార్పులకు తగినట్లుగా అనేక రంగులతో ఇప్పుడు కనిపిస్తున్నాయి. సాధారణంగా నదుల పేర్లు తలచుకొంటేనే ప్రతి భారతీయుని మదిలోను ఒక పరవశం కలుగుతుంది. నీటికి, మనిషికి ఉన్న సంబంధానికిఅది ఒక సంకేతం. నదీ ప్రవాహాన్ని చూడగానే దానిలో ఒకసారైనా మునగాలనిపిస్తుంది. గోదావరి, గంగ, కృష్ణవంటి నదుల్లో నిత్యంస్నానాలు చేసేవారు కూడా ఉన్నారు. కొన్ని పుణ్యతిథులలో చేస్తే దానిప్రభావం ఎంతో ఉంటుందనీ, జీవితాలు వికసిస్తాయనీ చాలా మంది విశ్వాసం. ఆ విశ్వాసాల నుంచే ఇన్నిరకాల వేడుకలు ఆవిర్భవించాయనిపిస్తుంది. వాటిలో అతి గొప్ప నదీ వేడుకగా ఈ మహాకుంభమేళాను చెప్పవచ్చు. ప్రతి జీవనదికి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి పెద్దఎత్తున వేడుకలు జరుపుతారు. వాటినే 'పుష్కరాలు' అంటాం. ఖగోళ శాస్త్రంతోముడిపడి ఉండే ఈ వేడుకలన్నీ మాస ప్రాధాన్యం,వత్సర ప్రాధాన్యం, తిథి ప్రాధాన్యం ప్రకారం నిర్వహిస్తూంటారు. 12 రోజులు ఉండడంతోబృహస్పతి (గురుడు) ఆ రాశులలోకి ప్రవేశించినప్పుడల్లా ఒక్కొక్క నదికి పుష్కరాలు వస్తూంటాయి.

పుష్కర కాలంలో ఆ నదీజలాలకు అనేక రకాల మహత్తులు ఉంటాయనే నమ్మకంతో నదీ స్నానానికి ఎక్కువ ప్రాధాన్యమిస్తుంటారు. అలాగురుడు మేషరాశిలోకి ప్రవేశించినప్పుడు గంగానదికివచ్చే పుష్కరాలనే కుంభమేళా అంటారు. కుంభఅంటే కుండ అనీ, కలశం అనీ అర్థాలు. మేళా అంటే జాతర లేదా సమ్మేళనా అని చెప్పవచ్చు. పూర్ణ కుంభ మేళా అంటే 12 సంవత్సరాలకోసారివచ్చే గంగా పుష్కరాలను ప్రధానంగా ప్రయాగ, హరిద్వార్, ఉజ్జయిని, నాసిక్ అనే నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తూంటారు. అలా 12 పూర్ణ కుంభమేళాలు పూర్తయ్యాక 144 సంవత్సరాలకోసారి ప్రయాగలో మహాకుంభ మేళా జరుగుతుంది. గంగ, యమున,సరస్వతి (అంతర్వాహిని) నదుల సంగ స్థలి అయిన ప్రయాగ్‌రాజ్‌లో జరిగే ఈ వేడుకలకు అందుకే విశేషప్రాధాన్యం. ఒక మహాకుంభమేళాను చూసిన వారు తమ జీవిత కాలంలో మరో పర్యాయం ఈ వేడుకలను చూడలేకపోవచ్చు.



సాధువులు

అందుకే ప్రయాగ్‌రాజ్‌లో జరిగే వేడుకలకు అన్ని కోట్ల సందర్శకులరాక. పుష్యపౌర్ణమి రోజున మొదలయ్యే మహాకుంభ్ 45 రోజులపాటు జరగడం కూడా విశేషమే. పుష్కరాలు పన్నెండు రోజులు మాత్రమే జరుగుతూంటాయి. కానీ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ మహాకుంభ్‌ను 45 రోజులు నిర్వహించడం దాని విశిష్టతను మరింత పెంచుతోంది. అటు ఆధ్యాత్మికత ఇటు వ్యాపారం రెండూ కలగలసి సాగుతున్నట్లుగా కూడా కనిపిస్తాయి. 45రోజులు అంటే నెలన్నర పాటు కొనసాగవలసి రావడంతో భారీనిర్మాణాలనే యుపిప్రభుత్వం చేపట్టింది. వాటి కోసం45వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిందంటే అదికూడా సాధారణ విషయం కాదనేచెప్పాలి. రోజూ వచ్చే కోట్లమంది పర్యాటకుల కోసం, కొన్ని రోజుల పాటు అక్కడ ఉండేవారి కోసం రెండులక్షల 'టెంట్'లను నిర్మించింది. వాటిలో సాధారణ టెంట్‌లతో పాటు విలాసవంతమైన సకల సౌకర్యాలతో నిర్మించిన టెంట్‌లు కూడాఉన్నాయి. దాదాపు పదివేల ఎకరాలలో నిర్మించిన ఈ వేలాదిశిబిరాల సముదాయాన్ని చూస్తుంటే పౌరాణిక సినిమాలలోయుద్ధ క్షేత్రంలో రాజులు నిర్మించుకొనే తాత్కాలిక శిబిరాల్లా కనిపిస్తాయి. రోజుకు మూడు వేల నుంచి మూడు, నాలుగు లక్షల అద్దెవసూలు చేసే అన్ని 'తరగతుల' శిబిరాలు వీటిలో ఉండడం మరో విశేషం. సాధారణ భక్తులు తీరంపొడవునా ఏదో ఒకచోట మునుగుతూంటారు. కానీ విఐపి భక్తులు,అఖాడాలకు చెందిన విఐపి స్వామిజీలు అలా చేయలేరు గనుక వారి కోసం వీటిలో తేలియాడే ప్రత్యేకమైన జెట్టీలను కూడా నిర్మించారు. చాలా ఆకర్షణీయంగా కనిపించే ఈజెట్టీలపై వెళ్లి ప్రత్యేకంగా నిర్దేశించిన ప్రదేశాలలో ఆ విఐపిలు'పుణ్య స్నానాలు' చేసి వస్తారు. ఇలా 'హోదా'లకు తగినట్లుగా పుణ్యాన్ని సంపాదించుకొనే సౌకర్యాలు కూడా త్రివేణి సంగమం వద్దకనిపించడం మరో విశేషం. గంగానదిపై 30 బల్లకట్టు వంతెనలు నిర్మించడం మరో ఆకర్షణ. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలోవినియోగించుకోవడం ఈ మహాకుంభమేళాలో మరో ప్రత్యేకత.144 సంవత్సరాల క్రితం జరిగినప్పుడు ఇన్ని సౌకర్యాలు ఉండిఉండకపోవచ్చు. ఇన్ని ఆకర్షణలూఉండకపోవచ్చు.కానీ క్యూఆర్ కోడ్‌లు,డ్రోన్‌లు ఉపయోగిస్తూ అత్యంత ఆధునిక కంప్యూటర్ పరిజ్ఞానంతో సౌకర్యాలు కల్పిస్తూ,అన్నిరకాలవ్యాపారాలతో పర్యాటకులను ఆకట్టుకుంటూ ఇంతమహోన్నతంగా నిర్వహించడం మాత్రం నిజంగా అపూర్వం. ఈవేడుకల ద్వారా ప్రభుత్వానికి రెండులక్షలకోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అధికారులే చెబుతున్నారు. దానిని బట్టే అర్థమవుతోంది. అక్కడ వ్యాపారం ఏస్థాయిలో జరుగుతున్నదో తెలియడానికి. అటు ఆధ్యాత్మికం,ఇటువ్యాపారం ఒక దానికొకటి పోటీగా సాగుతున్నాయి. ఏది ఏమైనా ఇది చరిత్రలో నిలిచిపోయే వేడుక. ●

# ప్రధానిరేసులో మాజీ బ్యాంకర్!

కెనడా

**గన్ని మోహన్**

విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతిపెద్ద దేశంగా కొనసాగుతున్న కెనడాలో నెలకొన్న అంతర్గత సంక్షోభం కొలిక్కి వచ్చే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇప్పుడు అత్యవసరంగా పాలనాపరంగా ఎదురైన సంక్షోభం అధిగమించేందుకు అధికారంలో ఉన్నలిబరల్‌పార్టీ కొత్తనేతను ఎన్నుకోవాల్సివస్తోంది. మార్చి 9నాటికి కొత్తనేతను ఎన్నుకోవడం జరుగుతుందని ప్రకటించిన లిబరల్ పార్టీ నేతలు ఆక్రమంలో ఇద్దరు ముగ్గురు నేతలపేర్లు కూడా బయటకువచ్చాయి. తర్వాత కొందరు రేసు నుంచి తప్పుకున్నారు. కొత్తగా ముగ్గురిపేర్లు మాత్రమే వినవస్తున్నా వారిలో చంద్ర ఆర్యా ఒకరైతే మరొకరు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, కెనరా కేంద్రబ్యాంక్ మాజీ గవర్నర్ మార్క్ కార్నీ మరొకరు.కెనడాలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం,ద్రవ్యోల్బణం పెరుగుదల, పక్కగృహాల సమస్యలు వంటివి అధిగమించడంతోపాటు పక్కనేఉన్న అమెరికా నుంచి ఎదురవుతున్న ముప్పును కూడా అధిగమించేందుకు ఒక ఆర్థికవేత్త, పాలనాదక్షుడు అయిన నాయకుడు అవసరంఅని అటు లిబరల్‌పార్టీతోపాటు ఇటు కెనడా ప్రజలు కూడా బలంగా నమ్ముతున్నారు.ఇప్పుడు కొత్తగా రేసులోకి వచ్చిన మార్క్‌కార్నీ తాను కెనడాఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టగలనని నమ్ముతున్నారు. అలాగే పక్కలోబల్లెంగా తయారవుతున్నఅమెరికా ధోరణులకు కూడా ఫుల్‌స్టాప్ పెట్టే వ్యూహాలు తనవద్ద ఉన్నాయని చెపుతున్నారు.కెనడా బయటి వ్యక్తిగానే తనను చెపుతున్నా తాను పెరిగింది కెనడాలోనే కావడంతో కార్నీ లిబరల్ పార్టీ చీఫ్ పదవికి ప్రచారాన్ని ప్రారంభించారు. ఆలబ్రెట్టా రాజధాని ఎడ్మాంటన్ నుంచే తన అభిమానులు, మద్దతుదారులతో కూడినర్యాలీలో ఆయన ప్రసంగించారు.లిబరల్‌పార్టీ చీఫ్‌గాను,కెనడాకొత్తప్రధాని పదవికోసం జరుగుతున్న ఎంపికలో తానుకూడా అభ్యర్థి కాదలిచినట్లు ఆయన ప్రకటించారు. 59 ఏళ్ల మాజీ బ్యాంకర్ ఇప్పుడు మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో స్థానంలో వినిపిస్తున్న మొదటిపేరు అని చెప్పుకోవాలి. 2008 నుంచి 2013వరకూ ఆయన బ్యాంక్ ఆఫ్ కెనడాకు గవర్నర్‌గా పనిచేసారు.ఆతర్వాత బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు 2020 వరకూ గవర్నర్‌గా పనిచేసిన అనుభవం ఉంది. వచ్చే అక్టోబరునాటికి పార్టీని,ప్రభుత్వాన్ని కూడా ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం మార్క్ కార్నీకి ఉందని లిబరల్ పార్టీలో కూడా బలంగా వినిపిస్తోంది.ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేల్లో లిబరల్ పార్టీ కంటే కన్సర్వేటివ్ పార్టీకి20 పర్సంటేజి పాయింట్లుఎక్కువ వచ్చాయి. కెనడాలో ప్రస్తుతంలిబరల్‌పార్టీ ప్రభుత్వంపై వ్యతిరేకత అంతకంతకూ పెరుగుతున్నట్లు ఈసర్వే చెపుతోంది. దీనికితోడు అమెరికాకు అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నేత డొనాల్డ్‌ట్రంప్ తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే కెనడా దిగుమతులపై 25 శాతం సుంకం వసూలు చేస్తాననిప్రకటించారు.లేని పక్షంలో కెనడా అమెరికాలో 51వ రాష్ట్రంగా విలీనంకావాలని ఆయనబహిరంగంగానే ప్రకటించారు. బ్రిటిష్‌వలసవాదులనుంచి శతాబ్దకాలంగా స్వాతంత్ర్యం పొంది అత్యున్నత దేశంగా భాసిల్లుతున్నకెనడా ప్రజలు ట్రంప్ వైఖరిని సుతరాము అంగీకరించడంలేదు. సరికదా సుంకాలను అడ్డుకోడానికి అత్యంత అనుభవం కలిగిన ఆర్థికవవేత్తలు ప్రధానిగా రావాలని బలంగా కోరుకుంటున్నారు. చెప్పుకోడానికి బయటి వ్యక్తి అయినా మార్క్‌కార్నీ అయితేనే ప్రస్తుత సమస్యలకు జవాబుదారీగా బాధ్యతగా పాలన కొనసాగిస్తారని అటు పార్టీనేతల్లోను, ఇటు ప్రజల్లోను బలంగా ఉంది. తాను రేసులో ఉన్నానని ప్రచారం ప్రారంభిస్తూనే కార్నీకెనడాలో యువత అందుబాటులో పక్కాఇంటిని కూడా పొందలేకపోతోందని,ఎక్కువమందికి వైద్యులు కూడా అందుబాటులోలేని దుస్థితి ఉందని వీటన్నింటినీ అధిగమించి కెనడా సార్వభౌమత్వాన్ని పరిరక్షిస్తానని చెపుతూ ఎన్నికల తెరపైకిదూసుకువచ్చారు.కాగా పోల్‌సర్వేలో ముందువరుసలో ఉన్నకన్సర్వేటివ్ పార్టీ నాయకుడు పియరీ పోలీవర్‌ను కూడా కార్నీవిమర్శించారు. ఆయనకున్న కన్సర్వేటివ్ భావాలు కెనడా అభివృద్ధి, సంక్షేమానికి పనికిరావంటూ కొట్టిపారేసారు. ఒకవేళ ఎన్నికలుఅంటూ జరిగి కన్సర్వేటివ్స్ అధికారంలోకి వస్తే పియరీ పోలివర్ ప్రధాని కాగలరన్న అంచనాలు కూడా ఉన్నాయి.కెనడాకు ప్రధానిగా పియరీ వస్తేకెనడా విధ్వంసానికి కారకుడవుతారని, ఆర్థిక వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని ఆయన కన్సర్వేటివ్‌లపై ప్రజల్లో అపోహలు పెంచే ప్రయత్నం చేసి కార్నీ సఫలీకృతుడయ్యాడు.గత ప్రధాని ట్రూడో ప్రభుత్వం విధించిన కర్బనఉద్గార విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పియరీ ట్రూడో తన ప్రచారంలో ట్రూడో విధేయుడికే మళ్లీ పట్టంకడతారా అంటూ కార్నీపై ప్రతి విమర్శలతో ముందుకు వస్తున్నాడు. అంతేకాకుండా కర్బన ఉద్గారాలపై సుంకం విధించాలన్న ట్రూడోకు మద్దతుపలికిన కార్నీని ఎన్నుకుంటే ప్రజలకు సుంకాల భారం తప్పదంటూ మరోవాదన తీసుకువచ్చాడు.ఇవన్నీ పక్కన పెడితే ఇప్పుడు మార్క్‌కార్నీ పార్టీచీఫ్ ప్రధానిగా వస్తేముందుగా ఎదుర్కొనాల్సింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే. ఆయన విధించే25శాతం సుంకాలను విజయ వంతంగా తిప్పికొట్టే ప్రణాళికలు, 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావాలన్న ట్రంప్ కోరికలను అధిగమించి కెనడా స్వయం ప్రతిపత్తిని పరిరక్షించాల్సిన బాధ్యత కొత్త ప్రధానిదే. వీటితో పాటు వచ్చే అక్టోబరులో జరిగే ఎన్నికల్లో మళ్లీ లిబరల్‌పార్టీని అధికారంలోకి తెచ్చే బాధ్యత ఇప్పుడు ఎన్నుకునే కొత్త నేతపైనే ఉంది. కార్బన్‌ట్యాక్స్ కార్నీ అంటూ కన్సర్వేటివ్‌లు చేస్తున్న ప్రచారాన్ని అధిగమించి ఆర్థిక, పాలనా సంస్కరణలతో కెనడాను మళ్లీ ట్రాక్‌లోకి తీసుకువస్తానని చెపుతున్న మెక్ కార్నీకే లిబరల్ పార్టీనేతలు ఓటువేస్తారా? లేక కన్సర్వే టివ్‌లకు ఎన్నికల్లో మళ్లీ పట్టం కడతారా అన్నది వచ్చే మార్చి నాటికి స్పష్టం అవుతుంది. సర్వేలను బట్టిచూస్తే మాజీ బ్యాంకర్‌కే పార్టీచీఫ్ రేసులో అగ్రతాంబూలం లభిస్తోంది. దీన్ని బట్టి చూస్తే ఒక మాజీ బ్యాంకర్ కెనడాకు అధిపతిగా వస్తున్నారని కెనడా ప్రజల్లో బలంగా నాటుకు పోయిందని చెప్పవచ్చు. ●



మార్క్ కార్నీ

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలేవి?

**డాక్టర్ నీలం సంపత్**

పంచ భూతాలలో ఒకటైన భూమి మానవ మనుగడకు అవసరమైన సకల వనరులను దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా కొనసాగుతున్న రవాణా రంగానికి గుండెకాయలాంటి రోడ్డు రవాణా రంగం నేడు రహదారి ప్రమాదాల రూపంలో అన్నిరకాల రోడ్డు యూజర్లను పెను ప్రమాదాల విషవలయంలోకి నెట్టివేస్తూ ఏటా లక్షాఎనభైవేల మంది వారి ప్రాణాలను బలితీసుకోవడంతో పాటు ఐదులక్షల పై చిలుకు ప్రమాద బాధితులను క్షతగాత్రులుగా మారుస్తూ వారిని జీవన్మరణ పోరాటం చేసేలా మార్చడంతో పాటు వారి కుటుంబాలతో పాటు దేశఆర్థికవ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న వైనంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ గతేడాది 23491 రోడ్డు ప్రమాదాలు జరిగి 6640 మంది ప్రాణాలు కోల్పోయిన వైనం ఆందోళన కలిగిస్తోంది. రోడ్లపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి?! దేశంలో ఒక వంద నలభై రెండు కోట్ల పై చిలుకు జనాభా, తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల ఎనభై లక్షల పైచిలుకు జనాభా రోజువారీ మౌలిక అవసరాలను తీర్చడంలో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రంగం ఆశించిన స్థాయిలో పని చేయని నేపథ్యంలో లక్షలూ, కోట్ల సంఖ్యలో వ్యక్తిగత వాహనాలు రోడ్లపైకి వస్తున్న నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో అన్నిరకాల రోడ్లపై రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. రోడ్లనిర్మాణంలో నాణ్యతా లోపాలు, రహదారులపై ఏర్పడిన బ్లైండ్ స్పాట్లు, బ్లాక్ స్పాట్లు,డ్రైవర్ల దుందుడుకు తనంతో నిర్లక్ష్యంతో మితిమీరిన వేగంతో నడపబడే వాహనాలు, మద్యం మత్తులో, నిద్రమత్తులో మొబైల్ ఫోన్లలో మాట్లాడుతూ డ్రైవర్లు వాహకలిగి వుండి వాటిని ప్రజలువినియోగించుకోవడానికి అనువైన పదార్థాలుగా ఉత్పత్తి చేయడంతో పాటు భౌగోళికంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజల దైనందిన అవసరాలను తీర్చడానికి సదరు సరుకులను చేర్చడానికి అవసరమైన రవాణా సదుపాయాన్ని కలిగిస్తుండడం గమనార్హం. ఈ నేపథ్యంలో వాహనాలను నడుపుతుండడం ఫలితంగా దృష్టి మరలడం, పొగమంచుతో రోడ్లు సరిగ్గా కనపడకపోవడంతోపాటు డ్రైవింగ్ నైపుణ్యాలు లేని వారు డ్రైవింగ్ చేయడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్న వైనం బహిరంగ రహస్యమే. వీటికి తోడు ఫిట్‌నెస్ లేని వాహనాలు రోడ్లపై తిరుగుతుండడం, రోడ్డు స్థితిగతులను తెలియజేసే సైన్ బోర్డులనూ, సూచికలనూ డ్రైవర్లతో సహా రోడ్డు యూజర్లందరికీ తెలియజేయకపోవడం, ఒకవేళ తెలియ జేసినా వాటిని అర్థంచేసుకునే శక్తి డ్రైవర్లకు లేకపోవడం ఫలితంగానే ఘోర రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.దేశంలో అన్నిరకాల రహదారులపై పెరుగుతున్న వాహనాల సంఖ్య ఫలితంగా పెచ్చుమీరుతున్న రోడ్డు ప్రమాదాలను నివారణకు అవసరమైన అవగాహనను కలిగించడం కోసం 1989లో మొట్ట మొదటిసారి మోర్త్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డుభద్రత వారోత్సవం ప్రారంభమై నేడు 36వ జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వాలు ఆశించిన స్థాయిలోరోడ్డు ప్రమాదాలను అరికట్టలేకపోవడం శోచనీయం. నిన్న గాక మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశంలో సాక్షాత్తూ కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్‌గడ్కరీ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి సదస్సులలో మన దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ఘటనలతో కలతచెందాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేయడం దేశంలో రోడ్డు ప్రమాదాల తీవ్రతకు ఉదాహరణగా భావించక తప్పదు. ఈ నేపథ్యంలోఘోర రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి అవసరమైన చైతన్యాన్ని కలిగించడానికి మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగాజనవరి 1, 2025 నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రారంభమైన జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఊరూరా వాడ వాడా ఎంతో సందడిగా కొనసాగుతున్న వైనం బహిరంగ రహస్యమే. ఐతే మోర్త్ మార్గదర్శకాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ఆదేశాల ప్రకారం తయారుచేసిన రోజువారి కార్యక్రమాల నిర్వహణకోసం రాష్ట్ర,జిల్లాస్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు రవాణాశాఖ అధికార యంత్రాంగం చూపిస్తున్న చొరవ నిస్సందేహంగా అభినందనీయమే.ఐతే మోర్త్



మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎంతోకీలకమైన బాధ్యతను నెంవేర్చాల్సిన రహదారులు భవనాలశాఖ జిల్లాస్థాయి యంత్రాంగం పాత్ర కేవలం ప్రచార సామగ్రిలో భాగమైన బ్యానర్లూ, పోస్టర్లూ, ఫ్లెక్సీలు, కరపత్రాలకే పరిమితమోతున్న వైనం విచారకరమే. అంతేకాకుండ మాసోత్సవాలలో రోడ్డు భద్రత కమిటీలో మెంబర్లుగా కొనసాగాల్సిన యన్.జి.ఓ.ల ఉనికి ఎక్కడా కనపడడం లేదని చెప్పక తప్పదు. జిల్లా ఇక పోతే సదరు రోడ్డుభద్రత కమిటీలో ఓ సభ్యుడిగా కొనసాగు తున్న రవాణాశాఖ అధికారులుమాత్రం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ను విజయవంతం చేయడానికి అవసరమైన మొత్తం ఖర్చుల భారాన్ని తామే మోయాల్సి వస్తుండడం నిస్సందేహంగా వారికి ఇబ్బందిని కలిగించేదేనని పరిశీలకులనుకుంటున్నారు. ప్రభుత్వ పరంగా పైసా బడ్జెట్ రాదు. దానికితోడు రోడ్డు భద్రత స్టేక్ హోల్డర్లలో మరొకరైన పోలీసుశాఖ సైతం సదరు ఖర్చులను షేర్ చేసుకోవడం లేదు. కళాబృందాలకు భోజనాల సదుపాయాలు సైతం ఖర్చులను పెంచుతున్నాయి.మరోవైపు సదరు భద్రత మాసోత్సవాలలో మంత్రులు, బ్యూరోక్రట్ల లాంటి వి.ఐ.పిల తాకిడితో ఖర్చులు తడిసి మోపెడౌతుండడం గమనార్హం. అదిగాకుండా రవాణాశాఖ అధికారులు మాసోత్సవాల మూలంగా రోజువారీ శాఖాపరమైన విధులకు దూరంగా వుండాల్సి వస్తుండడంతో డ్రైవింగ్ లైసెన్సుల కోసం,వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, ఫిట్నెస్ కోసం రవాణాశాఖ కార్యాలయాలకు వెళ్ళే ప్రజలు ఇబ్బందులకు గురికాక తప్పడం లేదనే భావన సర్వత్రవెల్లువెత్తుతోంది. గత పదిహేను రోజులుగా రాష్ట్రంలో ఓ వైపు భారీ ఎత్తున జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కొనసాగుతున్నా మరోవైపు రాష్ట్ర రహదారులపై రోడ్డు ప్రమాదాలు మాత్రం ఆగడం లేదు. నల్గొండ సూర్యాపేట చివ్వెంలో, మహబూబ్ నగర్‌లో, కామారెడ్డిలో,ఆదిలాబాద్‌లో, బెల్లంపల్లిలో, మెదక్‌లో, మైలార్ దేవపల్లిలో, సంగారెడ్డిలతోపాటు నిన్నరాత్రి హైదరాబాద్ వరంగల్ హైవేలో భువనగిరి వద్ద మరో ఘోర రోడ్డు ప్రమాదంతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ప్రమాదాల పరంపర కొనసాగుతూనే వుంది. వాహన చోదకులు అతివేగం, నిద్రమత్తులో, మద్యం మత్తులో వాహనాలను నడపడం, పొగ మంచుతో రహదారులపై వాహనాలు కనపడక ఒక దానితో మరొకటి ఢీకొట్టడం, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్ల వినియోగం, డ్రైవనిర్లక్ష్యం, వాహనాల ఫిట్‌నెస్‌లో లోపాల మూలానలతో రహదారుల పై నిలిపి వేసిన ట్యాంకర్ల లాంటి భారీ వాహనాలను ఢీకొట్టడంతో పాటు హిట్ అండ్ రన్‌లాంటి ఘటన వాహన చోదకుల,ప్రయాణీకుల,పాదచారుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఐక్యరాజ్యసమితి నిర్దేశాలకు అనుగుణంగా మన దేశంలో, రాష్ట్రంలోనూ రోడ్డు ప్రమాదాలు తగ్గాలంటే ఎలాంటి బ్లైండ్ స్పాట్లు లేని పూర్తి భద్రతతో కూడిన రహదారుల నిర్మాణం జరపడంతో పాటు ఇదివరకే రహదారులపై వున్న బ్లైండ్‌స్పాట్లను తొలగించాలి. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సదుపాయాల కల్పనతో మెజారిటీ ప్రజలను ఆకర్షించడం ద్వారా ప్రయాణ అవసరాల కోసం వ్యక్తిగత వాహనాలను కొనుగోలుని నియంత్రించడం ద్వారా రహదారులపై రద్దీని తగ్గించాలి. ట్రాఫిక్ నియమాలను త్రికరణ శుద్ధిగా అమలుపరుస్తూ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై కఠినశిక్షలతోపాటు జరిమానాలను విధించాల్సిందే. ఐరాడ్, ఐరాస్టే లాంటి ప్రపంచ బ్యాంక్ ప్రాయోజిత పథకాలను అమలు పరచడం ద్వారా రోడ్డు ప్రమాదాల డేటా బ్యాంకుని తయారుచేయాలి.ప్రమాద బాధితులకు తక్షణమే అత్యవసర వైద్య సేవలను అందించడానికవసరమైన గోల్డెన్ అవర్ పథకాన్ని మరింత ప్రచారం చేయాలి. గుడ్ సమారిటన్‌లకు ఇచ్చే బహుమతిని 5000 లనుండి 25000 లకు పెంచిన పెంపుకాగితాలకే పరిమితం కాకుండ కార్యాచరణలోకి తేవాలి.హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలలోనే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటికి చేరువలో మల్టీ స్పెషాలిటీ సదుపాయాలున్న హాస్పిటల్స్‌ని నెలకొల్పాలి. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ కోసం పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులు అవసరమున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనల ద్వారావసూలు చేస్తున్న కోట్ల రూపాయల జరిమానాల నుండి కొంత మొత్తాన్ని కేటాయించి ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగించడానికి ఓ శాశ్వత నిధిని ఏర్పాటు చేయాలి. ●

## స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జనవరి 18, ప్రభాతవార్త:**



స్వచ్ఛత, శుభ్రత అందరి జీవితాలలో బాగం కావాలని నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం పట్టణంలో స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్‌లో బాగంగా రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహభాగ్యం అన్న వాస్తవాన్ని ప్రజలంతా గ్రహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛఆంధ్రా,స్వచ్ఛదివస్ కార్యక్రమం నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. కావున టిడిపి,బిజెపి, జనసేన పార్టీ శ్రేణులు, ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో క్షేత్రస్ధాయిలో క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా నాయకురాలు షేక్ జరీనా సుల్తానా, మిరియాల రత్నకుమారి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో చెత్త,వ్యర్ధాలను తొలగించిన సంయుక్త కలెక్టర్ భార్గవ తేజ

**గుంటూరు కలక్టరేట్,జనవరి 18,ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆం ధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలక్టరేట్‌లో జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ తేజ,డిఆర్ఓ షేక్ ఖాజావలి తో కలసి కలక్టరేట్ ప్రాంగణంలో చెత్త,వ్యర్థాలను తొలగించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులచే వారి వారి కార్యాలయాలను శుభ్రపరచుకుంటామని "స్వచ్ఛ ఆం ధ్ర - స్వచ్ఛ దివస్" ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరావు,జెడ్పి సీఈఓ జ్యోతిబసు,పిడి డిఆర్డీఏ విజయలక్ష్మీ,పిడి డ్వామా శంకర్,పిడి హౌసింగ్ ప్రసాద్,మత్స్య శాఖ డిడి గాలిదేముడు,జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు,డిటిసి సీతారామిరెడ్డి,డిస్ట్రిక్ట్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ మహబూబ్ షరీఫ్,డిపిఓ బి.వి.నాగసాయి కుమార్,జిల్లా అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాసరెడ్డి,జిల్లా ఖజానా మరియు లెక్కల అధికారి వి.స్వామినాధన్,సిపిఓ శేషశ్రీ,డిఈఓ రేణుక,డిఎస్ ఓ కోమలి పద్మ,ఐసిడిఎస్ పిడి ఎం ఉమాదేవి,జిల్లా పౌర సరఫరాల సంస్థ జనరల్ మేనేజర్ లక్ష్మీ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఎన్టీఆర్: ఎమ్మెల్యే

**మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త:**



తెలుగు ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ సుస్థిర స్థానం సంపాదించుకున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాన్లడుతూ చలనచిత్ర రంగంలో, రాజకీయ రంగంలో మహోన్నత వ్యక్తిగా ఎన్టీఆర్ నిలిచారన్నారు. బడుగు బలహీన వర్గాల్లో చైతన్యాన్ని నింపారన్నారు. ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపారన్నారు. స్త్రీలకు ఆస్తిలో సమానవాటాతోపాటు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. జనతా వస్త్రాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి అమరుడయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, తెదేపా నాయకులు యెనుముల కేశవరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, మద్దిగపు వెంకట్రామిరెడ్డి, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, పంగులూరి అంజయ్య, పల్నాడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, మాచర్ల నియోజకవర్గ ఎస్టీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు వజ్రం నాయక్, తెదేపా నాయకులు కొమెర అనంతరాములు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి కొమెర శివ, బండ్ల బ్రహ్మం, మంజుల మల్లికార్జునరావు, మాచర్ల వాసు, షేక్ అన్వర్, షేక్ జాని కంభంపాటి అనిల్, మాచర్ల బాబు, కంభంపాటి దానంబాబు, ఉప్పుతోళ్ల దుర్గారావు, బత్తుల కుమార్, కొమెర శ్రీను, కొమెర సాంబ, బత్తుల లక్ష్మీనారాయణ, బత్తుల దుర్గారావు, వేముల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కారణజన్ముడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే, టిడిపి నాయకులు

**నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమం త్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ కారణజన్ముడని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చదలవాడ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ టిడిపి మెడికల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, వేల్పుల సింహాద్రియాదవ్, షేక్.మీరావలి, మాజీ కౌన్సిలర్ బాబు, వాసిరెడ్డి రవి, కొట్టా కిరణ్, జనార్ధన్‌బాబు పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ ఎన్టీఆర్ చూపిన బాటలో నడుస్తుందన్నారు. ఆయన ఆశయసాధన కొరకు సిఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి అభివృద్ధిని, ప్రజలకు సంక్షేమాన్ని అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే అరవింద్‌బాబు తెలియజేశారు.

## రోడ్డు భద్రతా అవగాహన రథాన్ని ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ


**నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :**




రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శనివారం జిల్లా అడిషనల్ ఎస్పీ జె.వి.సంతోష్ అన్నారు. రహదారి భద్రత మాసోత్సవాలు -2025 సందర్భంగా స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో భద్రత అవగాహన ప్రచార రథాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి రోడ్డు సేఫ్టీ ఎన్జీవో సంస్థ కన్వీనర్ బి.కె.దుర్గపద్మజా అధ్యక్షత వహించారు. జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. అడిషనల్ ఎస్పీ సంతోష్ మాట్లాడుతూ విశ్రాంతి లేకుండా ఎక్కువ దూరం ప్రయాణించవద్దన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సి.ఐ. సి.హెచ్.లోక్‌నాథం, ఎస్.ఐ. వేణు, డిటిఓ సంజీవ్‌కుమార్, అధికారులు వంశీకృష్ణ, బంగారయ్య, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంప్‌కు ఎన్‌ఈసి క్యాడెట్స్

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :**



ఆల్ ఇండియా గరల్స్ ట్రెక్కింగ్ క్యాంప్‌కు ఎన్‌ఈసి కళాశాలకు చెందిన 18 మంది క్యాడెట్స్ పాల్గొన్నారు. ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ నెల 16 నుండి 23 వరకు ఆల్ ఇండియా స్థాయిలో ఈ క్యాంప్ నిర్వహిస్తున్నారన్నారు. ఏపి, తెలంగాణ రాష్ట్రాల నుండి 510 మంది గరల్స్ క్యాడెట్స్ క్యాంప్‌లో పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు. కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ క్యాంప్‌లో భాగంగా కొండపల్లి పోర్ట్, ఫిరంగిపురం కొండ, కొండపల్లి గుహలు తదితర ప్రాంతాలలో ట్రెక్కింగ్ నిర్వహించారన్నారు. ఎన్‌సిసి అధికారి మేడికొండ రమేష్‌బాబు, కల్నల్ సునీల్‌గౌతమ్, సుబేదార్ ముఖేష్‌కుమార్ పాల్గొన్నారు.

## జనవరి 31న ధూళిపాళ శ్రీకృష్ణమూర్తి శతజయంతి వేడుకలు

**నాదెండ్ల,జనవరి18,ప్రభాతవార్త:**

చిలకలూరిపేట ప్రాంతంలో తొలి ఫోటో గ్రాఫర్‌గా స్వాతంత్ర్య సమరయోధుడిగా, రంగస్థల నటుడిగా వయోలిన్ విధ్వాంసుడిగా ప్రఖ్యాతి చెందిన ధూళిపాళ శ్రీకృష్ణమూర్తి శతజయంతి వేడుకలు జనవరి31వ తేదిన మండలంలోని గణపవరం గ్రామం శాంతినగర్, శ్రీకృష్ణమూర్తి స్వగృహం నందు నిర్వహించడం జరుగుతుందని ఆయన కుమారుడు శ్రీనివాస విజయలక్ష్మి ప్రసాద్, వెంకటేశ్వరరావు, లక్ష్మీకాంతారావులు శనివారం తెలిపారు.

# అమరావతి వార్త



## సబ్‌జైలును సందర్శించిన న్యాయమూర్తులు

**సత్తెనపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**



సత్తెనపల్లి పట్టణంలోని సబ్‌జైలును శనివారం న్యాయమూర్తులు సందర్శించారు. న్యాయమూర్తులు తౌషిద్‌హుస్సేన్, మహ్మద్ గౌస్, గిరిరాజు, ఎస్.ఐ.పవన్ కుమార్, పారా లీగల్ వాలంటీర్ షేక్.సుభాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్‌జైలులో ఉన్న నిత్యావసర సరుకుల నాణ్యతను న్యాయమూర్తులు పరిశీలించారు. రిమాండ్‌లో ఉన్న నిందితులు ఎన్ని రోజుల నుండి ఉంటున్నారు, వారికి ఉన్న హక్కులను తెలియజేశారు. న్యాయవాదిని ఏర్పాటు చేసుకోవాలని లేకుంటే ప్రభుత్వమే న్యాయ సహాయం చేసేందుకు న్యాయవాదిని నియమిస్తుందని తెలియజేశారు.

# స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలి










**- పారిశుద్ధ్య సిబ్బందిది మాత్రమే చెత్త నిర్వహణ బాద్యత కాదు...ప్రజల్లోనూ చైతన్యం కావాలి**
**- చెత్త రవాణా వాహనం ప్రారంభించి,స్వయంగా నడిపిన పవన్ కళ్యాణ్**

**గుంటూరు కలక్టరేట్,జనవరి 18,ప్రభాతవార్త :**

స వ్ఛత అనేది ప్రజల జీవన విధానంలో భాగం కావాలి,శుభ్రత అనేది ప్రజల ఆలోచనకు ప్రతిరూపం కావాలి,కేవలం పారిశుద్ధ్య కారి ్మకులకో క్లాప్ మిత్రలకో మాత్రమే బాద్యత ఉంది అనుకోవద్దు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం స్వచ్ఛతను కాపాడటం అనేది మనందరి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు పర్యావరణం అటవీ,సైన్ ్స మరియు టెక్నాలజీ శాఖ మంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ అన్నారు.శనివారం పెదకాకాని మండలం,నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ ్ఛ దివస్ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళా ్యణ్,రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్,జెడ్పి ఛైర్ పర్సన్ కత్తెర హేనీ క్రిస్టినా,జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ,పంచాయతీరాజ్ కమీషనర్ కృష్ణతేజ,పొన్నూరు శాసన సభ్యులు దూళిపాళ్ళ నరేంద్రకుమార్‌లతో కలసి పాల్గొన్నారు.గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు.చెత్త సేకరణ,నిర్వహణ,సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి నెల 3వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. దీనిలో భాగంగా ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్క నాటి స ్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్.శానిటరీ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వరి ్మ కంపోస్టు తయారీ విధానాన్ని పరిశీలించి స్వయంగా వర్మి కంపోస్టు ను పిట్‌లలో చల్లారు.ఇటీవల విజయవాడ వరదల్లో అహరి ్నశలు పనిచేసి పారిశుద్ధ్య మెరుగుదలకు కృషిచేసిన 35మంది స్వచ్ఛ కార్మికులను ఉప ముఖ్యమంత్రి సత్కరించారు.ప్రతి ఒక్కర్ని పేరుపేరునా పలుకరిస్తూ,దుశ్శాలువా కప్పి తన సొంత నిధులతో ఉప ముఖ్యమంత్రి నూతన వస్త్రాలు,పండ్లు బహుకరించారు. పేరుకుపోయిన చెత్తలను జిందాల్ వెస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు తరలించే ట్రాక్టర్లను మంత్రి పవన్ కళ్యాణ్ జెండా ఊపి స్వయంగా ట్రాక్టర్ నడిపి ప్రారంభించారు.

మంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ విలేకర్లుతో మాట్లాడుతూ 2047వికసిత్ భారత్‌లో స్వచ్ఛత అనేది ప్రధానం,కరోనా సమయంలో పారిశుధ ్య నిర్వహణకు,స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చా ్ం.ఈ విషయంలో క్రమశిక్షణ అందరిలో మళ్ళీ రావలి, స్వచ్ఛత,పరిశుభ్రత అనేది మనందరి జీవితాల్లో ఓ భాగం అనే దాన్ని గుర్తుంచుకోవాలి,భవిష్యత్తులో చెత్త కనిపించని భారతదేశం సాకారం కావాలి.

**--చెత్త నుంచి సంపద సృష్టి**

చెత్తను వేరుచేయడం ద్వారా దాన్ని మళ్ళీ పునర్వినియోగం కోసం ఉపయోగించడం ద్వారా చెత్తనుండి సంపవదను సృష్టించవచ్చు,చెత్తే కదా..దాన్ని ఏం చేస్తాం అనే భావన కాకుండా,పునర్వినియోగానికి పనికొచ్చే చెత్తను ఇంట్లోనే వేరు చేయాలి.చెత్త నుంచి సంపద సృష్టించాలి ఇందుకోసం అధికారులు పూర్తిస్థాయి కార్యక్రమాని ్న రూపొందించాలి.ఇటీవల జరిగిన కేబినేట్ లోస ్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రతినెలా 3వ శనిఆరం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించిన నేపధ్యంలో కార్యక్రమం నిరంతరాయంగా జరుగుతుంది, ప్రజాప్రతినిధులు,అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహించాలి ప్రజల్ని సైతం కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలి

**బయో వ్యర్థాల నిర్వహణపైదృష్టి**

ఆస్పత్రులు నుంచి వచ్చే బయో వ్యర్థాల నిర్వహణపై పొల్యూషన్ కంట్రోల్ బో ర్డు ఆధికారులతో ఒకసారి మాట్లాడి వాటి నిర్వహణపై దృష్టి పెడతాం.ఆస్పత్రుల్లోనే ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు కూడా వీటి నిర్వహణకు అవసరం,దాన్ని కూడా పరిగణనలోనికి తీసుకొని బయో వ్యర్థాల నిర్వహణపై దృష్టి సారిస్తాం. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ఎంతో కష్టపడి పనిచేసి,ప్రజల మన్ననలు అందుకున్న 35మంది పారిశుధ్య సిబ్బందిని సనా ్మనించుకోవడం సంతోషంగా ఉంది.పారిశుధ్య సిబ్బంది సేవలు అమూల్యమైనవి, వారిని గౌరవించుకోవడం ప్రజలందరి బాధ్యతగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జెడి ్ప సీఈవో జ్యోతిబసు,డిపిఓ సాయి కుమార్,ఎస్‌ఈ ఆర్ డబ్లూ ్య ఎస్ కళ్యాణ చక్రవర్తి,పిడి డ్వామా శంకర్,ఆర్డిఓ శ్రీనివాసరావు,జెడ్పిటీసీ గోళ ్ళమూడి జ్యోతి,ఎంపిడిఓ రమావత్ శ్రీనివాస్ నాయక్,తహశీలా ్ధర్ కృష్ణకాంత ,సర్పంచ్

## బడుగులకు రాజ్యాధికారం అందించిన మహానేత ఎన్టీఆర్

**- ఎన్టీఆర్ వర్ధంతి సభలో మంత్రి గొట్టిపాటి, ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన**

**వినుకొండ,జనవరి18,ప్రభాతవార్త:**





ఎస్సీ,ఎస్టీ, బీసీ, పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధిని కాంక్షించి వారి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ఆ వర్గాలకు రాజ్యాధికారం చేరువ చేసి చిరస్మరణీయులుగా నిలిచిన మహనీయులు దివంగత మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు అని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్, ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెనమల్లికార్జునరావు కొనియాడారు. శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని గంగినేని కళ్యాణ మండలం నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి అయిన గొట్టిపాటి రవికుమార్‌తోపాటు జిల్లా ముఖ్య నాయకులు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నియోజకవర్గంలోని ఈపూరు,శావల్యాపురం, బొల్లాపల్లి, నూజెండ్ల, వినుకొండ రూరల్, పట్టణం నుంచి ఎన్టీఆర్ అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్, బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా జీ.వీతో సహా నేతలంతా రక్తదానం చేశారు. సుమారుగా 800 మంది వరకు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ వేదికపై మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన తదితర నాయకులు ప్రసంగించారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి చరిత్ర సృష్టించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిగా సీఎం చంద్రబాబునాయుడు పేద ప్రజల సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పట్టణ,నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ప్రారంభించిన ఎం.పి, ఎమ్మెల్యేలు

**పెదకూరపాడు, (అచ్చంపేట) జనవరి 18 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆరాధ్యదైవం నందమూరి తారక రామారావు అని అన్నారు. బడుగు, బలహీన వర్గాలు, ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. తెలుగువారిని ఏకతాటిపై తీసుకువచ్చేందుకు పార్టీని పెట్టి ప్రజా సేవకై అంకితమైన వ్యక్తి మహోన్నత వ్యక్తి ఎన్టీ రామారావు అని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపికైన వేళాంగిణి జ్యోతి

**పెదకూరపాడు, జనవరి 18 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని సెయింట్‌ఆన్స్ స్కూల్ హెడ్మిస్ట్రెస్‌గా గత నాలుగు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి, కార్యకలాపాలు నిర్వహించి, పాఠశాలను, జిల్లా, రాష్ట్రస్థాయిలలో గుర్తింపు పొంది తీసుకువచ్చి, మంచి క్రమశిక్షణ, చక్కని విద్యను అందిస్తూ ఉత్తమమైన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆమె సేవలను గుర్తించి సావిత్రిబాయి పూలే అవార్డు ప్రకటించారు. ఈ నెల 19న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే కార్యక్రమంలో ఎస్.పి.ఎల్.టి.ఓ.అధ్యక్షులు, ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగయ్య చేతుల మీదుగా అందించనున్నారనితెలిపారు.

## పేద ప్రజల గుండెలలో ఎన్టీఆర్ స్దానం పదిలం

**: ఎమ్మెల్యే ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,జనవరి18,ప్రభాతవార్త:**





పేద ప్రజల గుండెలలో ఎన్టీఆర్ స్దానం ఎప్పటికి పదిలంగా ఉంటుందని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా నరసరావుపేట సెంటర్‌లోగల ఎన్టీఆర్ విగ్రహనికి ప్రత్తిపాటి పార్టీ శ్రేణులతో కలసి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ వ్యక్తికాదని, మహాశక్తి అని నమ్మకం,విశ్వాసం అనే పునాదులపై ఆయన రాజకీయ జీవితం కొనసా గిందని అన్నారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా నడిపిస్తున్నారన్నారు. తాతకు తగ్గ మనవడిగా మంత్రి లోకేష్ పార్టీ సభ్యత్వాలను కోటికి చేర్చారని ప్రత్తిపాటి తెలిపారు. 9వ వార్డు నెహ్రూనగర్, సాంబశివనగర్‌లో, కళామందిర్ సెంటర్, 34వ వార్డు సుగాలికాలనీ, 7వ వార్డు ఎన్టీఆర్ కాలనీ పలుచోట్ల ఎన్టీఆర్ విగ్రహలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి అన్నదాన కార్యక్రమాలు పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 32వ వార్డు భావనారుషినగర్‌నందు నందమూరి తారకరామారావు విగ్రహన్ని ప్రత్తిపాటి ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రారంభంలో పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిడిసిసిబి మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ సమద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జడ్పి పాఠశాల నిర్మాణంలో దాతల ఔదార్యం ముదావహం

**- కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్**

**తెనాలి, జనవరి 18 (ప్రభాతవార్త) :**



పుడమితల్లి పులకించేలా జన్మభూమిపై ఉన్న మమకారంతో విద్యాల దేవాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిన దాతల ఔదార్యం ముదావహమని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని నందివెలుగు గ్రామంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన ఎన్నారైల ఆర్థిక సహకారంతో నిర్మించిన జిల్లా ప్రభుత్వ పాఠశాలను శనివారం కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లు ఆత్మీయ అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదవాడినైనా, ప్రపంచానికి పరిచయం చేసేది ఉన్నత విద్య మాత్రమే అన్నారు. కన్నతల్లి ఉన్న ఊరు ఎంతో విశిష్టమైనవని, జన్మించిన ఊరిలో విద్యల దేవాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. గతంలో ఈ పాఠశాలకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ శంఖుస్థాపన చేశారని, మరలా ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా భాగస్వామ్యం వహించడం, ఓ విధంగా కర్మ సిద్ధాంతమే అన్నారు. విద్యావాఖ అంటే చాలా మంది భయపడతారని, నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా వినూత్న విధానాలతో ముందుకు వెళుతున్నారని అన్నారు. ఎంత ఉన్నత చదువు చదివిన సంస్కారం తోడై ఉంటేనే ఆ చదువుకు అర్ధం ఉంటుందన్నారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉన్నతంగా విద్య అభ్యశించి విదేశాల్లో స్థిరపడి జన్మించిన గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వచ్చిన దాతలు అభినందనీయులన్నారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వ్యక్తిత్వం ఉన్నతమని, సమాజానికి సేవ చేయాలన్న సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చిన చంద్రశేఖర్ తన కంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారని అన్నారు. పాఠశాల నిర్మాణానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ నన్నపనేని సుధాకర్, మునగాల శ్యాంసుందర్, గ్రామ సర్పంచ్ దూళిపాళ్ళ పవన్‌కుమార్, ఎమ్ఇఓ మేకల లక్ష్మీనారాయణ, స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదవాడికి పట్టెడన్నం పెట్టిన మహనీయుడు ఎన్‌టిఆర్

### - మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్

**కొల్లిపర,జనవరి 18 ప్రభాతవార్త:**



పేదవాడికి పట్టెడన్నం పెట్టి వారి ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని మాజీమంత్రి..టీడీపీ సీనియర్ నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.శనివారం రాత్రి చిన దేవుని గుడి దగ్గరలో ఏర్పాటు చేసిన సత్యహరిశ్చంద్ర నాటక ప్రదర్శనకు ఆలపాటి రాజా హాజరయ్యారు.తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు.అదేవిధంగా కొల్లిపర టీడీపీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలసి ఎన్‌టిఆర్ 29 వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,కంచర్ల అమృతరాజు,ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి,ఆరిమండ రాధాకృష్ణారెడ్డి,ఆరిమండ వెంకటరెడ్డి,టీడీపీ వెంకటరెడ్డి.నక్కా సంసోను,కొల్లిపర శ్రీనివాసరావు,పటాన్ పిరోజ్ ఖాన్,షేక్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్ధుతాం

**అమృతలూరు, జనవరి 18, ప్రభాత వార్త:**



ఆంధ్ర రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది, కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రవేశ పెట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, అధికారులు రోడ్డు ఊడ్చడం, రోడ్డు ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు, గ్రామాల్లో మురుగు కాల్వల పూడిక తీయడం చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు దేవరకొండ రాము, కొండమూడి శ్యామల,మూల్పూరు జయశ్రీ, కుర్రా నాగమల్లేశ్వరి, పి.ఆనంద్, మండవ విజయలక్ష్మి, మండే నాగేశ్వరరావు, మద్దు జీవమణి, కొండపల్లి కిరణ్‌బాబు, కనగాల శ్రీనివాసరావు, గడ్డిపాటి హేమచంద్‌శ్రీనివాస్, పి.హేమచంద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవ వేదిక తెలుగుదేశం పార్టీ

### - మాజీ మంత్రి ఆలపాటి

**తెనాలి, జనవరి 18 (ప్రభాతవార్త) :**



సామాజికంగా తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని పెంచే తీరుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, అన్న నందమూరి తారక రామారావు ఆశయాలను నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనదైన విజన్‌తో ముందుకు తీసుకువెళుతున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మార్కెట్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహం చెంత ఘనంగా నివాళులర్పించారు. తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగా గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళి అర్పించారు. భారీగా చేరుకున్న పార్టీ శ్రేణులనుద్దేశించి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, సాధించిన ఘన విజయాలు, అదే స్ఫూర్తితో నేడు చంద్రబాబునాయుడు కొనసాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కూలంకషంగా వివరించారు. తొలుత పార్టీలోని ముఖ్య నాయకులందరూ ఎన్టీఆర్ పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ వారిదైన శైలిలో ప్రసంగించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. 100మందికిపైగా తెలుగు యువత కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కొల్లూరు శ్రీధర్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి పాలడుగు ప్రణీత్, కొసరాజు సన్నీ, గవిని దినేష్ తదితరులు శిబిరాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పెంద్యాల వెంకట్రావు, బిసి నాయకులు జొన్నాదుల మహేష్, దుర్గ, పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, పెంద్యాల సుబ్బారావు, దేశు యుగంధర్, కౌన్సిలర్లు బ్రహ్మేశ్వరరావు, దివి అనితా, కనక రాంబాబు, శాఖమూరి సురేంద్ర, పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్య రహస్యం పరిశుభ్రతలోనే ఉంది - ఛైర్‌పర్సన్ టి.రాధిక

**తెనాలి, జనవరి 18 (ప్రభాతవార్త) :**





పరిశుభ్రతలోనే ఆరోగ్యం రహస్యం ఉందని స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ప్రతి నెల మూడవ శనివారం విధిగా నిర్వహించాలని నిర్ణయించిందని, ప్రజలందరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పురపాలక సంఘ అధికారులు, ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక చినరావూరు పార్కు సెంటర్ నుండి శనివారం పురపాలక సంఘ అధికారులు ప్రజాప్రతినిధులు స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను వివరిస్తూ క్షేత్రస్థాయిలో పార్కును శుభ్రం చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ కమీషనర్ బి.శేషన్న మాట్లాడుతూ స్వచ్ఛ దివస్ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. నెలలో మూడవ శనివారం స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు పరిశుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ ప్రజలందరూ భాగస్వాములై స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని సమిష్టిగా నిర్వహించుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ హెలెన్ నిర్మల, మున్సిపల్ అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీపతి, తదితర పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మరో సోనూసూద్ తరహాలో ఎన్నారై బొప్పన్న మహినాద్ సేవాభావం: ఎమ్మెల్యే పలువురి ప్రశంసలు

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పట్టణానికి చెందిన ప్రవాస ఆంధ్రుడు బొప్పన మహినాద్ చౌదరి (లండన్) మాతృ దేశానికి తన వంతు సేవ చేసి మాతృదేశం భూమి ఆంధ్ర రాష్ట్రం రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఎన్నారై మహినాథ్ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో గత ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలకు చిరువ్యాపారులకు రోగులకు విద్యార్థులకు హిందూ దేవాలయాలకు క్రిష్టియన్ల చర్చిలకు ఆర్థిక సాయం అందిస్తూ బాలివుడ్ నటుడు మరో సోనూసూద్ తరహాలో సేవా కార్యక్రమాలు చేస్తుండటం పట్ల అనేక మందిపై వర్గాల ప్రజలు మహినాద్ సేవా భావాన్ని దాతృత్వాన్ని మానవత విలువలకు అద్ద పడుతున్నాయని పలువురు మహినాద్ సేవాభావాన్ని ప్రశంసించారు. చీమలపాడు న్యాయంపల్లి రామకృష్ణ మ్యాంగో మార్కెట్‌లో జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమంలో చీఫ్ గెస్ట్‌గా పాల్గొన్న ఎమ్మెల్యే కె.శ్రీనివాస్ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి శ్రీ బొప్పన మహినాధ్ ట్రస్ట్ అండ్ శ్రీ బాలాజీ సేవా సంస్థ విజయవాడ వారి సౌజన్యంతో మహినాద్ మాతృ మూర్తి నాగ శిరోమణితో కలిసి ఇస్త్రీబండ్లు, పెద్ద తండాలో 12మంది నిరుపేద గిరిజన లంబాడాల కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ఒక విద్యార్థినికి ఆర్థిక సాయం అందించారు. మహినాద్ లండన్‌లో ఉన్నా తన మాతృదేశానికి సేవ చేయాలనే సంకల్పం ద్వారా ప్రవాస ఆంధ్రుడుగా విజయవాడ విచ్చేసిన సందర్భంలో ప్రతిసారి ఈ విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి మాతృభూమి రుణం తీర్చుకోవడం పూర్వజన్మ సుకృతమని మహినాథ్‌ను ఎమ్మెల్యే ప్రశంసించారు.





## ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : ప్రభుత్వ విప్ బోండా

### - ఆరోగ్యాన్ని నగర పరిశుభ్రతతో కాపాడుకుందామన్న 'గద్దె'

### - స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ భాగ్యలక్ష్మి

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 18,ప్రభాతవార్త**







మన ఇంటిని ప్రతి రోజు పరిశుభ్రంగా ఎలా ఉంచుకుటున్నామో అలాగే పరిసరాలని నగరాన్ని అంతకంటే ఎక్కువగా పరిశుభ్రంగా ఉంచడం మన భాధ్యత అని ప్రభుత్వ విప్,సెంట్రల్ నియోజక వర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా సూచనలతో విజయవాడ నగరపాలక సంస్థ ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ శనివారం నగర పరిధి లోని 64 వార్డులలో విస్తృతంగా స్వచ్ఛత దివస్‌ను నిర్వహించారు. సెంట్రల్ నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ విప్,సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు,పశ్చిమ నియోజక వర్గం భీమనవారిపేటలో నగర మేయర్ భాగ్యలక్ష్మి, తూర్పు నియోజక వర్గం ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహన్‌రావు మారుతి కో-ఆపరేటివ్ కాలనీలో ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛత దివస్ సందర్భంగా పరిసరాలను పరిశుభ్రపర్చారు. ఈ సందర్భంగా బోండా మాట్లాడుతూ ప్రజలు శుభ్రతకు కట్టుబడి ఉండాలని ప్రోత్సహించారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ద్వారానే మన విజయవాడను ప్రగతిశీల నగరంగా,శుభ్రమైన నగరంగా మార్చగలుగుతాం అన్నారు. ఎంఎల్‌ఏ గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడుతూ మన ఆరోగ్యం,మన పిల్లల భవిష్యత్తు కోసం శుభ్రతను మన దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని, పరసరాలు పరిశుభ్రంగా ఉండటం వలన ఆయురారోగ్యాలతో ఉండొచ్చని,మన భావితరాలకు మనం ఇవ్వగలిగినది ఏదైనా ఉందంటే అది కేవలం స్వచ్ఛతతో కూడిన పరిశుభ్రమైన నగరం అని అన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ స్వచ్ఛత మన అందరి భాధ్యత అని అన్నారు. ఇంఛార్జి కమీషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో గల 64 డివిజన్‌లలో విస్తృతంగా స్వచ్ఛత దివస్‌ని నిర్వహించి, 286 సచివాలయ పరిధిలో కూడనిత్యం వ్యర్థాలు పేరుకుపోయే ప్రదేశాలు పరిశుభ్రపర్చి వాటిని అందంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఆర్డీఓ చైతన్యకుమార్, కార్పొరేటర్ దేవినేని అపర్ణ,జోనల్ కమీషనర్ ప్రభుదాస్,ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటనారాయణ,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబూ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలుగువారు ఎక్కడున్నా సంఘటితం కావాలి: పవన్‌కళ్యాణ్

**విజయవాడ,జనవరి 18, ప్రభాతవార్త :**



డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఎఎఎ) వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాలతో కలిసి ఆ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను మర్యాదపూర్వకంగా శనివారం ఆయన కార్యాలయంలో కలిశారు. సంస్థ లక్ష్యాలు కార్యక్రమాలు తెలుసుకున్న పవన్ కళ్యాణ్ తెలుగు జాతి అభ్యున్నతికి సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. తెలుగు వారి ఐక్యత జాతి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు విస్తృంగా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవాసాంధ్రులు కారో న్ముఖులు కావాలన్నారు. సొంత ఊళ్లలో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందించేలా ప్రవాసాంధ్రులను ఉత్తేజితులను చేయాలన్నారు. తమ సంస్థ 28 29 తేదీల్లో నిర్వహించనున్న నేషనల్ కన్వెన్షన్‌కు ఆహ్వానిస్తూ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ఎఎఎ ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందచేశారు. కార్యక్రమానికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని డిసిఎం పవన్ కళ్యాణ్ తన సానుకూలతను తెలియచేశారు.

## ఎన్‌టిఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే బోడేప్రసాద్ నివాళి

**పెనమలూరు జనవరి18 ప్రభాతవార్త :**



యుగాలుగడచిన మరువని చిరస్మరణీయుడు అందరి ప్రజాధనం నందమూరి తారకరామారావు అని పెనమలూరు శాశనసభ్యులు బోడే ప్రసాద్ కొనియాడారు.దివంగత నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం మండలంలోని పలుగ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.తాడిగడప. పోరంకి,పెనమలూరు గోసాల గ్రామాలలో ఎమ్మెల్యే ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏభేదం లేకుండా స్వచ్ఛమైన రాజకీయంతో ప్రజాపాలన చేసిన మహనీయుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు అనుమోలుప్రభాకరరావు, మారుపూడి ధనకోటేశ్వరరావు, బోడే వెంకటరాం, పార్టీసీనియర్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌టిఆర్‌తోనే వెల్లివిరిసిన రాజకీయ చైతన్యం : ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జనవరి 18, ప్రభాతవార్త :**



యుగపురుషుడు, తెలుగుతేజం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి రాజకీయాలకు కొత్త ఉరవడిని సృష్టించిన చిరస్మరణీయుడు, తెలుగుజాతి మరిచిపోలేని నేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆరాధ్య దైవమని ఎమ్మెల్యే, టిడిపి జాతీయ కార్యవర్గ కోశాధికారి, ఏపి పిఏసి సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శ్లాఘించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలను టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తొలుత బంగారం కొట్ల కూడలి నుండి భారీ బైక్‌ర్యాలీ చేపట్టి పాత మున్సిపల్ కార్యాలయ కూడలిలోగల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్యశాలలో పేషంట్లకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ రాజగోపాల్ మాట్లాడుతూ ఎన్నో సంస్కరణలు తెచ్చి, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, బలహీనవర్గాలకు అధికారం అందించటంలో ఆదర్శంగా నిలిచిన మహనీయుడు ఎన్‌టిఆర్ తెలుగు భాష ఉన్నంత కాలం చిరస్మరణీయునిగా ఉండిపోతారన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు ఏర్పాటుచేయగా మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో మాజీమున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, శ్రీరాం ధనుంజయ, నేతలు యలమంచిలి రాఘవా, మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, గింజుపల్లి రమేష్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్లు గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, గింజుపల్లి వెంకట్రావు, సంగెపు బుజ్జిబాబు, నకిరికంటి వెంకట్, గొట్టే నాగరాజు,ఇర్రి నరసింహారావు, కళ్యాణం కృష్ణారావు, కర్ల జోజి, కొల్లి మార్షల్‌స్టాలిన్, గట్టిడి దుర్గాప్రసాదు,అల్లూరి వెంకటేశ్వరరావు, సయ్యద్ అన్వర్,కె అనిల్,ఎం కొండ,ఒం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## యువతకు రాజకీయ బిక్షపెట్టిన ఎన్‌టిఆర్ ఒక ధృవతార - మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి వెల్లడి

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ సిఎం ఎన్‌టి రామారావు యుగ పురుషుడని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల టిడిపి ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి అన్నారు. స్వర్గీయ ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ ఎన్‌టి రామారావు భారతదేశ రాజకీయాల్లో ముఖ్యంగా సమైక్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఒక సునామి సృష్టించారని ముఖ్యంగా ఎన్‌టి రామారావు రాజకీయాల్లో ఓనమాలు రాని యువతను ప్రోత్సహించి వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి రాజకీయ బిక్ష పెట్టిన ధృవతార ఎన్‌టి రామారావు అని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కేజీ రూ.2లకే బియ్యం పేదలకు పక్కా గృహాలు రిక్షా కార్మికులకు ఇంకా ఇతర కార్మికులకు ఎన్నో పథకాలు పెట్టి వారి జీవనోపాధికి అభ్యున్నతికి పాటుపడిన ఎన్‌టి రామారావు నేటికి పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని ఉన్నారని ఎన్‌టి రామారావు స్ఫూర్తితో ప్రస్తుత ఇఎం చంద్రబాబు తెలుగుదేశం పార్టీని రాష్ట్రంలో పేదల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని కృష్ణారెడ్డి తెలిపారు. చీమలపాడులో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహారులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం ఎన్టీఆర్ : ఎమ్మెల్యే నరేంద్రవర్మ

**బాపట్ల,జనవరి18 ,ప్రభాతవార్త:**



తెలుగుజాతి గౌరవాన్ని నలుదిశలా విస్తరింపజేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు.ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు ప్రభంజనం అని తెలుగుదేశం పార్టీ బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని నమ్మిన వ్యక్తి ఎన్టీ రామారావు అని అన్నారు. ఆయన పేరే సంచలనం అన్నారు.తెలుగువాడి విశ్వ రూపం,వెండితెరపై రారాజుగా వెలుగొందారన్నారు. రాజకీయాల్లో మహానాయకుడిగారాణించిన గొప్ప వ్యక్తి తారకరామారావు అని ఆయనకొనియాడారు. తెలుగుజాతి ఆత్మగౌరవం,సామాజిక న్యాయం,ప్రజాసంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశంపార్టీని నిర్మితమైందన్నారు.1982లో రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో పార్టీని స్థాపించారన్నారు. బడుగు,బలహీన వర్గాల వారికి రాజ్యాదికారంలో బాగస్వామ్యం కలిపించిన మనవతావాది ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందామన్నారు. అనంతరం స్థానిక ఏరియా వైద్యశాలలోనిరోగులకు పండ్లు పంపిణి కార్యక్రామాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు,టిడిపిరాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శితాతాజయప్రకాష్‌నారాయణ,పట్టణ అధ్యక్షులు జి.శ్రీనివాసరావు,మండలపార్టీ అధ్యక్షులు శివ,మాజిఎంపిపి మానం విజేత,మాజి పట్టణ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరరావు,పల్లం సరోజిని,జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకట శివన్నారాయణ,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జంగాలపల్లిలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం

**నూజెండ్ల,జనవరి18,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యరకమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు మండలంలోని జంగాలపల్లి గ్రామ సచివాలయ పరిధిలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం శనివారం నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై పంచాయితీ కార్యదర్శి రబ్బానీ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన కార్యదర్శులు సందీప్ శాండిలియా, చిట్టిబాబు, జానీ, ప్రభాకర్‌రావు, నాగూర్, సెర్ప్ సిబ్బంది ఏసోబు, సిచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌పై అవగాహన ర్యాలీ

**వినుకొండ,జనవరి18,ప్రభాతవార్త:**




స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అందుగులపాడు, శివాపురం గ్రామ పంచాయితీ పరిధిలోని ప్రజలకు అవగాహన కార్యక్రమం శనివారం అధికారులు నిర్వహించారు. ఈవోపిఆర్డి సుందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యరకమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. పి. పుట్టారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏవో రవి, సుబ్బారెడ్డి, కార్యదర్శి రమేష్ ఎమ్మార్సీ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాలు,గ్రామాల పరిశుభ్రత స్వచ్ఛఆంధ్ర లక్ష్యం

**పెనమలూరు జనవరి18 ప్రభాతవార్త :**



స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమంద్వారా పట్టణాలు,గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్నారు.శనివారం ఆయన ఉయ్యూరు మండలం కాటూరు గ్రామంలో స్థానిక శాశనసభ్యులు బోడేప్రసాద్,జిల్లాకలెక్టర్ డీ.కే.బాలాజి,జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు కలసి స్వయంగా రహదారులను, డ్రైనేజ్ పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామస్థులకు కార్యక్రమ ప్రాముఖ్యతను, పరిశుభ్రతపై అవగాహనను కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని తెలిపారు. కలుషితంకాని పర్యావరణాన్ని భవిష్యత్తు తరాల వారికి అందించేలా కృషి చేయాలని సూచించారు. చెత్తనుండి సంపద సృష్టిలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేపట్టడంతోపాటు వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టడానికి 10రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో కన్నమనాయుడు,డిపివో జె.అరుణ, డ్వామా పీడా కేవీ శివప్రసాద్,ఎంపీడీవో శేషగిరి రావు, తహశీల్దారు సురేష్‌కుమార్,సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరాద్య దేవుడు ఎన్‌టిఆర్

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు వర్ధంతి వేడుకలను ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బెజవాడ శంకర్ పాల్గొని మాట్లాడుతూ స్వర్గీయ ఎన్‌టిఆర్ పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన మహాగొప్ప రాజకీయ చతురుడని భారత దేశంలోని ఏరాష్ట్రంలో పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఆయా ప్రాంతీయ పార్టీల దాఖలాలు లేవని కాని ఎన్‌టిఆర్ కూడు గూడు నీడ అనే ప్రచారంలో ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అనే నినాదాన్ని ప్రజల్లో తన ప్రచార యాత్ర ద్వారా బలంగా తీసుకొనివెళ్లి పేద ప్రజల ఆరాధ్య దేవుడుగా చరిత్రకెక్కిన యుగపురుషుడు ఎన్‌టిఆర్ అని బెజవాడ శంకర్ పేర్కొన్నారు. ఇంకా కార్యక్రమంలో గ్రామ శాఖ సెక్రటరీ జంగా కిషోర్ మాజీ అధ్యక్షుడు అన్నె రవికుమార్ మండల మైనార్టీ నాయకులు ఎస్‌కె కరీముల్లా, ఎస్‌కె ఆదాం షరీఫ్, ఎస్‌కె సుభాని ఎస్‌కె బాజి, ఎం చలపతి మాజీ సర్పంచ్ ఎం తిరుపతిరావు, ఎన్ రామకృష్ణ, కె వెంకట సుబ్బారావు, బెజవాడ ఆదిశేషు జంగా స్టాలిన్, పి గిరిబాబు, పర్సా వీరయ్య, యడ్ల ప్రసాద్, ఎస్‌కె నాగుల్ మీరా, పి అంజి పాల్గొని ఎన్‌టి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

## ఎమ్మడి సిల్వర్ జ్యుయలరీ 7వశాఖ ప్రారంభం

**విజయవాడ,జనవరి 18, ప్రభాతవార్త :**



విజయవాడలో వెండి ఆభరణాల బ్రాండ్ ఎమ్మడి సిల్వర్ జ్యుయలరీ సంస్థ 7వ శాఖను శనివారం ప్రారంబించారు. కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నటి మీనాక్షి చౌదరి పాల్గొన్నారని సంప్రదాయం మరియు ఆధునికతను మిళితం చేసే డిజైన్‌లతో బ్రైడల్ సిల్వర్ జ్యుయలరీ ప్రత్యేకత కలిగి వుందని సంస్థ సిఈవో ఎమ్మడి సునీత, మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ ఎమ్మడి తెలిపారు.

## ఆటోను ఢీకొన్న బైక్.. యువకులకు గాయాలు

**తిరువూరు, జనవరి 18, ప్రభాతవార్త :**



తిరువూరు బైపాస్ సూర్య రెస్టారెంట్ సమీపంలో ట్రాలీ ఆటో బైక్‌ను ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు తీవ్రగాయాలయ్యాయి. జాతీయ రహదారిపై ట్రాఫిక్ జామ్ అవడంతో పెట్రోలియం పోలీస్ వెహికల్ ట్రాఫిక్‌ను క్లియర్ చేసి, గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## స్వామిదాస్‌కు శుభాకాంక్షలు తెలిపిన జడ్పీటిసి మెంబర్ గనియా నాయక్

**ఎ కొండూరు, జనవరి 18, ప్రభాతవార్త :**



అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని భారతదేశం ఎపి ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు పట్టణానికి విచ్చేస్తున్న మన తిరువూరు మాజీ ఎమ్మెల్యే వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ సుధారాణి దంపతులకు ఎ కొండూరు మండల వైసిపి కన్వీనర్ జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే స్వామిదాస్ నిష్కళంక ప్రజా సేవకుడని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ దాసన్న అంటే పలికే బోళా శంకరుడని గనియా పేర్కొన్నారు.

## విజయవంతమైన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

**నరసరావుపేట, జనవరి 18 ప్రభాతవార్త :**



తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పార్టీ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొని మాట్లాడారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలియజేశారు. రక్తదానం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. మహానటునిగా, ప్రజా నాయకునిగా ఒకే జీవితంలో ఎన్టీఆర్ రెండు చరిత్రలు సృష్టించారని తెలిపారు. ఆత్మగౌరవానికి ఆయన ప్రతీకగా నిలిచారన్నారు. జాతీయ రాజకీయాలలో సైతం తెలుగువారి సత్తాను చాటిచెప్పారన్నారు. మహిళలకు ఆస్థి హక్కును, బిసిలకు రిజర్వేషన్లను కల్పించిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. తొలుత పట్టణంలోని వినుకొండ రోడ్డు, 60 అడుగులరోడ్డు, పాత సమితి కార్యాలయం, పల్నాడురోడ్డు, రిజిస్ట్రార్ కార్యాలయ సెంటర్, ఎన్జీవో కాలనీలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కపలవాయి విజయ్‌కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, షేక్.మీరావలి, కడియాల రమేష్, మన్నాన్‌షరీఫ్,లక్ష్మి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

**నకరికల్లు, జనవరి 18 ప్రభాతవార్త :**



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాలను శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమాలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సినిమాలలో రారాజుగా ఎన్టీఆర్ వెలుగొందారన్నారు. రాజకీయాలలోనూ ఆయన అద్భుతమైన పాలన ప్రజలకు అందించారని తెలిపారు. రాజకీయాలు అంటే వ్యాపారం కాదని ప్రజలకు సేవ చేయడం అని చాటిచెప్పిన నేత ఎన్టీఆర్ అన్నారు. ప్రపంచ దేశాలలో తెలుగువారి కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడింపజేసిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కన్నా

**నకరికల్లు, జనవరి 18 ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన నకరికల్లులోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద అన్నప్రసాద కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నప్రసాద గదులను నిర్మించడం సంతోషమన్నారు. దాతలను అభినందించారు. స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు.

**స్వచ్ఛఆంధ్రప్రదేశ్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా...**

మండల కేంద్రమైన నకరికల్లులో శనివారం నిర్వహించిన స్వచ్ఛఆంధ్రప్రదేశ్ ర్యాలీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. రోజులో కొంత సమయాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలన్నారు. ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా నిలపాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆంధ్రప్రదేశ్‌ను ఒక వైపు అభివృద్ధికి, మరో వైపు ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య, పార్టీ నాయకులు డాక్టర్ సింగరాజు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలు ఇచ్చి చోరీలు చేయిస్తున్నారు : బాధితులు

**నరసరావుపేట క్రైం, జనవరి 18 ప్రభాతవార్త :**



మైనర్లకు గంజాయి, డ్రగ్స్ ఇచ్చి చోరీలు చేయిస్తున్నారని, తాము చేయమని ఎదురుతిరిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని వరవకట్టకు చెందిన జమీర్ మీరావలి అనే మైనర్ బాలుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం బాలుడు వారి తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం విలేకర్లతో మాట్లాడారు. వరవకట్టకు చెందిన షేక్.షారూక్, ఫారూక్ అనే అన్నదమ్ములు మైనర్లకు మత్తుమందు ఇచ్చి చోరీలు చేయిస్తున్నారన్నారు. తాను ఇటీవలనే జువైనల్ జైలు నుండి బయటకు వచ్చానని జమీర్ మీరావలి తెలిపారు. జైలు నుండి వచ్చిన తర్వాత బైక్ మెకానిక్‌గా ఉన్నానని, అయితే చోరీలకు రావాలని లేకుంటే చంపేస్తామంటూ ఫారూక్, షారూక్‌లు బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికి తనతో పాటు 20 మంది మైనర్లచేత 150 కు పైగా చోరీలు చేయించారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత దివాస్ కార్యక్రమం

**నరసరావుపేట టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :**

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని శనివారం కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. సిడిపిఓ ఉమామహేశ్వరి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం స్వచ్ఛత దివాస్ - స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అమలువుతుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వచ్ఛతను పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాలలో తప్పనిసరిగా స్వచ్ఛత దివాస్‌ను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ ఉమామహేశ్వరితో పాటు సూపర్‌వైజర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసుల నుండి తప్పించుకునేందుకే ఫిర్యాదులు : డిఎస్పీ

**నరసరావుపేట క్రైం, జనవరి 18 ప్రభాతవార్త :**



కేసుల నుండి తప్పించుకునేందుకే జమీర్ అనే యువకుడు తన తల్లిదండ్రులతో కలిసి శనివారం ఫారూక్, షారూక్ అనే వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు చేశారని డిఎస్పీ కె.నాగేశ్వరరావు అన్నారు. గంజాయిని జమీర్, షేక్.ఖాదర్, షేక్.సుభానీలు విక్రయిస్తుండగా ఫారూక్, షారూక్‌లు పట్టించారని, డిసెంబర్ 31న ఘర్షణ జరిగిందన్నారు. దీనిపై రెండు కేసులను నమోదు చేశామన్నారు. ఫారూక్, షారూక్‌లను అరెస్ట్ చేశామన్నారు. అయితే ఫిర్యాదు చేసిన జమీర్‌ను అరెస్ట్ చేయలేదన్నారు. జమీర్‌పై దజాయిట్ కేసు, ఎలక్షన్ దాడుల కేసు, ఇతర కేసులు ఉన్నాయన్నారు. ఈ కేసుల్లో రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఖాదర్‌వలిపై ఎనిమిది కేసులు, సుభానిపై మూడు కేసులు, వరవకట్ట బాబు అనే రౌడీషీటర్‌పై అనేక కేసులు ఉన్నాయన్నారు. రౌడీషీటర్ల మధ్య ఉన్న విభేదాల కారణంగానే ఫిర్యాదులు చేసుకున్నారని డిఎస్పీ కె.నాగేశ్వరరావు, సి.ఐ. సి.హెచ్.విజయచరణ్‌లు వివరించారు.

## పలువురిని పరామర్శించిన అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ శనివారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో ఇటీవల హత్యకు గురైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేవరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. ములుకుదురు గ్రామంలో వార్డు సభ్యుడైన ముద్దబోయిన శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకొంటున్నారు. ఆయనను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. గాయంవారిపాలెం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి రమేష్, ఆయన కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు విషయం తెలుసుకున్న అంబటి వారి ఇంటికి వెళ్ళి వారి పరామర్శించారు. మామిళ్ళపల్లి గ్రామంలో సూరిశెట్టి శివయ్య భార్య ధనలక్ష్మి ఇటీవల మృతి చెందారు. ఆమె దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. అంబటి వెంట ఎంపిపి భవనం పద్మశీల, మాజీ సర్పంచ్ లంకపోతు పిచ్చిరెడ్డి,పలువురు సర్పంచులున్నారు.


## 20 నుంచి గ్రామాల్లో ఉచిత పశు వైద్య శిబిరాలు

**ఈపూరు,జనవరి18,ప్రభాతవార్త:**

ఈపూరు, బొల్లాపల్లి పశు వైద్యశాల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 20 నుంచి 30వ తేదీ వరకు పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాసమూర్తి తెలిపారు. ఈ శిబిరాల నందు చూడి పరీక్షలు ఎదరాని పశువులకు చికిత్స, గొర్రెలు మేకలకు, దూడలకు ఎద్దులకు, గేదెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

## తెలుగు ప్రజలకు గుర్తింపు తీసుకువచ్చిన స్వర్గీయ ఎన్‌టిఆర్-మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె(నిజాంపట్నం), జనవరి 18, ప్రభాతవార్త:**



తెలుగు ప్రజలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సాధించి తనకు ఎదురులేదని నిరూపించి రాజకీయ ఆరంగ్రేటంచేసి తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ప్రపంచంలో ఎకైక వ్యక్తి స్వర్గీయ ఎన్‌టిఆర్ అని ఆయన గుర్తు చేశారు. మహిళలకు ఆస్థిలో హక్కు కల్పించిన ఘనత, పేద బడుగు బలహీనవర్గాల కోసం కిలో బియ్యం రూ.2కే ఇచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలుగు ప్రజలు గర్వంగా చెప్పుకునే మహానాయకుడని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందినవారికి సుమారు 60లక్షల విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ అభివృద్ధికి ప్రధాన మంత్రి నరేంద్రమోడి రూ.11వేల కోట్లు ప్రకటించటం ఆనందదాయకమని మంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే పోలవరం డయాఫ్రంవాల్ నిర్మాణం తిరిగి ప్రారంభం అవుతున్నదన్నారు. రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో దూసుకువెళ్ళేలా సిఎం చంద్రబాబు అహర్నిశలూ శ్రమిస్తున్నారన్నారు. నదుల అనుసంధానానికి కేంద్రం సహాయం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**విద్యాభివృద్ధికి కృషి చేసిన గోపాలరావు మృతి తీరనిలోటు**

రేపల్లె ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ కొండపనేని వెంకట గోపాలరావు మృతి విద్యారంగానికి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమాలలో కృష్ణాపశ్చిమడెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, జివి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్‌టిరామారావు చేసిన సేవలు రాష్ట్ర ప్రజలు మరవలేనివి

**నిజాంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**



స్వర్గీయ నందమూరి తారకరామారావు రాష్ట్ర ప్రజలకు చేసిన సేవలను ఎన్నటికీ మరువలేరని జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్యఅన్నారు. శనివారం ఆయన స్వగృహంలో స్వర్గీయ ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో ముందంజలో ఉన్నారంటే స్వర్గీయ ఎన్‌టిఆర్ అమలు చేసిన అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలేనని ఆయన గుర్తు చేశారు. మహిళా రిజర్వేషన్లు తీసుకువచ్చారన్నారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం అప్పట్లో ఎంతో సంచలనం సృష్టించిందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు మైలా నరేష్ యాదవ్, తెదెపా నాయకులు నాయుడు గోపి, పీతా సాయిబాబు, ఖాదర్‌బాబు, శ్రీను, పాల్గొన్నారు.

## స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహ ఏర్పాటుకు కృషి

**నిజాంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:**



తెలుగుదేశం అభిమానలు అధికంగా ఉన్న మండల కేంద్రమైన నిజాంపట్నంలో స్వర్గీయ ఎన్‌టిరామారావు విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో స్వర్గీయ ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సినీరంగంలో రారాజులా వెలుగొంది, రాజకీయాలలో తనకు ఎదురేలేదని నిరూపించిన మహోన్నతవ్యక్తి స్వర్గీయ ఎన్‌టిఆర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు తాతా నాగేశ్వరరావు, సాయిబాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం

**బెల్లంకొండ, జనవరి 18 ప్రభాతవార్త :**

మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, పద్మశ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు నల్లమేకల లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశంపార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడటానికి తెలుగుదేశంపార్టీని స్థాపించి తద్వారా చదువుకున్న యువతి యువకులందరిని రాజకీయాల్లోకి తీసుకువచ్చారన్నారు. అదే విధంగా పేద ప్రజలకు రూ.2లకే కిలో బియ్యం అందించారన్నారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు పిఎస్కే ముస్తాన్‌షరీఫ్, బెల్లంకొండ సర్పంచ్ సముద్రం, పల్నాడు జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఒర్చు ఆనందరావు, చంద్రపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు రాంబాబు, బెల్లంకొండ బిసి సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసుబాల, ఒర్చు లక్ష్మయ్య, గాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు

**రాజుపాలెం, జనవరి 18 ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన రాజుపాలెంతో పాటు పరిసర గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 29వ వర్ధంతి కార యక్రమాలను పార్టీ నాయకులు శనివారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్న ఎన్టీఆర్ రాష్ట్రానికి అందించిన సేవలను ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. పేదవారికి రూ.2లకే కిలో బియ్యం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపాటి పెద్దిరాజు, పూజల కోటయ్య, అంకాల ప్రభుదాస్, శనగపూల నరసింహారావు, లంక వీరయ్య, చొక్కా శ్రీనివాసరావు, దుడుకు హనుమంతరావు, చొక్కా గాలయ్య, పులిబండ్ల సాంబశివరావు, జెట్టి కోటేశ్వరరావు, వాసా వెంకటేశ్వర్లు, గుర్రాల జగన్‌మోహన్‌రావు, కుందూరు పేతురు, పగడాల శ్రీనివాసరావు, సకినాల వలరాజు, పెమ్మవీర్ల వెంకయ్య, చొక్కా మల్లికార్జునరావు, గణేష్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**సత్తెనపల్లి, జనవరి 18 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ చల్లంచర్ల లక్ష్మితులసి అన్నారు. ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో చెత్త రహిత, ప్లాస్టిక్ రహిత పట్టణంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ పట్టణానికి సహకారం అందించాలన్నారు. ప్రధానవీధుల్లో ఇష్టానుసారంగా వ్యర్థాలను పడవేయవద్దని, శానిటేషన్ సిబ్బందికి డస్ట్‌బిన్‌ల ద్వారా అందించాలని కమిషనర్ షమ్మీ తెలియజేశారు.

## 300 లీటర్ల బెల్లంఊట ధ్వంసం

**నగరం(నిజాంపట్నం), జనవరి 18, ప్రభాతవార్త:**



నాటుసారా తయారీ కోస ం నిల్వ ఉంచిన 300 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ నగరం సిఐ శ్రీరాంప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దిండి శివారు అడవల సమీపంలోని మడ అడవులలో దాడులు చేసి సోదాలు చేయగా నాటుసారా కాసేందుకు నిల్వ ఉంచిన 300 లీటర్ల బెల్లంఊట కనుగొని ధ్వంసం చేశామనితెలిపారు. బెల్లంఊట కాయకుండా రెండు బట్టీల సామానులను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాలే గణేష్ యూత్‌కు శిరోధార్యం -వీరవల్లి మురళి

**తెనాలి, జనవరి 18 (ప్రభాతవార్త) :**




క్రమశిక్షణతో జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుని సినీ రంగంలో, పౌరాణిక పాత్రల ద్వారా దేవుడిగా, రాజకీయ రంగంలో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదాన్ని విధానంగా అవలంభించిన నందమూరి తారక రామారావు ఆశయాలే తమకు స్ఫూర్తి అని గణేష్‌యూత్ కన్వీనర్, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరవల్లి మురళి ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని అంగలకుదురు గణేష్‌యూత్ ఎన్టీఆర్ సెంటర్లో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకుని గ్రామ తెలుగుదేశం నాయకులు గణేష్‌యూత్ సభ్యులు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడిగా, అధికారం చేపట్టినప్పటి నుండి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం దిశగా అనేక పథకాలను అమలు చేసి తమ పదవీ కాలంలో ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన ఎన్టీఆర్ ఆశయాలతో నేడు కూటమి అధినేతగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అభివృద్ధి కోసం అనూహ్యంగా కృషి చేస్తున్నారన్నారు. గ్రామ ఉప సర్పంచ్ కనగాల నాగభూషణం, మాజీ సర్పంచ్ కనగాల పిచ్చయ్య, ఆదినారాయణ, హనుమంతరావు, గొల్లపూడి సాయిగిరి, బొద్దులూరి వేణు, కృష్ణకుమారి పాల్గొన్నారు.

## తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు ఎన్టీఆర్

**- టిడిపి కార్యాలయంలో ఎమ్మెస్సెస్ భవన్‌లో ఎన్టీఆర్‌కు ఘననివాళి**

**మంగళగిరి,జనవరి 18,ప్రభాతవార్త :**



తెలుగుదేశం వ్యవస్థాపకులు,దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం టిడిపి కార్యాలయంలో ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ముందుగా టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్,ఎమ్మెస్సెస్ కోటేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.జోహార్ ఎన్టీఆర్ నినాదంతో మహానీయుడ్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ భౌతికంగా దూరమైనా యావత్ తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న పేదలకు కూడు,గూడు,గుడ్డ కల్పించడమే లక్ష్యంగా రూ.2లకే కిలో బియ్యం,జనతావస్త్రాలు,పక్కాగృహాల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను తొలిసారిగా ప్రవేశపెట్టి సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా అన్న ఎన్టీఆర్ నిలిచారన్నారు.ఎన్టీఆర్ ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తే చంద్రబాబు తెలుగువారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో టిటిడి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి,రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారధి,పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు,ఆరుద్ర భూలక్ష్మి,జొన్నాదుల బాలకృష్ణ,తోట సాంబయ్య,తోట శ్రీనుబాబు,రుద్రు శ్రీనివాసరావు,భోగి కోటేశ్వరరావు,పల్లబోతుల శ్రీను,నల్లగొర్ల శివరామకృష్ణ,రుద్రు నాగరాజు,కట్టెపోగు ఉదయ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో స్వచ్ఛ ఆంధ్ర -- స్వచ్ఛ దివస్ ర్యాలీ

**మంగళగిరి,జనవరి 18,ప్రభాతవార్త :**




మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ఒక్క అడుగు స్వచ్ఛత వైపు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత చేయి చేయి కలుపుదాం మన మంగళగిరి తాడేపల్లి నగరాన్ని చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దుదాం అని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం మంగళగిరిలోని గాలిగోపురం నుండి మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ వరకు ర్యాలీని చేపట్టారు.ఈ సందర్భంగా ఏపి మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా మున్సిపల్,గ్రామపంచాయితీ పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అధికారులు ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో డెంగు మలేరియా విషజ్వరాలు కొంతమేరకు తగ్గుముఖం పట్టాయన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్‌ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు.నారా లోకేష్ ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా రానున్న 5సంవత్సరాల్లో మంగళగిరి ప్రాంతం పరిశుభ్రతతో పాటు అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్,తులిమిల్లి శ్రీనివాసరావు,మున్సిపల్ అధికారులు,సచివాలయ సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రాగా తీర్చిదిద్దుదాం- మునిసిపల్ ప్రత్యేకాధికారి సిహెచ్ సువార్త

**పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త:**



రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని మునిసిపల్ ప్రత్యేకాధికారి, వికలాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ సువార్తపిలుపునిచ్చారు. స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సువార్త మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవిధంగా కార్యాచరణ రూపొందించిందన్నారు. ఈ కార్యక్రమంపై ప్రతి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైల్స్ యొక్క దుమ్ము దులిపి సక్రమంగా ఉంచుకోవడం, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను, వీధులను శుభ్రంగా ఉంచుకునేవిధంగా చూడాలన్నారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు మాట్లాడుతూ చెత్త రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వం యొక్క ఉద్దేశమన్నారు. చెత్త రహిత స్వర్ణపురిగా మార్చాలన్నదే పురపాలక సంఘ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌టిడిపి నాయకులు దాసరి విజయకుమార్, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ యాసిన్‌బాబా, తోటకూర నరేష్, గురుబాలు, పఠాన్ అహమ్మద్‌ఖాన్ తదితరులున్నారు.

## వైద్యుడిపై అక్రమ కేసు అన్యాయం - ముస్లీం నాయకులు

**పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త:**



నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ పఠాన్ ఫిరోజ్‌ఖాన్‌పై బార్ అసోసియేషన్ సభ్యులు అక్రమ కేసు బనాయించాలనుకోవడం అన్యాయమని ముస్లీం నాయకులు అన్నారు. స్థానిక షాదీఖానాలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కులాలు, మతాలు, వర్గాలు, పార్టీలతో సంబంధం లేకుండా వైద్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఫిరోజ్‌ఖాన్‌పై అక్రమంగా కేసు నమోదు చేయాలని చెప్పడం భావ్యం కాదన్నారు. రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో వైద్యుడిని పావుగా వాడుకోవాలనుకోవడం సరైన విధానం కాదన్నారు. వైద్యశాలకు వచ్చే ప్రతి రోగికి తనదైన శైలిలో వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్‌పై అక్రమ కేసు బనాయిస్తే సేవలు చేసేందుకు ఏ డాక్టర్ అయినా ముందుకు వస్తాడా..? అని వారు ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదుకుని విద్యావేత్తలుగా ఎదిగిన వారు ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయం కోసం పోరాడే గౌరవ వృత్తిలో ఉన్న న్యాయవాదులు, మంచి సమాజ నిర్మాణంలో పనిచేసే వారిలో గౌరవప్రదమైన వృత్తి న్యాయవాదులదన్నారు. ఎందరో పేదలకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ, సకాలంలో అందుబాటులో ఉంటూ సేలందిస్తున్న వైద్యుడిపై చర్యలకు న్యాయవాదులు డిమాండ్ చేయడం ధర్మామా....?అని ప్రశ్నించారు. వైద్యుడికి తమ వైపు నుంచి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సమావేశంలో షేక్ నిజాముద్దీన్ మౌలా, రెహంతుల్లా, దాదాహయర్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ జాఫర్ తదితరులున్నారు.

## పేదల కోసమే శ్రమించిన శ్రామికుడు ఎన్టీఆర్ - మాదల

**పొన్నూరు, జనవరి 18,ప్రభాతవార్త:**



పేదల కోసమే అహర్నిశలు శ్రమించిన శ్రామికుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ మాదల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఐలాండ్ సెంటర్‌లోని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీని స్థాపించిన అనితి కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకున్న నాయకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని చెప్పారు. ఎన్టీఆర్ భుజస్కంధాలపై నాడు ఏర్పడ్డ టిడిపి అంచెలంచెలుగా ఎదిగి కోటి సభ్యత్వాలను నమోదు చేయడం కూడా ఒక చరిత్ర అని చెప్పారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. నేడు కిలో రెండు రూపాయల బియ్యం పథకం నాడు ఎన్టీఆర్ రూపకల్పన చేసిందే. ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాలలో తను సాటిలేని విధంగా ఎదిగారన్నారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు అన్న నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు కృషి చేయాలని మాదల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజిసాహెచ్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, ఆకుల సాంబశివరావు, తోట ప్రసాద్, ముగ్బుల్‌బేగ్, తోటకూర నరేష్, షేక్ సుల్తాన్, దాసరి విజయకుమార్ తదితరులున్నారు.

## తెలుగు ఖ్యాతిని దేశ విదేశాల్లో సాటిన ఘనత ఎన్‌టిఆర్‌దే

**అమృతలూరు, జనవరి 18, ప్రభాత వార్త:**



తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో సాటిన ఘనత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావుకే దక్కిందని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కొనియడారు. ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మూల్పూరు, కూచిపూడి గ్రామాల్లో ఎన్‌టిఆర్ విగ్రహాలకు ఎమ్మెల్యే ఆనందబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూచిపూడి గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమంలో టిడిపి నాయకులు యలవర్తి బ్రహ్మానందం, శరణు శేషగిరి రాజేంద్రప్రసాద్, కొత్తపల్లి రవీంద్రబాబు, నార్ల శ్రీనివాసరావు, మండవ రమేష్, ఐమళ్ల ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కలుగజేయటం

**యద్దపాడు, జనవరి 18, ప్రభాతవార్త :**



పరిసరాల పరిశుభ్రత దాని వలన కలుగు లాభ, నష్టాలు వంటి వాటిపై ప్రజలకు అవగాహన కలుగజేయటం ప్రధానంగా నిర్వహించటం జరుగుతుందని యద్దపాడు పంచాయితీ కార్యదర్శి శశిక పేర్కొన్నారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయితీ స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## .తెలుగు జాతిని ప్రపంచదేశాలకు తెలిసేలా చాటిచెప్పిన వ్యక్తి ఎన్టీఆర్

**యద్దపాడు, జనవరి 18, ప్రభాతవార్త :**



తెలుగు జాతిని ప్రపంచదేశాలకు తెలిసేలా చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి అన్న నందమూరి తారక రామారావని, ఆయన పేద ప్రజల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను ప్రవేశపెట్టారని యద్దపాడు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని ప్రసంగించారు. మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సెంటరులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు కామినేని సాయిబాబు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నందమూరి తారక రామారావు 29 వర్ధంతి పురస్కరించుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ప్రజల కళలను ఆదరించాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,జనవరి18,ప్రభాతవార్త:**



ప్రజలు, యువత నాటకాలను, కళలను ఆదరించాలని మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా జరిగిన ఎన్టీఆర్ కళాపరిషత్ నాటకపోటీల కార్యక్రమంలో ప్రత్తిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసంబంధాలు బలహీనమవుతున్నట్లే కళాపరిషత్‌లు, నాటకపరిషత్‌ల పట్ల ప్రజాదరణ నానాటికి తగ్గుతున్నాయని, దీనిని పెంచే విధంగా కళాకారులు, కళాభిమానులు నేటికీ నాటకాలను ప్రజారంజకంగా కొనసాగించడం అభినందనీయమని అన్నారు. గ్రామాలలో గతంలోలాగ పండుగ వాతావరణం రావడం కోసం కళాపరిషత్ తగిన కృషి చేయాలని అన్నారు. టివి5 సాంబశివరావులాంటి వారు ఇటువంటి కార్యక్రమాలకు రావడం కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రత్తిపాటిని కళాపరిషత్ సత్కరించి ఎన్టీఆర్ జ్ఞాపికను అందచేశారు. టివి5 సాంబశివరావును ప్రత్తిపాటి, కళాపరిషత్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్,జనవరి18,ప్రభాతవార్త:**



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛఆంధ్రా, స్వచ్ఛదివస్ కార్యక్రమంలో బాగంగా శనివారం కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేసిస్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహ్మద్ హుస్సేన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వ్యాపారవేత్త ఆలేటి ప్రసాద్

**చిలకలూరిపేట,జనవరి18,ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ఆలేటి ప్రసాదరావు శనివారం విజయవాడలోని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో దేశప్రజలకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితుడినై బిజెపిలో చేరినట్లు ప్రసాద్ తెలిపారు.

## ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన టిడిపి నాయకులు

**నాదెండ్ల,జనవరి18,ప్రభాతవార్త:**



మండలంలోని అమీన్‌సాహెబ్ పాలెం గ్రామంలో నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, పూనాటి కోటేశ్వరరావు, కోమటినేని కోటేశ్వరరావు, గుర్రం సింగయ్య, కామినేని రత్తయ్య, నార్నెపాటి కోటేశ్వరరావు, పూనాటి నాగేశ్వరరావు, గుర్రం వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో స్వచ్ఛఆంధ్రా,స్వచ్ఛదివాస్ కార్యక్రమం

**నాదెండ్ల,జనవరి18,ప్రభాతవార్త:**



స్వచ్ఛఆంధ్రా,స్వచ్ఛదివస్ కార్యక్రమంలో బాగంగా శనివారం మండల కేంద్రమైన నాదెండ్ల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎవి రమణ సిబ్బంది కార్యాలయాన్ని పరిశుభ్రం చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యన్టీఆర్ వర్ధంతి

**దుర్గి, జనవరి 18, ప్రభాతవార్త :**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందరమూరి తారక రామారావు వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని యన్టీఆర్ విగ్రహానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నందమూరి తారకరామారావు రాష్ట్ర ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, టిడిపి రాష్ట్ర ఎస్సీసెల్ నాయకులు మేకలదాసు, లింగారమేష్, దుగ్గెంపూడి జానకిరామయ్య, వంక మళ్ళ కోటేశ్వరరావు, ఖాశిం, కె.అయ్యప్ప,మాగులూరి నారయ్య, కటకం రామమోహన్‌రావు, బృంగా లింగయ్య, జక్కా కొండలు, మేకల రామారావు, సూరె కృష్ణ, పుల్లయ్య, దిగుమర్తి సుబ్బా రావు, ఎల్లయ్య,బిజెపినాయకులు వెలిదండి శ్రీనివాసరావు,జనసేన నాయకులు రుద్రాల రవి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేసిన ఎమ్మెల్యే

**మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త:**



ఎన్టీఆర్ 29వ వర్ధ:తి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం ఆవశ్యకతను వివరించారు. స్వయంగా రక్తదానం చేసి యవతను ప్రోత్సహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. పలువురు ఎన్టీఆర్ అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది రక్తదానం చేశారు. 58 మంది రక్తదానం చేసినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిఎపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ తెదేపా అధ్యక్షులు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, ఎనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా॥ ఉదయభాను, వైద్యులు ప్రకాశ్, దినేష్, లావణ్య, సురేష్, బ్లడ్ బ్యాంకు సిబ్బంది, శానిటేషన్ ఇన్‌ఛార్జి సురేష్, మార్క్స్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న మాచర్లలో జాబ్‌మేళా

**మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త:**

స్థానిక ఎస్‌కేబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 21న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు అన్నారు. ఈ జాబ్‌మేళాను మాచర్ల నియోజకవర్గ, పరిసర ప్రాంత యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్‌మేళాలో నాలుగు కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తాయన్నారు. విద్యార్హతను బట్టి రూ.14,500 నుంచి రూ.35 వేల వరకు జీతం ఉంటుందన్నారు. ఇంటర్, డిగ్రీ, బీటెక్, డిప్లొమా, ఫార్మసీ, పీజీ అర్హత గల వారు హాజరు కావచ్చున్నారు. 21న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఈ జాబ్‌మేళాకు అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హతల నకళ్లు, ఆధార్,ఫొటో వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమ ప్రధాత ఎన్టీఆర్


**గుంటూరు విద్య,జనవరి 18,ప్రభాతవార్త**



పేద ప్రజల సంక్షేమ ప్రధాత సినీ నటులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని ఆయన మరణించి నప్పటికీ తెలుగు ప్రజల మనస్సుల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తిగా అందరి గుండెల్లో నిండుగా ఉన్నారని స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు.ఎమ్మార్పిఎస్ సిటీ కార్యాలయంలో జరిగిన ఎన్టీ రామారావు 29వ వర్ధంతి కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో రాజకీయపరంగా నందమూరి తారక రామారావు ఒక విశిష్టతను సంపాదించుకున్నారన్నారు.1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించిన 6నెలల కాలంలోనే ఎన్నికల్లో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విజయభేరీ మోగించి ఎన్నికల చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోయేలా అధికారాన్ని చేపట్టిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు.303చలన చిత్రాల్లో నటించి అందరి నోట అన్న అని పిలిపించుకున్న మరువలేని మరుపురాని మహోన్నతమైన సినీ నటులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.సంపూర్ణ మధ్యపాన నిషేదం,కిలో రెండు రూపాయలకు బియ్యం,పేద ప్రజలకు పక్కా ఇళ్ళు,తదితర ఎన్నోసంక్షేమ పథకాలకు ఎన్టీఆర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలుచేసి పేద ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిన నాయకులు ఎన్టీఆర్ అని కీర్తించారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ్ మాదిగ,వన్ టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,ఒన్ టౌన్ అధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ,టూ టౌన్ అధ్యక్షుడు ఇనుబర్ల సురేష్ మాదిగ,మహిళా అధ్యక్షురాలు శివమ్మ,ఉపాధ్యక్షులు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాజాలో శాంతిసాధ్యమేనా...

**గుంటూరు కల్చరల్,జనవరి 18,ప్రభాతవార్త :**




ఎట్టకేలకు ఇజ్రాయేల్,హమస్ మధ్య యుద్ధ విరమణ ఒప్పందం కుదిరిందని అయితే ఈ ఒప్పందం ఏ పక్షానికీ విజయం కాదు,మరే పక్షానికి పరాజయం కాదని చెప్పుకోవచ్చని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు.అవగాహన సంస్థ కార్యాలయంలో గాజాలో శాంతి సాధ్యమేన అన్న అంశంపై చర్చించారు.చర్చలో గాంధేయవాది అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ ఈ యుద్ధవిరమణ ప్రస్తుతానికి సంపూర్ణమైంది కాదన్నారు.యుద్ధవిరామం పాలస్తీనియన్లకు సంపూర్ణవిజయంకాదని వారిస్వాతంత్ర్యపోరాటంలో ఇది మరో అడుగు అనుకోవచ్చన్నారు. చర్చలో విశ్లేషకులు నారపరెడ్డి,సీనియర్ సిటిజన్స్ నాయకులు వెంకటరత్నం,విద్యావేత్త రవిబాబు, విశ్రాంత ఇంజనీర్లు సదాశివమ్,ఘనశ్యామాచార్యులు,మల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

## తెలుగుజాతికి నిలువెత్తు గౌరవం,చెరగని ముద్ర ఎన్టీఆర్

**గుంటూరు కల్చరల్,జనవరి 18,ప్రభాతవార్త :**




తెలుగుజాతికి నిలువెత్తు గౌరవం,తెలుగు వెలుగు,తెలుగువారి తెరవేల్పు,తెలుగు ప్రజల నిజమైన ఆస్తి,తెలుగు భాషకు నిండుదనం ఎన్టీఆర్ అని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. అవగాహన సంస్థ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి ప్రముఖ నటుడు,ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో ఎన్టీఆర్ వీరాభిమాని,విశ్రాంత ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ వాచకం ఆహార్యం ఏదైనా తనకు తానే సాటి అనే విధంగా ఎన్టీఆర్ రాణించారన్నారు.ఎన్టీఆర్ అనే మూడక్షరాల నామధేయం తెలుగు నాలుకలకు తారకమంత్రమై భాసిల్లిందన్నారు.విశ్లేషకులు సీనియర్ అధ్యాపకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజకీక సినీరంగాల్లో మకుటం లేని మహారాజుగా రాణించి పేద ప్రజల పెన్నిధిగా, అన్నగా తెలుగు కీర్తి పతాకాన్ని విశ్వ వినువీధుల్లో సమున్నతంగా ఆవిష్కరించిన స్వర్గీయ ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించడంలో ఎందుకింత నిర్లక్ష్యం తాత్సారం జరుగుతుందో అర్ధంకావడం లేదన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఆర్.వెంకట రత్నం,జనార్ధనరావు,పీటర్,శాస్త్రి,తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

## ఏఎన్‌యు వద్ద ఎన్టీ రామారావుకు ఘన నివాళులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి 18,ప్రభాతవార్త :**




వర్సిటీ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శనివారం ఘన నివాళులర్పించారు.వికాస ఉద్యోగ సంఘం సమక్షంలో వర్సిటీ ముఖద్వారం వద్ద ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలుగు ప్రజల అభ్యున్నతికి, తెలుగు భాషకు పట్టం కట్టిన ఎన్టీరామారావు చేసిన సేవలను స్మరించుకున్నారు.పేదలకు సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగా,ఉద్యోగుల సంక్షేమాన్ని కోరిన ముఖ్యమంత్రిగా,తెలుగింటి ఆడపడుచుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఆయన పాలించిన తీరును ఈ సందర్భంగా కొనియాడారు.దేశ చరిత్రలో తెలుగుకు వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తిగా ఎన్టీఆర్ నిలిచిపోతారని పేర్కొన్నారు.సినీ నటుడిగా,నిర్మాతగా,దర్శకునిగా,రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఆయన చేసిన సేవలు మరపురానివని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంలో పాలకమండలి సభ్యులు ఆచార్య కె.సుమంత్ కుమార్,పిజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య ఎం.సుబ్బారావు,డిగ్రీ పరీక్షల ఆర్డినేటర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు,డాక్టర్ నంబూరు బాబు,డిప్యూటీ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వరరావు,సీఈ ఆలపాటి శివప్రసాదరావు,ఉద్యోగులు వై.రాధాకృష్ణ,వికాస ప్రధాన కార్యదర్శి జె.శ్రీనివాసరావు,ఉపాధ్యక్షుడు డి.విజయ్ ప్రకాష్,సంయుక్త కార్యదర్శి నేలపాటి నాగేశ్వరరావు,కోశాధికారి కె.యేషయ్య,నూతక్కి వేంకటేశ్వర్లు,టి.వెంకటేశ్వరరావు,ఎల్ఎస్ రాంబాబు,డాక్టర్ ఎం.వెంకటరమణ,ఎన్.తాతాయ్య,దినసరి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఎంవిఎస్ ప్రభాకర్,నాయకులు జె.రామకృష్ణ, ఎన్.సాంబయ్య, బి.రత్తయ్య,ఎస్.రమేష్‌బాబు,వి.రాజకుమార్ ఎస్.డిలేశ్వరరావు,కె.కనకరాజు,నంబూరు కోటేశ్వరరావు, తదితరులు ఎన్టీ రామారావుకు నివాళులర్పించారు.

## తెలుగుజాతి కీర్తి శిఖరం ఎన్టీఆర్: ఎమ్మెల్యే జూలకంటి

**రెంటచింతల, జనవరి 18 ప్రభాతవార్త:**



జాతి గర్వించదగ్గ వ్యక్తి దివంగత నేత నందమూరి తారక రామారావు అని, ఆయన సమాజానికి చేసిన సేవలు అజరామరం అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా రెంటచింతల మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానటుడిగా,ప్రజా నాయకుడిగా తన జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శక పురుషుడు ఎన్టీఆర్ అన్నారు. సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషి చేద్దామన్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్‌కుమార్, మామిడి రవి, తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.



**తుమ్మకోట గ్రామంలో...**

ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు తెదేపా సీనియర్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నెల్లూరు వెంకటరామారావు, పోట్ల సైదారావు, పోట్ల వెంకటేశ్వర్లు, మద్దినేని శ్రీను, మద్దినేని రాంబాబు, పఠాన్ సొసావలి, కర్రా ముత్తయ్య, పొట్టిపోగు జాను తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతికి మాజీ ఎమ్మెల్యే నివాళి

**మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త:**

వైకాపా కార్యకర్త మృతికి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శనివారం నివాళులర్పించారు. మాచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వేంపాటి జోజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. జోజమ్మ మృతి పార్టీకి తీరని లోటు అని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పట్టణ వైకాపా నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మరపురాని మహావ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్

**పిట్టలవానిపాలెం,జనవరి18,ప్రభాతవార్త:**



ప్రజలే దేవుళ్లు,సమాజమే దేవాలయంఅనే నినాదంతో తెలుగుదేశం పార్టీనిస్థాపించి,అభివృద్ధి సంక్షేమం కలయికతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయచరిత్రను మార్చేసిన గొప్ప మరుపురాని వ్యక్తి తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు అని మండల తెలుగుదేశం పార్గీ మహిళా అధ్యక్షురాలు గ్లోరియూనెట్ సొసాటి అన్నారు.పార్టీ వ్యవస్థానకులు,మాజి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వర్ధంతి సందర్భంగా శనివారంఆయన విగ్రహానికి పూలమాలలు,దుశ్శాలువాలతో ఎమ్మెల్యే వేగేశననరేంద్రవర్మ అదేశాల ప్రకారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలపార్టీ మహిళా అధ్యక్షురాలు గ్లోరియూనెట్‌సొపాటి మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎస్సీ,ఎస్టీ,బిసిలకు సంక్షేమ పథకాల అమలు,కిలో బియ్యం రెండు రూపాయల పథకం,వృద్ధాప్య పెన్షన్ కార్యకర్తలకు బీమా దీమా,భరోసా కల్పిస్తూ,అభివృద్ధి సంక్షేమంతో పాటుగా సాంకేతికతను ఉపయోగించి నవ్యాంధ్రప్రదేశ్‌ను ప్రపంచ మేధావులు చూసే విధంగా పదకాలను అమలుపునతన్న అపర మేధావి ఆర్థికవేత్త,సంపద సృష్టికర్త నిరంతరశ్రామికులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. బాపట్ల నియోజకవర్గంలో ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన అబివృద్ధికి బాటలు వేస్తూ,,కార్యకర్తలను అపదలో అదుకుంటూ మనలో ఒకరిగా ఉన్న గౌరవ శాసన సభ్యులు నరేంద్ర వర్మ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆఫ్జాల్,సీనియర్ నాయకులు వెంకటపతిరాజు,సాంబమూర్తిరాజు,మాజి ఎంపిపి నారాయణ,నరసరాజు,కిషోర్‌రెడ్డి, దీనబాబు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## కర్లపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛత దివాస్ కార్యక్రమం

**కర్లపాలెం,జనవరి18,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కర్లపాలెం లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛదివాస్ కార్యక్రమాన్ని నిర్వంహించారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఎంపిడివో శ్రీనివాసరావు,అధికారులు ప్రజాప్రతినిధులులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించి స్వచ్ఛఆంధ్ర,స్వచ్ఛతా దివాస్ పై అవగాహన కల్పించారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి వనజ,జడ్పీటీసి వేణుగోపాల్‌రెడ్డి,సర్పంచ్ లలితకుమారిలతో కలిసి బస్టాండ్‌ను శుభ్రపరిచారు.

## కర్లపాలెంలో ఎన్టీఆర్ వర్ధంతి దినోత్సవం

**కర్లపాలెం,జనవరి18,ప్రభాతవార్త:**



ఆంధ్ర రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్లపాలెం సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసినివాళులు అర్పించారు.ఐలాండ్ సెంటర్‌లో నందమూరి తారకరామారావు బసవతారకం దంపతుల విగ్రహాలకు మాజి ఎంపిటీసి గ్రామపార్టీ అధ్యక్షులు షేక్ బాజి,టిడిపి బాపట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆట్ల బాలాజిరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అన్న ఎన్టీఆర్ అశయాలను కొనసాగిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత లోకేష్ బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ రాజు అద్వర్యంలో ఆయన ఆశయాలను తప్పకుండా కొనసాగిస్తామన్నారు.

## పరిణితి లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవిస్తాయి

**బాపట్ల,జనవరి18,ప్రభాతవార్త:**



తల్లిదండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో జాగ్రత్త వహించాలని,పరిణితి లేనిదే వాహనాలు నడిపితే ప్రమాదాలు సంబవిస్తాయని జిల్లా ట్రాన్స్ పోర్ట్అధికారి టి.కె పరందామరెడ్డి తెలిపారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో రవాణా ,పోలీస్ శాఖలు సంయుక్తంగా వాహన తనీఖీలు నిర్వహించడంతో పాటు వాహనదారులకు రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీటు బెల్ట్ దరించడం వలన ఉపయోగాలు,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయ్యడం వలన మద్యపానం సేవించి వాహనాలు నడపడం వలన సంభవించే ప్రమాదాల గురించి వివరాంచారు.18 సంవత్సరాలు నిండి లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే పిల్లలకు వాహనాలు నడపడానికి అనుమతించాలన్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత బాదపడినా ప్రయోజనం లేదన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడవపద్దన్నారు. హెల్మెట్ ధరించకుండా తనీఖీలలో పట్టపడితే రూ.1000 రూపాయలు జరిమానాతో పాటు 3 నెలల పాటు లైసెన్స్ రద్దు చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్‌వాహన తనీఖీ అధికారులు డి రంగారావు,కె.ప్రసన్నకుమారి,పట్టణ సిఐ ఆర్ రాంబాబు,సహాయ మోటార్ వాహన తనీఖీ అధికారి అంకమ్మరావు,సురేష్,రవాణాశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదనానికి ప్రతిరూపం ఎన్టీఆర్: తెదేపా నేతలు

**కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త:**



తెదేపా వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు కారంపూడి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ప్రజా సంక్షేమ సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, మాజీ మండల అధ్యక్షులు చప్పిడి రాము, సీనియర్ నాయకుడు మునుగోటి సత్యం, జిల్లా అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్, బోల్నేడి శ్రీనివాసరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, ఎస్పీఆర్ కృష్ణ, కర్నా సైదారావు, బాణావత్ బాలునాయక్, నాగులనాయక్, తోట నరసింహారావు, కాటంరెడ్డి నాగలక్ష్మిరెడ్డి, తండా జానీబాషా, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను కలిసిన పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు

**కారంపూడి, జనవరి 18 ప్రభాతవార్త:**



పల్నాడు జిల్లా వైకాపా జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వైకాపా పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన కొమ్ము చంద్రశేఖర్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి కృతజ్ఞతలు తెలిపి, దుశ్శాలువాతో సత్కరించారు. శక్తివంచన లేకుండా పని చేస్తానని చంద్రశేఖర్ పేర్కొన్నారరు. కార్యక్రమంలో వైకాపా నాయకులు నెట్‌క్యాప్ మాజీ డైరెక్టర్ బూదల మరియమ్మ, వైకాపా ఎస్టీ సెల్ నాయకులు జాన్‌పాల్‌నాయక్, బీసీ నాయకులు బొంకూరి నాగేశ్వరరావు, చింతపల్లి అమరయ్య, కంభంపాటి విజయ్, నాగెండ్ల మరియదాసు, కాపు సంఘం నాయకులు కిల్లా కాశీ, బొగ్గవరపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉందంటూ పోలీసులకు ఫిర్యాదు

**మాచర్ల, జనవరి 18 ప్రభాతవార్త:**



ఆక్రమణలకు గురైన భూములను, వాటి కబ్జాదారుల గురించి సమాచారం సేకరించడంతో పట్టణానికి చెందిన విలేకరికి ప్రాణహాని తలపెట్టడానికి ప్రయత్నిస్తున్నారంటూ సదరు విలేకరి పట్టణ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటన శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే పట్టణానికి గాజుల వెంకట అనంత గణేష్ మహాన్యూస్‌లో పాత్రికేయునిగా పని చేస్తున్నాడు. ఉద్యోగ విధుల్లో భాగంగా గత ప్రభుత్వంలో ఆక్రమణలకు గురైన భూముల వివరాలు సేకరించేందుకు పశువేముల గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ విచారణలో 50 ఎకరాల భూములు ఆక్రమణకు గురయ్యాయని తేల్చారు. కొత్తూరు గ్రామానికి చెందిన దొడ్డా పెద్దిరాజు, కుటుంబ సభ్యుల పేర్ల మీద ఆ భూములు డీకే పట్టాలు పొందినట్లు పేర్కొన్నారు. ఈ వివరాలు సేకరించిన విలేకరిని అడ్డగించి చంపేస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా తనపై దాడి చేయడానికి వారు ప్రయత్నించగా తప్పించుకుని పారిపోయినట్లు విలేకరి తెలిపారు. దీనిపై పట్టణ పోలీసు స్టేషన్లో విలేకరి ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సంధ్యారాణి తెలిపారు.

19-1Pg5.qxd:19-1Pg5.qxd 01/01/01 6:52 AM Page 1



# తొలిరోజునే ట్రంప్ 10 ఉత్తర్వులు!

### రేపు ప్రమాణ స్వీకారానికి భారీగా ఏర్పాట్లు

### 'టైటిల్-42'తో అక్రమ వలసదారులను వెనక్కి పంపే చర్యలు



**వాషింగ్టన్, జనవరి 18:** ప్రమాణస్వీకారంచేసిన మొదటిరోజునే అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పది కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకంచేయాలనినిర్ణయించారు. గతంలో ఒబామా కేర్‌స్కీంనే టార్గెట్‌గా చేసుకున్న ట్రంప్ ఇపుడు మరికొన్ని కొత్త ఉత్తర్వులు జారీ చేసేందుకు నిర్ణయించుకున్నారు. వీటిలో ముఖ్యంగా వలసవిధానాలు కీలకంగా ఉన్నాయి అక్రమ వలసదారులను గుర్తించి సామూహిక అప్పగింత కార్యాచరణ ఉత్తర్వులపై సంతకం చేయనున్నారు. ఎలాంటి డాక్యుమెంట్లులేని వలసదారులకు ఈ స్కీం అమలవుతుంది. అమెరికా చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా సామూహికంగా వెనక్కి పంపించే ఏర్పాట్లు చేస్తామని, క్రిమినల్స్ అమెరికాలో ఉండ కూడదన్న లక్ష్యమే కీలకమని ట్రంప్ వ్యాఖ్యలు చేసారు. అదేవిధంగా అమెరికాలో జన్మించిన విదేశీయులకు జన్మతహా వచ్చే పౌరసత్వాన్ని కూడా రద్దుచేస్తామని ప్రకటించారు. అమెరికా రాజ్యాంగం 14వ సవరణ కింద ఎవరైనా సరే అమెరికాలో జన్మించినవారికి జన్మతహా పౌర సత్వం లభిస్తుంది. ఇపుడు ట్రంప్ చేస్తున్న చర్య లవల్ల న్యాయపరమైన చిక్కులు కూడా ఎదు రయ్యే ప్రమాదం ఉందని నిపుణుల అంచనా.

బైడెన్ పాలనలోని అన్ని విధివిధానాలను కూడా సమీక్షించి అవసరమైతే రద్దుచేస్తామని అందు కోసం తాను టైటిల్42ను వినియోగిస్తామని ఈచట్టంప్రకారం శరవేగంగా అక్రమ వలసదా రులను వెనక్కి పంపించేందుకు వీలుకలుగు తుందన్నారు. అలాగే ట్రంప్ ఓటమి సం దర్భంగా అమెరికా పార్లమెంట్ భవనం క్యాపిటల్ హిల్స్‌పై జరిగిన దాడి కేసులో నిందితులందరికీ క్షమాభిక్ష ప్రసాదిస్తామన్నారు. ఇప్పటికే ఆయన తన ఎన్నికల ప్రచారంలో పదేపదే ప్రస్తా వించారు. ఎన్నికయిన తర్వాత కూడా మరికొన్ని సార్లు చేసారు. జనవరి ఆరో తేదీ దాడుల్లో పాల్గొన్నవారికి క్షమాభిక్ష ప్రసాదించడం చట్టాలను అవమానించడమేనన్న విమర్శలు కూడా వచ్చాయి. తాను బాధ్యతలుచేపట్టిన వెం టనే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తనకు బాగా తెలుసుని, అలాగే పుతిన్‌కూడా తెలుసని అన్నారు. ఇద్దరితోను మంచి సంబంధాలున్నాయని, అదే విధంగావారు కూడా తనను గౌరవిస్తారన్నారు. వారు బైడెన్‌ను గౌరవించరని ట్రంప్ ఛలోక్తులువేసారు. ఇక మెక్సికో కెనడాలనుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై 25శాతం సుంకాలు వేస్తామని ప్రకటించారు. ఇలాంటి సుంకాలు అమెరికా ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తాయని చెపుతున్నారు. బైడెన్‌కు ఉన్న విద్యుత్ వాహనాల తప్పనిసరి విధానాన్ని రద్దుచేస్తామని అన్నారు. అమెరికాలో ఉన్న కార్లలో 2030 నాటికి 50శాతం కర్బన ఉద్గారాలు లేని కార్లుగా ఉండాలన్న లక్ష్యంతో బైడెన్ విద్యుత్ వాహనాలు తప్పనిసరిచేసారు. అలాగే అమెరికాలో చమురు డ్రిల్లింగ్‌ను కూడా పెంచుతామని, దేశంలో చమురు ఉత్పత్తి ఇంధన వ్యయాన్ని తగ్గిస్తుందని ట్రంప్ చెపుతున్నారు. మహిళల క్రీడల్లో ట్రాన్స్ జెండర్ క్రీడాకారులకు నిషేధం విధించాలని నిర్ణ యించారు. ట్రాన్స్‌జెండర్లను పురుషులుగానే గుర్తించాలని మహిళా క్రీడల్లో పాల్గొనడాన్ని నిషేదిస్తామని అన్నారు. మహిళా క్రీడలను పురుషులకు తాను బాధ్యతలు చేపట్టిన మొద టిరోజునుంచే నిషేధిస్తామన్నారు. అలాగే మెడిసిన్ అమెరికా ఆటో పరిశ్రమకు ప్రోత్సాహకాలి స్తామన్నారు. అమెరికా సైనికులకు జవస త్వాలు పెంపొందిస్తామని ట్రంప్ చెపుతున్నారు. తాను బాధ్యతలుచేపట్టిన మరుసటిరోజే వీటిపై సంతకంచేస్తానన్నారు.



## ఛత్తీస్‌గఢ్ దుర్గ్ రైల్వేస్టేషన్‌లో పట్టుబడిన సైఫ్ కేసు నిందితుడు

### దాడికేసులో ముంబయి పోలీసుల దర్యాప్తు ముమ్మరం

**ముంబయి, జనవరి 18:** బాలీవుడ్‌నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి దిగిన ఆగంతకుడిని పోలీ సులు గుర్తించారు. 31 ఏళ్ల ఆకాశ్‌కైలాశ్ కన్నో జియా అని పేరును సైతం వెల్లడించిన పోలీ సులు ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్‌రైల్వేస్టేషన్‌లో అదు పులోకి తీసుకున్నారు. రైల్వేరక్షక అధికారులు ముంబయి హౌరా జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్‌లో ఛత్తీ స్‌గఢ్ పారిపోయి వచ్చాడని తెలిపారు. రాత్రి రెండు గంటలసమయంలో దుర్గ్ రైల్వేస్టేషన్‌కు రైలు వచ్చిందని, జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ఉన్న నిందితుడు స్టేషన్‌లో దిగిన వెంటనే అదుపులోకి తీసుకున్నామని ఆతడిని ప్రస్తుతం ఇంటరాగేషన్‌చేస్తున్నట్లు తెలిపారు. ముంబయి పోలీసులు నిందితుడి ఫోటో, రైలు నంబరు, లొకేషన్ వంటివి ఆర్‌పిఎఫ్‌కు పంపించడంతో వెంటనే పట్టుకున్నట్లు తేలింది. ప్రస్తుతం ఆర్‌పిఎఫ్ కస్టడీలో నిందితుడు ఉన్నట్లు పోలీ సులు ప్రకటించారు. విడియో కాల్‌ద్వారా ఆగం తకునితో ముంబయి పోలీసులు మాట్లాడారు. మరుసటిరోజే ముంబయినుంచి ఒక పోలీస్ టీమ్ దుర్గ్‌కు వెళ్లింది. నిందితుడు కాదా అని నిర్దారించి అతని ముంబయికి తీసుకువస్తామన్నారు. టికెట్‌లేకుండా నిందితుడు ప్రయాణించినట్లు తేలింది. ముందు నాగ్‌పూర్‌కు వెళుతున్నట్లు చెప్పాడని, ఆ తర్వాత బిలాస్‌పూర్‌కు పోతానని చెప్పినట్లు ఆర్‌పిఎఫ్ తెలిపింది. ఒకసారి బాంద్రా రైల్వేస్టేషన్‌లోకనిపించాడని, మరోసారి దాదర్ రైల్వేస్టేషన్‌లో సిసిటివిలకు చిక్కిన నిందితుడు ముంబయినుంచి పరారయ్యేందుకు యత్నిం చినట్లు గుర్తించారు. దీనితో ఆగంతకుడిని ప్రశ్నిం చిన తర్వాత పోలీసులు ముంబయి పోలీస్‌కు అప్పగించేందుకు సిద్ధం చేసారు. అంతకు ముం దు వారిస్ అలీ సల్మాని అనే వడ్రంగిని అదుపు లోకి తీసుకున్నారు. ఆగంతకుడిని పోలిన ఈతడిని ప్రశ్నించిన పోలీసులు ఆతడు కాదని నిర్ధారించుకున్నారు.

## సైఫ్‌పై పదేపదే ఆగంతకుడు కత్తితో దాడిచేసాడు

### బాంద్రాపోలీసులకు కరీనాకపూర్ వాంగ్మూలం



**ముంబయి, జనవరి 18:** తన బాంద్రా నివాసం లోకి చొరబడిన ఆగంతకుడు తన భర్త సైఫ్ ఆలీఖాన్‌ను పదేపదే పొడిచాడని సైఫ్ భార్య బాలివుడ్‌నటి కరీనాకపూర్‌ఖాన్ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చారు. బాంద్రాపోలీసులు శని వారం కరీనా వాంగ్మూలాన్ని నమోదుచేసారు. ఆగంతకుడు కోపంతో ఊగిపోతూ కనిపించాడని, ఉద్రేకపూరితంగా ఉంటూ సైఫ్‌పై పదేపదే దాడి చేసాడని ముందు సైఫ్‌ను ఆసుపత్రికి తీసుకెళ్లే లక్ష్యంతో మరేమీ పట్టించుకోలేదని ఆమె పోలీ సులకు తెలిపింది. మొత్తం అందరూ వస్తున్నట్లు పసిగట్టిన ఆగంతకుడు స్పాట్‌నుంచి పారిపో యాడని, ఎలాంటి విలువైన వస్తువులు కూడా తనవెంట తీసుకెళ్లలేదని ఆమె చెప్పారు. సైఫ్ తన పిల్లలు తైమూర్, జహంగీర్‌లను రక్షిం చేం దుకు ఆగంతకుడిని ప్రతిఘటించారని, జేహ్‌కు సమీపిస్తాడన్న ముందస్తు అంచనాతోనే సైఫ్ ప్రతిఘటించడంతో పదేపదే పొడిచాడని కరీనా వెల్లడించింది. ఈసంఘటన తర్వాత తన సోదరి కరిష్మా ఇంటికివెళ్లానని, సైఫ్‌నువెంటనే ఆసు పత్రికితరలించి శస్త్రచికిత్స లుచేసినట్లు తెలిపారు.

# కేజ్రీవాల్ కాన్వాయ్‌పై రాళ్లదాడి..



**న్యూఢిల్లీ, జనవరి 18:** ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రయాణిస్తున్న కారుపై రాళ్లపడటంతో బిజెపి దాడులు చేయిస్తోందంటూ ఆప్ కేడర్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసింది. నగరంలో వచ్చే నెలలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌ను అడ్డుకోలేక బిజెపి ఈ విధంగా కుట్రలుచేస్తోందని ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. బిజెపికి చెందిన పర్వేశ్ వర్మ న్యూఢిల్లీ నియోజకవర్గంలో కేజ్రీవాల్‌పై పోటీలో ఉన్న సంగతి తెలిసిందే. బిజెపి కార్యకర్త ఒకరు మాజీ సీఎం కారును ఢీకొట్టారన్న ఆరోపణలు కూడా వెలువడ్డాయి. ఓటమి భయం బిజెపిని పట్టుకుని పీడిస్తోందని అందుకే తమ అధినేతపై ఇలా దాడులు చేస్తోందంటూ ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడయిన పర్వేశ్‌వర్మ మద్దతుదారులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని, ప్రచారంనుంచి తమ నాయకుడిని తప్పించే లక్ష్యంతోనే ఈ కుట్రలు చేస్తున్నారని, ఢిల్లీప్రజలు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. బిజెపి అభ్యర్థి గూండాలే ఈపనులకు పాల్పడ్డారని ఆరోపించారు. కేజ్రీవాల్ కారుపై దాడి జరిగిన ఘటనను మాజీ డిప్యూటి సిఎం మనిశ్‌సిసోడియా తీవ్రంగా ఖండించారు. కేజ్రీవాల్‌చేసిన కృషికి ధీటుగా పోటీచేసే ధైర్యం లేకనే ఈ చర్యలకు పాల్ప డుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో ఓటర్లు సరైన గుణపాఠం చెపుతారన్నారు. ఒక నల్లటి ఎస్‌యువి కారుకు ఓపక్క సెక్యూరిటీ ఉంటే మరోవైపు కొందరు నిరసనకారులు వెంటపడుతున్నట్లు విడియోలు వైరల్ అయ్యాయి. ఒక పెద్దరాయి కారు రూఫ్‌ను తాకడం కూడా కనిపించింది. అయితే బిజెపి అభ్యర్థి పర్వేష్ వర్మ కేజ్రీవాల్ తెంపరితనంతో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కారు దూసు కుని పోవడంతో మా బిజెపి కార్యకర్త కాలు దెబ్బతిన్నదని ఆతని ఆరోగ్యం క్షీణిస్తోందని చికిత్స పొందుతునన లేడీ హార్డింగ్ వైద్యకళాశాల ఆసుపత్రికి ఇపుడు వెళుతున్నానని, కేజ్రీవాల్ చర్యలు సిగ్గుచేటని వర్మ ప్రత్యారోపణలుచేసారు. అంతకుముందురోజే అరవింద్ కేజ్రీవాల్‌పై ఖలిస్తానీ సానుకూల వాదులు దాడులకు కుట్రలు చేస్తున్నారని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ హెచ్చరికలపై కేజ్రీవాల్ స్పందిస్తూ ఆదేవుడే తనను కాపాడతాడని అన్నారు. దేవుడు శాసిం చినంతకాలం తాను జీవించే ఉంటానన్నారు.



## ఒలింపిక్ బంగారు పతకం వేలంలో రూ.4.72 కోట్లు!

**వాషింగ్టన్, జనవరి 18:** అమెరికా గడ్డపై తొలి సారిగా సెయింట్ లూయి నగరంలో 1904లో జరిగిన ఒలింపిక్స్ క్రీడల బంగారుపతకం తాజా వేలంలో రూ.4.72 కోట్లు పలికినట్లు సంబం ధిత కంపెనీ వెల్లడించింది. ఈ పతకానికి ఓ వైపున ఒలింపియాడ్, 1904 అనే అక్షరాలతో పాటు విజేతగా నిలిచిన అథ్లెట్ పూలదండ పట్టుకొన్న బొమ్మ ఉంది. మరోవైపు పురాతన గ్రీకు పురాణాల్లోని విజయదేవత నైక్‌తో పాటు దేవతల రాజు అయిన జ్యూస్ బొమ్మను చిత్రిం చారు. 110 మీటర్ల హార్డిల్స్ పోటీల విజేత అయిన అమెరికన్ క్రీడాకారుడు ఫ్రెడ్ షుల్‌కు ఈ స్వర్ణపతకాన్ని ప్రదానం చేశారు. దీంతో పాటు ఇచ్చిన రిబ్బను, లెదర్ బాక్సు కూడా అలాగే ఉన్నాయి. వీటితోపాటు మరికొన్ని స్మారక వస్తువులను వేలం వేశారు. సెయింట్ లూయి ఒలింపిక్స్‌లోనే విజేతలకు తొలిసారిగా అచ్చమైన బంగారు పతకాలు ఇచ్చారు. నాటి క్రీడల్లో మొతనతం 96 బంగారు పతకాల్లో 78 మెడల్స్ అమెరికన్లే గెలుచుకున్నారు. 1932 లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్, 1964 టోక్యో, 1998 నగానో, 2012 లండన్ ఒలింపిక్స్‌లలో గెలిచిన స్వర్ణరజత పతకానికి వేలంలో రూ.4.2 కోట్లు ధర పలికింది.

## ఫ్యాన్‌కు ఉరివేసుకుని మరో విద్యార్థి ఆత్మహత్య

### నాలుగురోజుల్లో జెఇఇ పరీక్ష

**జైపూర్, జనవరి 18:** జెఇఇ పరీక్షలకు శిక్షణ పొందుతున్న రాజస్థాన్‌లోని బుండి ప్రాంత విద్యార్థి ఒకరు ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ధృవీకరించారు. జవహర్‌నగర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలోని కోటా ప్రాంతంలో తన తాత ఇంట్లోనే ఈ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మరోవైపు జెఇఇ పరీక్షలకు కేవలం నాలుగు రోజులే ఉంది. మృతుడిని మనన్‌శర్మగా గుర్తిం చారు. 12వ తరగతి చదువుతూనే జెఇకి శిక్షణ కోసం కోటకు వచ్చి తన తాతగారింట్లో ఉంటు న్నాడు. ఉదయంపూట మనన్‌కు ఫోన్‌చేస్తే స్పం దించలేదని, ఆ తర్వాత ఆతడి సోదరుడు పక్కనే గదిలో నిద్రిస్తుండగా ఆతడికి ఫోన్‌చేసారు. ఆతడు లేచి మనన్ ఉంటున్న గదిలోకి వెళ్లి చూడగా ఇంట్లో ఉరివేసుకుని వేలాడుతున్న మనన్‌ను చూసినట్లు పోలీసులు తెలిపారు. ఎఎస్‌ఐ జవహర్‌సింగ్ మాట్లాడుతూ 17 ఏళ్ల ఇంటర్‌విద్యార్థి బుండిజిల్లాలోని ఇందర్ ఘర్ ప్రాంతానికి చెందినవాడన్నారు. మనన్ కుటుం బం ఆతడికి పోస్టుమార్టం చేయడానికి నిరా కరించారు. అయితే ఆతని మేనమామ మహా వీర్‌జైన్ మాత్రం తల్లితండ్రుల అంగీకారంతో కళ్లను దానం చేసారు. మూడేళ్లనుంచి కోటలోనే చదువుతున్నాడని, అత్యంత తెలివైన వాడని మేనమామ జైన్ చెప్పారు. తల్లితండ్రులకు మనన్ ఒక్కడే కుమారుడని, మనన్ తండ్రి మనిష్‌జైన్ వ్యాపారి అని పోలీసులు తెలిపారు. మనన్ ఆత్మహత్యకు గలకారణాలు మాత్రం తెలి యరాలేదు. ఈనెలలోనే రాజస్థాన్‌లోని కోటకు సంబంధించినంతవరకూ నాలుగో ఆత్మహత్యగా పోలీసులు చెపుతున్నారు. ఈనెల 8వతేదీ విజ్ఞాన్‌నగర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలో 19ఏళ్ల అభిషేక్‌లోధా మధ్యప్రదేశ్‌లోని గుణనుంచి వచ్చి కోచింగ్‌కు వెళుతున్నాడు. ఫ్యాన్‌కు ఉరివేసుకని చనిపోయాడు. ఈనెల ఏడో తేదీ నీరజ్‌జాట్ అనే విద్యార్థి హర్యానాలోని మహేందర్‌ఘర్ నుంచి వచ్చి చదువుకుంటున్నాడు. ఆతడు కూడా హాస్టల్‌రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకని చనిపో యాడు. రెండేళ్లుగా ఆతడు కోటలోనే ఉంటూ చదువుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

## తాము మళ్లీ అధికారంలోకి వస్తే అద్దె ఇళ్లలో ఉండేవారికి ఉచిత విద్యుత్, నీరు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, జనవరి 18:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికార ఆమ్ ఆద్మీ ఢిల్లీ ప్రజలకు వరుస సంక్షేమ పథకాలను ప్రకటి స్తోంది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ తాజాగా మరో హామీని ప్రకటించారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే దేశ రాజధానిలోని అద్దె ఇళ్లల్లో నివసించే వారికి ఉచిత విద్యుత్, నీరు అందిస్తామని పేర్కొన్నారు. పూర్వాంచల్‌కు చెందిన అనేక మంది కౌలు దారులకు సైతం ఉచిత విద్యుత్, నీటి సౌక ర్యాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తాము ఉచిత పాఠశాలలు, ఆసుపత్రుల నుంచి ప్రయో జనం పొందుతున్నామని, కానీ ఉచిత విద్యుత్, నీరు వంటి పథకాలకు దూరంగా ఉంటున్నామని అద్దె ఇళ్లల్లో నివసించేవారు పేర్కొంటున్నారని కేజ్రీవాల్ అన్నారు. అందుకే వారి సమస్యను పరిష్కరించి వారికి ప్రయోజనం కలిగించేలా చర్యలు తీసుకోవడానికి తమ పార్టీ కృషి చేస్తోం దని తెలిపారు. ఉచితాలకు దూరంగా ఉండే బిజెపి సైతం సంకల్ప పత్రా పార్ట్ 1 పేరుతో విడుదల చేసిన పార్టీ మేనిఫెస్టో గర్భిణులకు రూ.21వేల ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు సబ్సిడీపై రూ.500లకే ఎల్పీజి సిలిండర్లు, మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థికసాయం వంటి హామీలను ప్రకటించింది. నేడు ఢిల్లీలో విలేకరులతో జరిగిన సమావేశంలో అన్‌బ్రేకబుల్ అనే డాక్యుమెంటరీని ఆప్ ప్రదర్శించడంపై వివా దం చెలరేగింది. ఈ డాక్యుమెంటరీ ప్రదర్శిం చడానికి ఆప్ నేతలు తమ అనుమతి తీసుకో లేదని పేర్కొంటూ పోలీసులు ప్రసారాన్ని నిలిపి వేశారు. దీనిపై కేజ్రీవాల్ స్పందిస్తూ ఎన్నికలను ఉద్దేశించి ఈ డాక్యుమెంటరీ ప్రసారం చేయ లేదని స్క్రీనింగ్ ప్రదేశంలో ఎన్నికల జెండా, ప్రచారం వంటివేమీ నిర్వహించలేద న్నారు. బిజెపి చేస్తున్న రాజ్యాంగ విరుద్ధమైన, చట్ట వ్యతిరేక చర్యలను బహిర్గతం చేస్తున్నామనే భయంతో ఆ పార్టీ ఈ విధమైన చర్యలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు.

## అమెరికన్లకు 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' అనివార్యం

### కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ



**ఒట్టావా, జనవరి 18:** భరించలేని స్థాయిలో టారి ఫ్‌లు విధిస్తానని అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదరిస్తున్న నేపథ్యంలో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందించారు. ట్రంప్ సుంకాలు పెంచితే అమెరికన్లకు కూడా 'ట్రంప్ సుంకాలు, పన్నుల దెబ్బ' తప్పదంటూ హెచ్చరించారు. ఈ మేరకు విలేకరుల సమా వేశంలో ఆమె వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడాల మధ్య దశాబ్దాల కాలంలో ఇదే అతిపెద్ద వాణిజ్య యుద్ధమని మెలానీ పేర్కొన్నారు. ఏ వాణిజ్యంలోనైనా కఠినమైన ప్రతిస్పందన తప్పకుండా ఉంటుందని ఆమె ప్రతిజ్ఞ చేశారు. ట్రంప్ తన హెచ్చరికలు అమలుచేస్తే ఎదుర్కొనేందుకు కెనడా సిద్ధంగా ఉందన్నారు. ఆ చర్య తమ వినియోగదారులు, కెనడా ఉద్యోగులపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. వలసలు, డ్రగ్స్ అక్రమరవాణాను సరిహద్దుల్లోనే కట్టడి చేయలేకపోతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు చురకలంటించారు. ట్రంప్ హెచ్చరికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కెనడా ఇప్పటికే స్పష్టం చేసింది. మరోవైపు ట్రూడో తన ప్రధాని పదవితోపాటు లిబరల్ పార్టీ నాయకత్వం బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఇటీవల ప్రకటించారు. తన వారసుడిని పార్టీ ఎంపిక చేసే వరకు ప్రధాని పదవిలో కొనసాగుతానని స్పష్టీకరించారు.

# ఆర్జీకర్ కేసులో సంజయ్‌రాయ్ దోషి

### మీకు శిక్ష పడాల్సిందే: న్యాయమూర్తి

### సోమవారం శిక్షలు నిర్ధారిస్తాం

### కన్నీటిపర్యంతం అయిన బాధితురాలి తండ్రి



**కోల్‌కత్తా, జనవరి 18:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యురాలి హత్యాచారంకేసులో తీర్పు వెలువడింది. కేసులో మొత్తం 160 పేజీలతో కూడిన తీర్పుకాపీని కూడా న్యాయమూర్తి రూపొందించారు. జడ్జి తీర్పు చదువుతుంటే దోషి సంజయ్ మరోవైపు బాధితురాలి తండ్రి,బంధువుల కన్నీటి రోద నలతో కోర్టుహాలు మారుమోగింది. నిందితుడు సివిక్ పోలీస్ వలంటీర్ సంజయ్‌రాయ్‌ను దోషిగా న్యాయమూర్తి నిర్ధారించారు. ఆయన సీటులో ఆసీనులవుతూనే సంజయ్‌వైపు చూసి మీకు శిక్ష పడాల్సిందేనని వ్యాఖ్యలుచేసారు. అయితే తాను ఈపనిచేయలేదని, ఈ కేసులో నన్ను ఇరికించారని, తప్పుచేసినవాళ్లను ఎం దుకు వదిలేస్తున్నారని, ఏతప్పుచేయని నన్ను ఎందుకు శిక్షిస్తున్నారని గట్టిగా రోదించాడు. ఆ సమయంలోనే జడ్జి అనిర్‌బన్ దాస్ జోక్యం చేసుకుని నువ్వేమైనా మాట్లాడదలుచుకుంటే సోమ వారం శిక్ష ఖరారుచేసే సమయంలో అవకాశం ఇస్తామని అన్నారు. దీనితోసంజయ్ మౌనం వహించాడు. కోల్‌కత్తాలోని రాధా గోవింద్‌కర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో గత ఏడాది ఆగస్టు ఏడోతేదీ ఒక పిజి వైద్య విద్యార్థిని అర్థనగ్నంగా విగతజీవిగా కనిపిం చింది. వైద్యసిబ్బంది దేశవ్యాప్తనిరసనలకు దారితీసింది. మూడురోజుల తర్వాత సంజయ్ రాయ్ అనే సివిక్ పోలీస్ వాలంటీర్‌ను పోలీ సులు అరెస్టుచేసారు.తర్వాత ఈకేసు సిబిఐకి బదలాయించడంతో సిబిఐ సంజయ్‌రాయ్ మా త్రమే దోషి అని తేల్చి అభియోగపత్రాన్ని దాఖ లుచేసింది. అయితే సాక్ష్యాలు తారుమారు చేసేం దుకు ప్రయత్నించారన్న అభియోగాలు కళా శాలప్రిన్సిపల్ సందీప్‌ఘోష్, కళాశాల ఆవ రణ లోని తాలా పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ అభి జిత్ మోండల్‌ను కూడా సిబిఐ అరెస్టు చేసింది. అయితేవారికి తర్వాత న్యాయస్థానంలో బెయిల్ లభించింది. బిఎన్‌ఎస్ సెక్షన్ 64,66,103(1) కింద అత్యాచారం హత్య నేరాలకింద సంజయ్ రాయ్‌ను దోషిగా ప్రకటించింది.దీనితో మరణశిక్ష లేదా జీవితఖైదుకానీ పడే అవకాశాలున్నాయి.

## మోహన్ భగవత్ వ్యాఖ్యలను ఖండించిన రాహుల్ గాంధీ



**పాట్నా, జనవరి 18:** దేశ స్వాతంత్ర్యం విష యంలో ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహు ల్‌గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బీహార్ రాజధాని పాట్నాలో జరిగిన సంవిధాన్ సురక్ష సమ్మేళన్ కార్య క్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తు న్నాయి. మైనారిటీ, దళితులు రాజకీయా ల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, వారికి ఎలాంటి అధికారాలు ఉండటం లేదు. ఆర్‌ఎస్ ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపు తున్నాయి. దేశ సంపద కొందరు పారి శ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లా డుతుంది అని రాహుల్ పేర్కొన్నారు. దేశవ్యా ప్తంగా కులగణన ఖచ్చితంగా అవసరమని, ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని రాహుల్ అన్నారు. కాగా ఇటీవల ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మో హన్ భగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్టాపన రోజునే భారత్ నిజమైన స్వాతం త్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని, అయితే రామ మందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించ డానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను మేలు కొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని, రామమందిర ప్రతిష్టా పన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటు చేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మోహన్ భగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమ ర్శించారు.

## ఒహాయో నుంచి గవర్నర్ రేసులో వివేక్ రామస్వామి!



**వాషింగ్టన్, జనవరి 18:** భారతీయ అమెరికన్ వ్యాపారవేత్త వివేక్ రామస్వామి తన సొంత రాష్ట్రం ఒహాయో నుంచి గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేస్తారని అమెరికాకు చెందిన పలు వార్తా సం స్థలు వెల్లడిస్తున్నాయి. ఈ పోటీ గురించి రామ స్వామి త్వరలో ప్రకటన విడుదల చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం డొనాల్డ్ ట్రంప్ రూపొందించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డిఒజిఇ)కు వివేక్, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్ సంయుక్త సారథులుగా వ్యవహరిస్తున్న విషయం తెలి సిందే. వృథా ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా డోజ్ పని చేస్తోంది. అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకొనే 2026 జూలై 4వ తేదీలోపు డోజ్ లక్ష్యాన్ని పూర్తి చేసి, గవర్నర్ ఎన్నికల్లో పోటీ చేయడానికి వివేక్ సమా యత్తమవుతున్నట్లు సమాచారం. ఒహైయో గవర్నర్ ఎన్నికలు నవంబరు 2026లో జర గనున్నాయి. ఇటీవల జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా అవ కాశం కోసం రామస్వామి తీవ్రంగా ప్రయత్నించి విఫలమయ్యారు.తర్వాత రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం తీవ్రంగా శ్రమించారు. 38 యేళ్ల ఈ బయోటెక్ పారిశ్రా మికవేత్త నిస్సంకోచంగా మాట్లాడతారనే పేరుంది. ట్రంప్ తరఫున ఇంటర్వ్యూల్లో వాదనలు వినిపించారు. రామస్వామి పనితీరును గమనించి డొనాల్డ్.. పెన్సిల్వేనియాలో జరిగిన సభలో ఆయనను తన కార్యవర్గంలోకి తీసు కొంటానని ప్రకటించారు. మొదట ఆయనకు విదేశాంగశాఖ బాధ్యతలు అప్పగించనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ట్రంప్ ప్రచార బృం దంలో కీలక భూమిక వహించిన మార్కో రూబి యోకు ఆశాఖ దక్కే అవకాశం ఉన్నట్లు సంబం ధిత వర్గాలు వెల్లడించాయి.

వివేక్ రామస్వామి ఒహాయోలో 1985 ఆగస్టు 9న జన్మించారు. ఆయన వయస్సు 37 సం వత్సరాలు. కేరళకు చెందిన ఆయన తల్లిదం డ్రులు అమెరికాకు వలస వచ్చారు. ఆయన సోషల్ మీడియాలో తనను తాను క్యాపిటలిస్ట్, సిటిజెన్‌గా అభివర్ణించుకుంటారు. హార్వర్డ్ నుంచి బయోలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశా రు. యేల్ లా స్కూల్‌లో ఉన్నతవిద్యను పూర్తి చేశారు. విద్యాభ్యాసం తర్వాత సొంతంగా బయోటెక్ సంస్థ(రాయివంట్ సైన్సెస్)ను స్థాపించారు.

# మృత్యువు నుంచి త్రుటిలో తప్పించుకున్నాం

### బంగ్లాదేశ్ మాజీ పిఎం షేక్ హసీనా



**ఢాకా, జనవరి 18:** అనూహ్యంగా పదవిని కోల్పో యిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో షేక్ హసీనా కీలక విష యాలు వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పుడు తనపై జరిగిన హత్యాయత్నాల గురించి ఆమె తెలిపారు. గతేడాది ఆగస్టులో అవామీ లీగ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మంగా మారడంతో దాదాపు 600 మందికిపైగా మరణించారు. దాంతో ప్రధానిగా ఉన్న షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే తనపై హత్యాయత్నం జరిగిందని హసీనా పేర్కొన్నారు. ఆ సమ యంలో తాను, తన సోదరి రెహానా 20-25 నిమిషాల వ్యవధిలో చావు నుంచి తప్పిం చుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత భారత్‌కు చేరుకున్నామన్నారు. అవామీ లీగ్ పార్టీ ఫేస్‌బుక్ ఖాతాలో ఆడియో సందేశంలో ఆమె ఈ మేరకు వ్యాఖ్యానించారు.

గతంలోనూ పలుసార్లు తనపై జరిగిన హత్యా యత్నాల గురించి హసీనా వెల్లడించారు. '2000 యేడాదిలో కోటలీపర బాంబు దాడి నుంచి బయటపడ్డాను. 2004 ఆగస్టులోనూ ప్రాణాపాయస్థితిలోంచి బయటపడ్డా. మరోసారి 2024 ఆగస్టు 5న చావు నుంచి తప్పించు కోగలిగాను. లేకపోతే ఈపాటికే ప్రాణాలు కోల్పోయిఉండేదాన్ని'అని హసీనా పేర్కొ న్నారు. 'నేను ప్రాణాలతో ఉన్నప్పటికీ.. నా దేశంలో, నా ఇంట్లో ఉండే అవకాశం లేకుండా పోయింది' అంటూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

2000 యేడాదిలో గోపాల్‌గంజ్ జిల్లాలోని కోటలీపరలో ఎన్నికల ర్యాలీకి వెళ్లిన హసీనాపై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. 'హర్కతుల్ జీహాద్ బంగ్లాదేశ్'కు చెందిన ఉగ్రవాదులు బాం బులు పెట్టి ఆమెను హతమార్చాలని చూశారు. పక్కా సమాచారంతో బాంబు నిర్వీర్య బృందాలు వాటిని తొలగించడంతో దాడి నుంచి హసీనా బయటపడ్డారు. 2004 ఆగస్టులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీలో దాడి జరిగింది. ఇందులో 24 మంది మృతి చెందగా, 500 మంది గాయ పడ్డారు. ఈదాడిలో హసీనాకు సైతం గాయాల య్యాయి.

పదహారేళ్లుగా కొనసాగుతున్న షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమం కారణంగా పడిపోయింది. దీంతో పదవీచ్యుతు రాలైన ఆమె స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి ఓ రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. ఆ తర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులు నమోద య్యాయి. అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ గత డిసెంబరులో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఒక దౌత్య సందేశం పంపింది. అయితే, 'ఈ వ్యవ హారంపై తాము వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు' అని భారత విదేశీ వ్యవహారాలశాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అప్పట్లో ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆమె పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం రద్దు చేసింది.

19-01pg6exHMNWJQE.qxd:19-01pg6exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1



# ప్రైవేటు భాగస్వామ్యంతో రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి

## - పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్



**సూళ్లూరుపేట, జనవరి 18 ప్రభాతవార్త** రాష్ట్రంలో ప్రైవేటు భాగస్వామ్యంతో టూరిజాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం ఆయన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తదితరుల సూచనల మేరకు రాష్ట్రంలో టూరిజంను అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ప్రైవేటు భాగస్వామ్యం తీసుకోవాలని నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముగ్గురు మంత్రులతో కేబినెట్ కమిటీని వేయడం జరిగిందని తెలిపారు. టూరిజంతోనే రాష్ట్రం ప్రగతిపథంలో నడుస్తుందన్నది సీఎం అభిమతమని దుర్గేష్ చెప్పారు. పర్యావరణంతో పాటు మానవుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకొని పులికాట్ తీరప్రాంతంలో ఉన్న మత్స్యకారులకు ఉపయోగపడేలా వన్య ప్రాణి విభాగంలోని కొన్ని నిబంధనలు సులభతరం చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఒక రాజకీయ నిర్ణయం అవసరమని, ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపడుతుందని తెలిపారు. పులికాట్ పరిధిలోని బివిపాలెం రిసార్ట్ వద్ద కొన్ని శిథిలావస్థలో ఉన్నాయని, తడ, దొరవారిసత్రంలోని పున్నమి రెస్టారెంట్లు కొంత దెబ్బతిని ఉండటాన్ని తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వీటన్నింటిని ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తామని చెప్పారు. రాష్ట్రంలో టూరిజంను పరిశ్రమలా గుర్తించామని, దీనిద్వారా ఆదాయ వనరులు ఎక్కువగా ఉంటాయని దుర్గేష్ తెలిపారు. ఇప్పటికే పారిశ్రామికవేత్తలతో విజయవాడ, వైజాగ్‌లలో చర్చలు జరిపామన్నారు. విశాఖ ఉత్సవం, తిరుపతి, కాకినాడ ప్రాంతాల్లో ఫ్లెమింగో ఫెస్టివల్ తరహాలో ఉత్సవాలు నిర్వహించి పర్యాటకరంగ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. నేలపట్టు, పులికాట్, బివిపాలెం, ఇతర ప్రాంతాలను కలుపుకొని టూరిజం హబ్‌గా చేసుకొని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి విభాగం వారు రూపొందించిన పులికాట్, నేలపట్టు పక్షుల అట్లాస్, బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు విద్యార్థులు ఫ్లెమింగో నృత్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి పరసా రత్నం తదితరులు పులికాట్ విశిష్టతను గురించి ప్రసంగించారు.

# కన్నుల పండువగా హరిహరుని ఆలయ కుంభాభిషేకం

## రూ.40లక్షలతో కొత్త ఆలయం - మహా శివరాత్రికి ముస్తాబు



**శ్రీకాళహస్తి,జనవరి 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణ జరుపుకున్న ఆలయాల కుంబాభిషేకం సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఇఒ టి.బాపిరెడ్డి శనివారం తెలిపారు. రూ.40లక్షలతో శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని రాజీవ్‌నగర్ వద్ద ఉన్న కైలాసగిరి పనస కోనలో వెలసిన అన్నపూర్ణేశ్వరి సమేత హర హరుని ఆలయం కుంబాభిషేకం సంబరాలు ప్రారంభమయ్యాయన్నారు. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం శైవాలయాలకు నిలయంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి చుట్టూ ఉన్న పురాతన ఆలయాలకు మహర్దశ కల్పించబడుతుందన్నారు. పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరుకున్న ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కొత్తగా రూపొందిస్తున్నట్లు వివరించారు. ఈ నేపధ్యంలో పర్యటక కేంద్రంగా ఉన్న హరహర తీర్థంలో వెలసిన స్వామి అమ్మవార్ల ఆలయాలను కొత్తగా నిర్మించామన్నారు. జలపాతాలు కొండ కోనల్లో వెలసిన స్వామి అమ్మవార్లకు నిర్మించిన కొత్త ఆలయాల కుంబాభిషేకం కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. శ్రీకాళహస్తిలో దర్శనీయ స్థానాల్లో పనస కోన ఓ దివ్యానుభూతికి అందిస్తుం దన్నారు. ఇక్కడ చక్కగా పరమేశ్వరునితో పాటు యోగ చేసుకోవటానికి ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. రాజీవ్‌నగర్, కైలాసగిరి కాలనీ, రామచం ద్రాపురం, చుట్టుపక్కల గ్రామాల వారికి ఓ అందమైన భక్తిభావంతో కూడిన శివాలయం వచ్చిందన్నారు. కాగా రూ.25లక్షలతో కుమారస్వామి కొండ దిగువ భాగాన వినాయకునికి కొత్త మండపంను నిర్మించామని, బిక్షాల గాలిగోపురం పక్కన ఎంతో కాలంగా పూర్తి కాని రూ.1.25కోట్లతోనిర్మించిన వాహనాల మండపం పనులు పూర్తి చేసామని వాటి కుంబాభిషేకం ఈ నెల 20న నిర్వహించనున్నట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అనుబంధంగా నూతనంగా నిర్మించిన హరహరుని ఆలయం కుంభాభిషేకం కార్యక్రమాలను అంకుర్పారణతో శ్రీకారం చుట్టారు. ఆలయంలో అభిషేక దీక్షా గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఆలయంలోని గర్భాలయం ఎదురుగా హోమాలను ఏర్పాటు చేసారు. ఆలయ పొరోహితులు వేదపండితుడు అర్ధగిరి స్వామి మంత్రాలను పఠిస్తుండగా స్వామినాధన్ పూజలు నిర్వహించారు. మూడు రోజుల పూజలకు కలశ స్థాపన గావించారు.ఆలయ ఎఇఒ లోకేష్‌రెడ్డి హాజరై అర్చకులకు కొత్త బట్టలను అందించారు. ప్రధానార్చకులు సంబంధం గురుకుల్,ఉప ప్రధానార్చక దక్షిణామూర్తి, సుబ్రమణ్యం శర్మ తదితరులు హాజరయ్యారు.

# రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు, అజ్ఞాతంలోకి డాక్టర్ పద్మావతి!



**విజయవాడ,జనవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘు రామరాజు ఎంపీగా ఉన్న సమయంలో కస్టోడియల్ టార్చర్ కేసులో గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ అధికారి డాక్టర్ పద్మావతి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు సమాచారం.ఆమెని అరెస్ట్ చేసేందుకు విచారణ అధికారి, జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీసు బృందాలు రంగంలోకి దిగాయి. అయితే, ఆమె పోలీసుల కల్లుగప్పి విచారణకు హాజరు కాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పద్మావతి ఆచూకీని గుర్తించి అరెస్ట్ చేసేందుకు నాలుగు పోలీసు బృందాలు రంగంలోకిదిగి గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఇప్పటికే విచారణకు హాజరుకావాలని నాలుగు సార్లు ఆమె ఇంటికివెళ్లి పోలీసులు నోటీసులు అందించిన విషయం తెలిసిందే. అయినా పోలీసు విచారణకు పద్మావతి హాజరుకాలేదు.పద్మావతి అజ్ఞాతంలోకి వెళ్లడంతో ఆమె నివాసానికి పోలీసులు నోటీసులు అంటించారు. ఇటీవల ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ పద్మావతి హైకోర్టును ఆశ్రయించగా.. ఈనెల 10న పిటిషన్ ను కోర్టు తిరస్కరించింది. దీంతో ఆమె విదేశాలకు వెళ్లకుండా పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. రఘు రామరాజు కస్టోడియల్ సమయంలో ఆయనపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారనే అభియోగంలో శరీరంపై ఎటువంటి గాయాలు లేవని డాక్టర్ పద్మావతి తప్పుడు నివేదిక ఇచ్చారని ఆభియోగాలున్నాయి.రఘు రామరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఇప్పటికే సీఐడీ విభాగపు మాజీ ఏఎస్పీ విజయ్ పాల్, కొడాలి నాని మంత్రిగా ఉన్న సమయంలో ఆయన అనుచరుడిగా కొనసాగిన తులసి బాబు అరెస్ట్ అయ్యారు. వారిద్దరూ రిమాండ్ లో ఉన్నారు. తులసిబాబు బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నాడు.

# తెలంగాణలో టిడిపిని పునర్నిర్మిస్తాం

## ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై ఎపి మంత్రి నారా లోకేశ్ అసహనం

## తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్: నందమూరి బాలకృష్ణ



శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న నందమూరి బాలకృష్ణ, ఎపి మంత్రి నారా లోకేష్, ఎపి సిఎం సతీమణి నారా భువనేశ్వరి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** తెలుగుదేశం వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శనివారం ఎపి విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించి తర్వాత మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనే డిమాండ్ ఉందన్నారు. అందుకోసం ఎపి సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారని చెప్పారు. ఈనెలాఖరు నుంచి రాజధాని అమరావతి పనులు ఊపందుకుంటాయన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీని పునర్నిర్మాణం చేస్తామని ఉద్ఘాటించారు. రెండు రాష్ట్రాల సీనియర్ నేతల సూచనలతో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. ఎన్టీఆర్ కేవలం మూడు అక్షరాలు కాదు.. అదొక ప్రభంజనమని అన్నారు. రాజకీయాల్లో కూడా ఎన్టీఆర్ ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశారు. రూ.2లకే కిలో బియ్యం అందించారని తెలిపారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. ఏదైనా తప్పు జరిగితే.. దానిని సరిదిద్దడానికి పార్టీలో పెద్దలు ఉన్నారని అన్నారు. తన చిన్నతనంలో తాతయ్య ఆబిడ్స్‌లో ఉండేవారని గుర్తుచేసుకున్నారు. మనుమళ్లు, మనమరాళ్లను కారులో తీసుకుని స్వయంగా ఆయనే డ్రైవ్ చేస్తూ గండిపేట్ తీసుకెళ్లేవారని అన్నారు. అది తనకు ఎప్పుడూ గుర్తుండిపోయే జ్ఞాపకమని చెప్పారు. తెలంగాణలోనూ టీడీపీపై ప్రజలకు ఎంతో ప్రేమ ఉందన్నారు. అందుకు ఉదాహరణ స్వచ్ఛందంగా లక్షా 60వేల సభ్యత్వాలు ప్రజలు తీసుకోవడమని గుర్తుచేశారు.

ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణ తీరుపై లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద లోకేశ్ నివాళులు అర్పించారు. అయితే ఘాట్ నిర్వహణను చూసి ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఘాట్ నిర్వహణ బాధ్యతలు చూడాల్సిన హెచ్ఎండీఏ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ ఘాట్ మరమ్మతు పనులు తన సొంత నిధులతో వెంటనే చేపట్టాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఘాట్ నిర్వహణ తమకు అప్పగించాలని గతంలో పలుమార్లు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్టీఆర్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదు. తాజాగా ఎన్టీఆర్ ఘాట్ నిర్వహణను చూసి ఎంతో బాధపడిన మంత్రి లోకేశ్.. అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత తొందరగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.

కాగా, అంతకుముందు ఎన్టీఆర్‌ఘాట్ వద్దకు నందమూరి, నారా కుటుంబ సభ్యులు, బంధు వులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు. జూ.ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్, లక్ష్మీ పార్వతి, ఏపీ అసెం బ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సహా పలువురు ప్ర ముఖులు వచ్చి ఎన్టీ ఆర్‌కు నివాళులు అర్పించారు.

ఎన్టీఆర్ కుమారులు బాలకృష్ణ, రామకృష్ణ, మనవరాలు నందమూరి సుహాసిని తదితర కుటుంబ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ తనకుతానే సాటి అని చెప్పారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ ముందు.. ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయని నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకు రావటానికి ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలనే ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ.. తెలుగుజాతికి మార్గదర్శకమని అని చెప్పారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవరసాలకు అలంకారమని తెలిపారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని ఉద్ఘాటించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని బాలకృష్ణ ఉద్ఘాటించారు. వివిధ వర్గాల వారికి ఎన్టీఆర్ దైవసమానమని అన్నారు. కార్యకర్తలను నాయకులుగా తయారుచేసింది ఎన్టీఆర్ మాత్రమే అని చెప్పారు. మద్రాసు నగరానికి మంచి నీళ్ల ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని నందమూరి బాలకృష్ణ కొనియడారు.

# వారాంతం.. వైకుంఠద్వారం చివరి ఘడియలు

## - అమాంతం పెరిగిన భక్తులు



**తిరుమల,జనవరి 18 ప్రభాతవార్తప్రతినిధి:** దర్శన టిక్కెట్లు, టోకెన్లుఉంటేనే ఆలయంలోనికి అనుమతించి వైకుంఠద్వార దర్శనాలు కల్పిస్తున్నా వారాంతం శనివారం అమాంతంగా తిరుమలలో భక్తులు పోటెత్తారు. గత వారంలో వరుసగా నాలుగురోజులు పండుగ సెలవులొచ్చినా కనిపించని భక్తులు వైకుంఠద్వార ఘడియలు చివరిరోజు విపరీతంగా భక్తులరద్దీ ఉంది. శనివారం తిరుమలకొండ భక్తులతో కిటకిటలాడుతోంది. సోమవారం నుండి సాధారణ సర్వదర్శనంలో భక్తులను అనుమతిస్తామని టిటిడి అధికారులు ముందుగానే ప్రకటించినా ఇవేమీ ఖాతరుచేయని భక్తులు దేవుని ఆలయం ఎదుట మొక్కులు చెల్లించుకునేందుకు రావడం విశేషం. వైకుంఠద్వార దర్శనాలు ఆదివారం రాత్రి వరకు కొనసాగుతుండటంతోబాటు పైగా 50వేల టోకెన్లు జారీచేయడంతో సామాన్యభక్తులు తిరుమలలో ఉన్నారు. ఇష్టదైవమ్ దర్శించుకునేందుకు భక్తులు భారీగా చేరారు. ఎక్కడా క్యూలైన్లలోనికి భక్తులను అనుమతించడంలేదు. కొండపైకి చేరుకున్న భక్తులకు నిరంతరాయంగా శ్రీవారిసేవకులుఅన్నప్రసాదాలు, టీ,పాలు,కాఫీ పంపిణీచేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత భక్తులను వైకుంఠమ్ 2లోనికి అనుమతించేలా చూడనున్నారు.

# కోటిన్నర సభ్యత్వాలతో ఎన్టీఆర్‌కు లోకేష్ నివాళి

## - స్టీల్ ప్లాంట్‌కు నిధులు తీసుకువచ్చిన దమ్మున్న నాయకుడు చంద్రబాబు : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్

**అనకాపల్లి, జనవరి 18, ప్రభాతవార్త** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావుకు మంత్రి నారా లోకేష్ కోటిన్నర సభ్యత్వాలతో ఘన నివాళులు అర్పించారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి కనీసం కోటి సభ్యత్వాలు లేవని కోటిన్నర సభ్యత్వాలు చేయించి తన తాత ఎన్టీఆర్‌కు లోకేష్ నిజమైన నివాళులు అర్పించారని అన్నారు. అలాగే రాష్ట్రంలో నిరుద్యోగుల సంఖ్య నానాటికి పెరిగిపోతుందని దీనిపై లోకేష్ దృష్టి సారించారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి జాబ్ మేళ కార్యక్రమాలు ఊపందుకున్నాయని అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని ఈ ఘనత ఐటీ శాఖ మంత్రి లోకేష్ దేనని అన్నారు. మన జిల్లాలో పరిశ్రమలు మొదలుకానున్నాయని త్వరలో నిరుద్యగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ఆంధ్రులకు ప్రతిష్టాత్మకమైన విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిధులు రప్పించి దమ్మున్న నాయకుడు చంద్రబాబు అని మరోసారి నిరూపించుకున్నారని విజయ్ అన్నారు. ఎన్నికల ముందు తర్వాత కూడా స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకుంటామని చంద్ర బాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని అన్నారు. గత వైసీపీ పాలకులు తమ కేసులను కాపాడుకోవడానికి కేంద్ర నాయకుల చుట్టూ ఢీల్లీలో చక్కెర్లు కొట్టారని ఎద్దేవా చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారంకు 11,440కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడమే కాకుండా అచ్చుతాపురం, నక్కపల్లి వద్ద లక్షా 85వేల కోట్ల రూపాయలతో భారీ పరిశ్రమలు రానున్నాయని అన్నారు. అలాగే రాంబిల్లి వద్ద రిలయన్ సంస్థ సోలార్ పవర్ ప్యానల్ భారీ పరిశ్రమల రానుందని భూకేటాయింపు కూడా జరిగిందని అన్నారు. గత ప్రభుత్వంలో రాని భారీ పరిశ్రమలు ఇప్పుడెందుకు వస్తున్నాయని చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని అన్నారు.

# గ్రంధాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య సంస్మరణార్థం ఠాగూర్ లైబ్రరీకి పుస్తకాల వితరణ



అయ్యంకి వెంకటరమణయ్య సంస్మరణార్థం ఠాగూర్ లైబ్రరీకి వితరణగా ఇచ్చిన పుస్తకాల ప్రదర్శన

**విజయవాడ, జనవరి18,ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు భాష, పుస్తకాలయాలపై ప్రత్యేకమైన శ్రద్ధ కలిగిన గ్రంధాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య నేటి తరానికి స్ఫూర్తి దాయకుడని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు, అయ్యంకి వారసుడు. సరస్వతి సామ్రాజ్య ట్రస్ట్ అధ్యక్షులుఅయ్యంకి మురళీకృష్ణ తమ తాతగారి సంస్మరణార్థం విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను వితరణగా అందజేసారు. విద్యార్థిని విద్యార్థులు.పాఠకుల కోరిక మేరకు విజయవాడ పుస్తక మహోత్సవంలో విద్యార్థులకు నీతి కథలకు సంబంధించిన పుస్తకాలను వ్యకిత్త వికాస పుస్తరాలు నవలలను సుమారు 8 వేల రూపాయల విలువ కలిగిన పుస్తకాలను బహూకరించారు. ఈ పుస్తకాలను బహూకరించినందుకు గ్రంథాలయ అధికారిని రమాదేవి. సిబ్బంది అయ్యంకి మురళీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ పుస్తకాలను ప్రత్యేకంగా లైబ్రరీలో ప్రదర్శించారు.

# జాతీయ రహదారిపై ఆర్టీసి బస్సు దగ్ధం

## - 19 మంది ప్రయాణికులు సురక్షితం



**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దగ్ధమైన సంఘటన శుక్రవారం వేకువజామున 3గంటల ప్రాంతంలో జరిగింది. తిరుపతి నుంచి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వెళ్తున్న ఏపీ 39 యూవై 8484 ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు 19 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి తిరుపతిలో బయలుదేరింది. ఉలవపాడు మండలం మన్నేటి కోట అడ్డరోడ్డు వద్ద టీ తాగేందుకు డ్రైవర్ బస్సు ను నిలిపారు. బస్సులో నుంచి ఒక మహిళ బస్సు దిగి వెనుకకు వచ్చింది. బస్సు వెనుక భాగంలో పొగలు రావడం గమణించి బస్సులోని ప్రయాణికులను పెద్దగా కేకలు వేస్తూ హెచ్చరించింది. బస్సు డ్రైవర్తో పాటు ప్రయాణికులు అలర్ట్ చెందేలోపు చూస్తు ఉండగానే కళ్లముందు ఉన్న పలంగా మంటలు బస్సు ని కమ్మేశాయి. బస్సుల్లో నలుగురు వృద్ధులు కూడా ఉన్నారు. బస్సులోని ప్రయాణికులు అందిన వరకు వారి వస్తువులను తీసుకొని కిందకు దిగారు. బస్సు వెనుక, పక్కలన ఉన్న డిక్కిల్లోని వస్తువులను తీసుకుని అవకాశం లేకుండా మంటలు అలుముకున్నాయి. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు ఆక్రమించుకుని ఎగిసిపడ్డాయి. విషయం తెలియడంతో ఉలవపాడు ఎస్సై అంకమ్మ సిబ్బందితో సంఘటనా స్థలంకు చేరుకుని అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. హుటాహుటీన వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. పూర్తిగా తలబడిన బస్సు అవశేషంగా మిగిలిపోయింది. సంఘటనలో చిక్కుకున్న ప్రయాణికులను మరో బస్సులో వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం విజయవాడ, నెల్లూరు, కావలిఆర్టీసీ అధికారులు సంఘటనా స్థలంకు చేరుకుని పరిశీలించారు.

# గ్రామవార్డు సచివాలయ సిబ్బందికి కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలి

**విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త :** గ్రామ వార్డు సచివాలయాలలో రేషనలైజేషన్‌పై శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయంతో ఎటువంటి ప్రయోజనం వుండదని, వారికి కూటమి ప్రభుత్వం సత్వర న్యాయం చేయాలని ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడులు కోరారు. గత ప్రభుత్వం ఏ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో చర్చించకుండా తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థ లో పనిచేసే వారికి ఎటువంటి జాబ్‌కార్డు ప్రమోషన్ చానల్ లేదని, రెండు సంవత్సరాలవరకు రు.15వేలతో పనిచేసి నష్టపోయారన్నారు. వారికి కూటమి ప్రభుత్వం వస్తే న్యాయం జరుగుతుందని ప్రమోషన్లు ఇస్తారని ఆశపడినప్పటికి వారికి న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం 2019లో సచివాలయ వ్యవస్థ ప్రారంభించినప్పుడు వీఆర్‌ఓలను లైన్ డిపార్ట్‌మెంట్లో వుండేలా నిర్ణయం తీసుకోవాలని కోరామన్నారు. అప్పట్లో గ్రేడ్1 వీఆర్‌ఓలకు మాత్రమే డిడిఓగా తహసీల్దారు వుండేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. ఒకే జాబ్‌కార్డుతో పనిచేస్తున్న గ్రేడ్2 వీఆర్‌ఓలకు కూడా తహసీల్దార్లు డిడిఓగా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరామని కానీ

ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. మరల ఇప్పుడు 3 కేటగిరిలుగా సచివాలయ సిబ్బందిని విభజించి వారికి పంచాయితీ సెక్రటరి, వార్డు ఎడ్మిన్ వారిని హెడ్‌గా పెడుతూ విధివిధానాలు ఖరారు చేయడం గురించి రెవెన్యూ మంత్రిని చైర్మన్‌గా నియమించారన్నారు. ఒకపక్క వీఆర్‌వోలు లైన్ డిపార్ట్‌మెంట్ పనులు చేస్తుండగా ఇతర పనులు కూడా అప్పగించడంతో పనిఒత్తిడి పెరిగిపోయిందని, దీన్ని దృష్టిలో వుంచుకుని సచివాలయ రేషనలైజేషన్ కన్నా ఎవరి లైన్ డిపార్ట్‌మెంట్ ద్వారా వారు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్రంలో ఖాళీగా వున్న పోస్టులను సచివాలయ సిబ్బందితో భర్తీచేస్తే అందరికి న్యాయం జరుతుందన్నారు.

# పట్టణాలు, గ్రామాల పరిశుభ్రతే స్వచ్ఛ ఆంధ్ర ఉద్దేశం

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్



కాటూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఎంఎల్‌ఏ బోడే ప్రసాద్

**విజయవాడ,జనవరి 18, ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా పట్టణాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ అన్నారు.శనివారం ఆయన విజయవాడ నగర సమీపంలోని కాటూరు గ్రామంలో పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా గ్రామంలో రహదారులను, డ్రైనేజ్, పరిసరాలను పరిశుభ్రం చేసి గ్రామస్తులకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమ ప్రాముఖ్యతను, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయం వద్ద మొక్కలు నాటారు. తడి పొడి చెత్తను వేరు చేసే డస్ట్ బిన్ లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కోసం శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ము తూ... ఈరోజు నుండి నా తోటి వారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని సిఎస్ అధికారులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టణాలు, గ్రామా లను పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో ప్రజలకు పిలుపునిచ్చారన్నారు.ఇది ఒకరోజు కార్యక్రమం కాదని నిరంతర ప్రక్రియ అని చెబుతూ, ప్రతి నెలలో మూడో శనివారం నాడు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ భాగస్వామ్యం అయ్యి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, సిబ్బంది పరిసరాలను శుభ్రం చేసుకుని ఆదర్శంగా ఉంటూ ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యానికి కృషి చేయాలన్నారు.అలాగే చెత్త నుండి సంపద సృష్టిలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేపట్టడంతో పాటు వ్యర్థాల నిర్వహణ సక్రమంగా చేపట్టడానికి పది రకాల కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వ హించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

19-01pg7exHMNWJQE.qxd:19-01pg7exHMNWJQE.qxd 01/01/01 7:51 AM Page 1



### తిరుపతిలో తొక్కిసలాట ఘటనతో

# గవర్నర్, సిఎంకు ఏం సంబంధం?

## పిటిషనర్‌ను ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ, జనవరి 18,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల కేంద్రం వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటనతో గవర్నర్, ముఖ్యమంత్రికి ఏం సంబంధమని పిటిషనర్‌ను హైకోర్టు ప్రశ్నించింది. పిల్‌లో వారిని ప్రతివాదులుగా చేర్చడంపై అభ్యం తరం తెలిపింది. ప్రభుత్వం తరఫున ప్రధాన కార్యదర్శి, ఇతర అధికారులు ప్రతివాదులుగా ఉన్నారు కదా అని గుర్తు చేసింది. హైకోర్టు రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలకు కట్టుబడి సీఎం, గవర్నర్ కార్యదర్శులను ప్రతివాదుల జాబితా నుంచి తొలగించాలని పిటిషనర్‌కు తేల్చి చెప్పింది. పిల్‌పై విచారణను బుధవారానికి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె. సురేష్‌రెడ్డి, జస్టిస్ కుంచం మహేశ్వరరావుతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. తిరుపతిలో చోటు చేసుకున్న తొక్కిసలాట, భక్తుల మృతి వ్యవ హారంపై హైకోర్టు సిటింగ్ లేదా హైకోర్టు విశ్రాంత జడ్జితో జ్యుడిషియల్ విచారణ జరిపించాలని కోరుతూ కర్నూలు జిల్లాకు చెందిన రైతు జి. ప్రభాకరరెడ్డి పిల్ వేసిన విషయం తెలిసిందే. దానికి నంబరు కేటాయించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ నిరాకరించింది. సీఎం, గవర్నర్ కార్యదర్శిని ప్రతివాదులుగా చేర్చడంపై అభ్యం తరం తెలిపింది. పిల్‌కు నంబరు కేటాయించే అంశంపై హైకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. రిజిస్ట్రీ నిర్ణయాన్ని సమర్థించింది.

# వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## : సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ, జనవరి 18, ప్రభాతవార్త ప్రతినిధి:** 'వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఈ అంశంపై ఆయన "ఎక్స్" వేదికగా చేసిన ట్వీట్‌లో తమ ప్రభుత్వం వ్యవసాయరంగానికి పూర్తి ప్రయోజనాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్రానికి భారీ ఆర్థిక వ్యవస్థగా ఉన్న వ్యవసాయాన్ని ప్రభుత్వం మరింతగా పటిష్టం చేస్తోందన్నారు. ఈ క్రమంలోనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును అందిస్తామన్నారు. రైతులకు 9 గంటల విద్యుత్ ను కుదించటం గానీ తగ్గించటం గానీ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. గత రెండు రోజులుగా పొగ మంచు కారణంగా సౌర విద్యుత్ ఉత్పత్తిపై ప్రభావం కారణంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సమయం రీషెడ్యూల్ మాత్రమే అయ్యిందన్నారు. వ్యవసాయానికి ఇకపై 9 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇవ్వటానికి నిర్ణయించామన్నారు. తాను వివరించిన సాంకేతిక కారణాల రీత్యా ప్రస్తుతమిస్తున్న 7 గంటల ఉచిత విద్యుత్ సరఫరాను 9 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గమనించాలన్నారు. ఇవి తక్షణం అమలులోకి వస్తాయన్నారు. దీని వలన దాదాపు 18 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. రాష్ట్రంలో నిరంతరాయంగా వ్యవసాయానికి 9 గంటల పాటు విద్యుత్ సరఫరా జరుగుతోందని ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలు స్పష్టం చేశాయన్నారు. వైఎస్సార్సీపీకి ఇంకా బుద్ధి రాలేదన్నారు. అందుకే రాష్ట్రంలో వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు వైఎస్సార్సీపీని ప్రజలు పరిమితం చేసినా వారి తప్పిదిద్దుకోలేదని, ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం మారలేదన్నారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నామని చేసిన విష ప్రచారం బెడిసి కొట్టిందన్నారు. ఇప్పుడు 9 గంటల ఉచిత విద్యుత్ ఎత్తివేస్తున్నామని మరో అసత్య ప్రచారానికి వైఎస్సార్సీపీ నేతలు తెరలేపారని ఆరోపించారు. గత ప్రభుత్వ అనుచిత విధానాల కారణంగా ప్రజలపై భారీగా విద్యుత్తు రంగం ఆర్థిక సంక్షోభాన్ని చవి చూసే పరిస్థితి వచ్చిందన్నారు. దీని ప్రభావంగా చార్జీలు పడే పరిస్థితి వచ్చినప్పటికి తమ ప్రభుత్వం ఆ దిశలో ఆలోచన చేయలేదన్నారు. సంబంధిత ఆర్థిక భారాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సేంద్రియసాగుకు ఏపీ ఎంతో అనుకూలమని అందరూ సేంద్రియసాగు ఉత్పత్తులు వినియోగించాలని సూచించారు. జపాన్‌ను చూసి మనం ఎన్నో విషయాలు నేర్చుకోవాలని వెల్లడించారు. మనం చేయాల్సింది హార్డ్ వర్క్ కాదని స్మార్ట్ వర్క్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. చిరుధాన్యాల పంటసాగు పెరుగుతోందని చంద్రబాబు తెలిపారు. డ్రోన్ల ద్వారా చీడపీడలను గుర్తించే సాంకేతికత వచ్చిందన్నారు. ప్రతికుటుంబంలోను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని చెప్పారు. అందరూ హార్టికల్చర్ కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పాడిపరిశ్రమకు షెడ్లు నిర్మిస్తామని అన్నారు. నూతన పారిశ్రామికీకరణ సంస్కరణలను వ్యవసాయ, ఆ రంగ ఆధారిత పరిశ్రమ వ్యవస్థలో చేస్తామని వివరించారు. ఈ పరిస్థితుల్లో వ్యవసాయరంగానికి మరింత ప్రయోజనం కలిగించే దిశలోనే తమ ఆలోచన ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎలాంటి మార్పులు లేవని విద్యుత్ పంపిణీ సంస్థ స్పష్టం చేసింది. సీపీడీసీఎల్ పరిధిలో 7 గంటలు మాత్రమే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అంటూ జరుగుతున్న ప్రచారంలో వాస్తవం కాదని తెలిపింది. రాష్ట్రంలో వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సైతం "ఎక్స్" వేదికగా ఆరోపించారు. గతంలో వైకాంగ్రెస్ పార్టీ వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నామని తప్పుడు ప్రచారం చేసిందన్నారు.. ఇప్పుడు 9 గంటల ఉచిత విద్యుత్ ఎత్తివేస్తున్నామని మరో అసత్య ప్రచారానికి వైఎస్సార్సీపీ నేతలు తెరలేపారని ఆరోపించారు.

### నాగోబా జాతర కోసం మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లో నిర్వహించనున్న నాగోబా జాతరకు, నిర్మల్ జిల్లా బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో చేపట్టనున్న వసంత పంచమి ఉత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖమంత్రి కొండా సురేఖను దేవాదాయ శాఖ ఆహ్వానించింది. ఈ మేరకు దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, బాసర ఆలయ ఇంఛార్జి కార్య నిర్వహణాధికారి ఎన్.నవీన్ కుమార్, సహాయ కార్యనిర్వ హణాది .కారి ఆర్.సుదర్శన్, వేదపండితులు మంత్రి సురేఖను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాగోబా జాతర, వసంత పంచమి ఉత్సవ ఆ హ్వానపత్రికను మంత్రికి అందించి, వేడుకలకు ఆహ్వానించారు. 28 నుంచి 31 వరకు నాగోబా జాతరను, ఫిబ్రవరి 1 నుంచి 3 వరకు వసంత పంచమి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ మంత్రి సురేఖకి తెలిపారు.

# సినిమా వేషం ముసుగులో మహిళపై లైంగిక దాడి

### బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), జనవరి 18, ప్రభాతవార్త:** సినిమా ఛాన్స్ ఇప్పిస్తానని నమ్మించి ఓ మహిళపై లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రకు చెందిన ఓ మహిళ భర్తతో విడిపోయి మణికొండలో పని కోసం వచ్చింది. 15 రోజుల క్రితం అమీర్‌పేటలోని ఓ హాస్టల్‌లో చేరింది. సినిమాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా ప్రయత్నించేందుకు కృష్ణానగర్‌లో తెలిసిన వారితో వాకబు చేసింది. ఈ క్రమంలో డైరక్షన్ విభాగంలో పనిచేస్తున్న కాటే కొండ రాజుతో పరిచయం ఏర్పడింది. మూడురోజుల క్రితం ఆడిషన్స్ ఉన్నాయంటూ కృష్ణానగర్‌లోని ఓ హోటల్‌కు ఆమెను రాజు పిలిపించాడు. మొదటగా ఫొటో షూట్‌చేసి మరుసటిరోజు రావాలని చెప్పాడు. మరుసటి రోజు వెళ్లగా మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు లైంగిక దాడికి పాల్పడ్డాడు. వెంటనే బాధిత మహిళ జూబ్లీహిల్స్ పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# మండలి ఎన్నికల్లో అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇవ్వాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల

**హైదరాబాద్, జనవరి 18,ప్రభాతవార్త:** మార్చ్‌లో జరగబోయే శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాల్సిందేనని, టిక్కెట్లు ఇవ్వకపోతే ఆ రాజకీయ పార్టీలకు పతనం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. అధికారం లేనప్పుడు అధికారంలోకి రావడానికి గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే టికెట్ లు ఇచ్చిన రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు కూడా అగ్రకులాలకి టికెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నది రాహుల్ కాంగ్రెస్? రెడ్డి కాంగ్రెసా అనేది తెలియడం లేదని రాహుల్ కాంగ్రెస్ అయితే బీసీలకు టికెట్ ఇవ్వాలని, రెడ్డి కాంగ్రెస్ అయితే రెడ్లకే టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కడారి వెంకటేష్ గౌడ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, బీసీ నాయకులు గుంటి మహేష్, ఇంద్రం రజక తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ ఇచ్చి అన్నను చంపిన తమ్ముడు

**శివ్వంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** సొంత అన్నకు తమ్ముడు కరెంట్ షాక్‌పెట్టి ప్రాణాలు తీసిన ఘటన శివ్వంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. నను తండాకు చెందిన తేజావత్ చందర్‌కు శంకర్ (28), గోపాల్ (22) కుమారులు. చిన్నకొడుకు గోపాల్ ఇటీవలే ఓ దొంగతనం కేసులో జైలు కెళ్లి వచ్చాడు. అన్నదమ్ముల మధ్య గతంలో జరిగిన గొడవలను మనసులో పెట్టుకొని తమ్ముడు గోపాల్ అన్న శంకర్‌ను చంపాలని ప్లాన్ వేసుకున్నాడని అన్నారు. శనివారం రాత్రి ఇంటిలో అన్నదమ్ములు ఒకే గదిలో పడుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు తమ్ముడు గోపాల్ లేచి అన్న శంకర్ కాలికి, చేతులకు విద్యుత్ వైర్లుకట్టి స్విచ్ బోర్డులో పెట్టడంతో షాక్ తగిలి నిద్రలోనే శంకర్ మృతి చెందాడు. అయితే శంకర్ వేసిన అరుపులు కేకలకు పక్కగదిలో ఉన్న తండ్రి చందర్ వచ్చేసరికి గది తలుపులు పెట్టి ఉన్నాయి. తండ్రి పిలవగానే తలుపులు తీసిన గోపాల్ తండ్రిని నెట్టేసి పరారయ్యారు. తూప్రాన్ సిఐ రంగాకృష్ణ ఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడి తండ్రి చందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ సిఐ రంగకృష్ణ తెలిపారు.



శంకర్ (ఫైల్)

# ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

### ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు టిఎన్‌జిఒ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలని టీఎన్ టీజీవో డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కను టీఎన్‌జీవో కేంద్రం సంఘం అధ్యక్షులు మారం జగదేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ శనివారం సచివా లయంలో కలిసి వినతిపత్రం సమ ర్పించారు. మంత్రిని కలిసిన వారిలో టీఎన్‌జీవో అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, నగర శాఖ అధ్యక్షులు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి పంతులు హరికృష్ణ, తెలంగాణ నాల్గో తరగతి రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, ఖాదర్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే కేబినెట్ సభ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ఉద్యోగ సంఘాల నేతలతో పూర్తిస్థాయిలో చర్చించి ఆర్థిక ఆర్థికేతర సమస్యలన్నింటినీ కూడా ప్రాధాన్యతా క్రమంలో వెంటనే పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను ఒక్కటొక్కటిగా మంజూరు చేస్తున్నామని తెలిపారు. పెండింగ్ సమస్యలను ఫిబ్రవరి మొదటి వారంలో కేబినెట్ సబ్ కమిటి సమావేశం ఏర్పాటు చేసుకుని పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగులు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇస్తున్నట్టు తెలియజేశారని టీఎన్‌జీవో నాయకులు తెలిపారు.



## టోలిచౌక్‌లో మలబార్ గోల్డ్ డైమండ్స్ కొత్త షోరూమ్ ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 18:** బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్, హైదరాబాద్, టోలిచౌకి ప్రాంతంలో కొత్త షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మలబార్ బ్రాండ్ విస్తరణ కొనసాగింపులో భాగంగా, హైదరాబాద్ నగరంలో ఇది 15వ షోరూమ్. 10,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆకర్షణీయంగా ముస్తాబు అయింది. ఈ కొత్త షోరూమ్, హైదరాబాద్, టోలిచౌకి ప్రజలకు అసమానమైన ఆభరణాల షాపింగ్ అనుభూతిని అందిస్తుంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, షేక్ పేట్ కార్పొరేటర్ మొహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, ఇతర పుర ప్రముఖులు, కస్టమర్లు, శ్రేయోభిలాషులు.. మలబార్ మేనేజ్‌మెంట్ బృందం సమక్షంలో, ఈ కొత్త షోరూము రిబ్బన్ కటింగ్ వేడుక శనివారం జరిగింది. కొత్త షోరూమ్ ప్రారంభం సందర్భంగా, మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహ్మద్ తమ ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ 'హైదరాబాద్‌లో మా 15వ షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల మేము ఎంతో సంతోషిస్తున్నాము, టోలిచౌకి ప్రాంతంలోని కస్టమర్లకు అద్భుతమైన మా సేకరణలను సందర్శించే అవకాశాన్ని అందిస్తున్నాము. ఈ కొత్త షోరూమ్ ప్రారంభంతో, మా కస్టమర్లకు సాంప్రదాయ ఆభరణాల నుండి సమకాలీన శైలి ఆభరణాల వరకు, అత్యుత్తమ నైపుణ్యంతో కూడిన డిజైన్లను విస్తృత శ్రేణిలో అందిస్తున్నందుకు మేము గర్విస్తున్నాము' అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, 2025 జనవరి 18 నుండి జనవరి 31 వరకు, మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రత్యేక వెండి ఆఫర్‌ను అందిస్తోంది. ప్రతి కొనుగోలుతో పాటు, కస్టమర్లు ఒక వెండి నాణెం ఉచితంగా పొందవచ్చు. మలబార్‌కు చెందిన ప్రత్యేక బ్రాండ్‌లు 'మైన్' డైమండ్ జ్యువెలరీ, 'ఎరా' అన్‌కట్ డైమండ్ జ్యువెలరీ, 'డివైన్' హెరిటేజ్ జ్యువెలరీ, 'ఎథ్నిక్స్' హ్యాండ్‌క్రాఫ్టెడ్ జ్యువెలరీ, 'ప్రీసియా' విలువైన రత్నాభరణాలు'విరాజ్' రాయల్ పోల్కి జ్యువెలరీ మొదలగునవి టోలిచౌకి షోరూమ్‌లో లభిస్తాయి. బంగారం, వజ్రాలు, పోల్కి, విలువైన రత్నాలు, వెండి, ప్లాటినం ఆభరణాలు, విభిన్న అభిరుచులు కలవారికి వివిధ సందర్భాలకు సరిపోయే ఆభరణాలు ఈ షోరూమ్ సేకరణల్లో ఉన్నాయి.

# అభివృద్ధి చూసి ఓర్వలేక కెటిఆర్ ఆరోపణలు

### మండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలంగాణను సంక్షేమం అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరుగులెత్తిస్తున్నారని, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నా ఓర్వలేక షాబాద్‌లో కెటిఆర్ ఆరోపణలు చేస్తున్నారని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి మనోహర్‌రెడ్డిలు విమ ర్శించారు. శనివారం గాంధీభవనలో విలేఖరులతో పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాది కాలంలో ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తుండు26 జనవరి తరవాత మిగిలిన హామీలు నెరవేరతవి అని ధీమా వ్యక్తంచేశారు. జానమ్మ అనే మహిళ రుణమాఫీకి అర్హురాలు కాదు అందుకే ఆమెకు చేయలేదు. భర్త జోజి రెడ్డికి ఋణమాఫీ అయింది. ఆమె కొడుకుల పేరు మీద భూమి ఉందివాళ్ళకు ఋణమాపి అయింది. షాబాద్‌లో రైతులకు అన్యాయం చేసింది మీరు అని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు అన్ని జిల్లాలలో రివ్యూ మీటింగ్ పెట్టి లబ్దిదారుల ఎంపిక జరుగుతుంది అని ఆయన తెలిపారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పరిగిలో జరిగిన అభివృద్దికికేటీఆర్ చర్చకు వస్తారా అని సవాల్‌వేశారు. పరిగిగిలో ఏ మండలానికి ఎన్నికోట్లు ఇచ్చామో గ్రామలవారిగా చర్చకు సిద్ధమా అని ఆయన అన్నారు. 21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసింది నిజం కాదా?పరిగి నియోజకవర్గానికి 294 కోట్ల రైతు రుణమాఫీ అయింది వాస్తవం కాదా?అని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాను సర్వనాశనం చేసింది మీరు కదా కేటీఆర్ నిలదీశారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ మాట్లాడుతూ షాబాద్ లో కేటీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని అన్నారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా ఢిల్లీ పీఠం బిజెపిదే

### కాంగ్రెస్‌కు మళ్లీ గుణపాఠం ఖాయం : ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** ఎవరెన్ని కుట్రలు చేసినా ఢిల్లీ పీఠం మాదేనని, కాంగ్రెస్‌కు మరోసారి గుణపాఠం ఖాయం అని బిజెపి ఎంపి డికె అరుణ అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో డికె అరుణ మాట్లాడారు. ఆప్ అట్టర్ ఫ్లాప్ ఢిల్లీలో పరిపాలన గాడి తప్పిందన్నారు. ప్రజల అవసరాలు తీర్చడం, నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ ఫెయిల్ అయ్యిందని అన్నా రు. అందుకే అక్కడి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ఢిల్లీలో బిజెపి విజయం ఖాయం అన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. అవినీతి ఆరోపణలతో అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లారని, అలాంటి వాళ్లను ప్రజలు విశ్వసించని అన్నారు. తెలంగాణలో పథకాలు అమలుపై సిఎం రేవంత్ మళ్ళీ పాత పాటే పడుతు న్నారని అన్నారు. ముంబై, హర్యానాలో చెప్పినట్లే ఇక్కడ అవే అబద్దాలు ఆడుతున్నాడని, ఢిల్లీ ప్రజలు రేవంత్ అబద్ధాలను విశ్వసించడం లేదని అన్నారు.

# వాగ్దానాలకు కట్టుబడిన ప్రజాప్రభుత్వం

### పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



స్టేషన్ ధారూర్‌లో సిసి రోడ్డు ప్రారంభించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**ధారూరు, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉందని తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కుక్కిందా, ధారూర్ వ్యవసాయ మార్కెట్, స్టేషన్ ధారూర్, దోర్నాల, నాగారం, తరిగోపుల గ్రామాలలో నూతనంగా వేసిన సీసీ రోడ్డులను ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. డిఎంఎఫ్.టి.లు సంయుక్తంగా 25.50రూ. లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం (పల్లె దవాఖాన) భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రుణమాఫీని చేశామని, కొందరు రైతులకు సాంకేతిక లోపం వల్ల ఇతర కారణాలవల్ల కాలేదని, రుణమాఫీ కానీ వారికి రుణమాఫీని వర్తింప చేస్తామని ఆయన తెలిపారు. ఈనెల 26 నుండి రైతు భరోసా పథకం కింద 12 వేల రూపాయలను రైతు ఖాతాల్లో జమ చేస్తామని ఆయన చెప్పారు. భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12,000 చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని అన్నారు. వికారాబాద్ నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 12,000 ఇండ్లు మంజూరయ్యాయని, ఇండ్లు లేని వారికి అర్హులైన పేదలందరికీ ఇండ్లు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కోట్పల్లి ప్రాజెక్టుకు 120 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ నిధులు ద్వారా చెరువు, కాలువలు, చెక్ డ్యాములు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ధరణి వల్ల రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కోవడం జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భూమాత ద్వారా అన్ని సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

**కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

మండల కేంద్రంలోని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కు లను తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 36 మంది లబ్దిదారులకు, 36 లక్షల 4 వేల 176 రూపాయల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విజయవంతం చేయాలి: మంత్రి సీతక్క

**హైదరాబాద్, జనవరి 18 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం నుంచి నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం ప్రారంభించబోతుందని, సొంత భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12 వేల ఆర్థిక చేయుత అందించబోతున్నాం అని మంత్రి సీతక్క అన్నారు. శనివారం ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో డిఆర్‌డిఓలతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి పంచాయతీరాజ్ కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజన, అన్ని జిల్లాల డిఆర్‌డివోలు పాల్గొన్నారు. ఉపాధి హామీ కూలీలకు యేటా రూ.12వేలు ఇచ్చే కార్యక్రమంలో దేశంలో ఎక్కడ లేదన్నారు. కూలీల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తున్నాం అన్నారు. కుటుంబంలో ఉండే ఉపాధి హామీ మహిళాకూలీ బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని జమచేస్తామని మంత్రి అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను విజయవంతం చేయాలన్నారు. మానవీయ దృక్పథంతో, సామాజిక స్పృహతో అధికారులు వ్యవహరించాలన్నారు.

**మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలకు ఖండన**

ఉద్యోగుల వేతనాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నానని పంచాయితీ రాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో పంచాయితీ కార్మికులు, ఉద్యోగులు వేతనాలు అందక రోడ్లు ఎక్కుతున్న దుస్థితి ఏర్పడిందని బిఆర్‌ఎస్ నేత హరీష్ రావు ట్వీట్ చేశారు. దీనిపై సీతక్క స్పందించారు.

# బీదర్, అఫ్జల్‌గంజ్ ఘటనల్లో నిందితుని గుర్తింపు

### ఆటోడ్రైవర్ ద్వారా కీలక సమాచారం సేకరించిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** కర్ణాటకలోని బీదర్‌లో ఎటిఎంలో నగదు నింపే ఉద్యోగిని కాల్చి చంపి 93 లక్షల నగదు దోపిడితో పాటు నగరంలోని అఫ్జ ల్‌గంజ్‌లో ట్రావెల్స్ ఉద్యోగిపై కాల్పులకు పాల్పడి రెప్పపాటులో పారిపోయిన ఇద్దరు నేరగాళ్ల విషయంలో పోలీసులు పురోగతి సాధించారు మోటార్ సైకిల్‌పై బీదర్‌లో దోపిడికి పాల్పడి అక్కడి నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు బైక్‌పై వచ్చిన వీరు అనంతరం బస్సులో హైదరాబాద్‌కు రావడం తెలిసిందే. దీని తరువాత అఫ్జల్‌గంజ్‌లో రోషన్ ట్రావెల్స్ బస్సులో ఛత్తీస్‌ఘడ్‌లోని రాయ్‌పూర్ వెళ్లే క్రమంలో బస్సులో ప్రయాణిస్తూ లగేజి తనిఖీ చేసిన ఉద్యోగి జహంగీర్‌పై కాల్పులు జరిపి రెప్పపాటులో పారిపోవడం విదితమే. అఫ్జల్‌గంజ్ నుంచి ఆటోలో సికింద్రాబాద్‌లోని అల్ఫా హోటల్ వరకు ప్రయాణించిన నిందితులు అక్కడి నుంచి రైలులో బిహార్ లేదా ఛత్తీస్ఘడ్‌కు పారిపోయి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. కాగా బీదర్‌లో దోపిడి, అఫ్జల్‌గంజ్‌లో కాల్పులకు పాల్పడింది ఒకే ముఠాగా గుర్తించిన పోలీసులు ఇందులో ఒకడి పేరును మనీష్‌గా నిర్ధారణకు వచ్చారు. ఈ రెండు ఘటనలకు ముందు ఇదే ముఠా ఛత్తీస్‌ఘడ్‌లోనూ ఎటిఎంలో నగదు నింపే ఉద్యోగులను బెదిరించి 70 లక్ష ల రూపాయలను దోచుకున్నట్లు తేలింది. బీదర్, అఫ్జల్‌గంజ్ ఘటనల్లో ఒకడిని కరుడుగట్టిన నేరగాడు మనీష్‌గా గుర్తించారు. ఇతను బిహార్‌లోని కరుడుగట్టిన దొంగల ముఠా అమిత్ కుమార్ బ్యాచ్‌లో సభ్యుడుగా భావిస్తున్నారు. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి వుంది. కాగా మనీష్‌పైనా బిహార్‌తో పాటు ఛత్తీస్‌ఘడ్‌లో అనేక కేసులున్న ట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. దోపిడిలు, దొంగతనా లు, కిడ్నాపులతో పాటు నేరాలకు పాల్పడే సమయంలో అడ్డువచ్చిన వారిని కాల్చి చంపేసే మనస్తత్వ ం కలిగిన వ్యక్తిగా మనీష్‌కు పేరుంది. కాగా మనీష్‌తో పాటు అతని సహచరుడు అఫ్జల్‌గంజ్ నుంచి సికింద్రాబాద్‌కు ఆటోలో వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఇతనికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. సికింద్రాబాద్‌లోని అల్ఫా హోటల్ వద్ద ఆటో నుంచి దిగిపోయిన వీరు అక్కడి నుంచి రైలులో బిహార్ లేదా రాయ్‌పూ ర్‌కు పారిపోయి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు నేరగాళ్ల ప్రయాణించిన ఆటో డ్రైవర్‌ను గుర్తించిన పోలీసులు అతడిని విచారించి కొంత స మాచారం రాబట్టారు. ఆటోలో ప్రయాణించిన సమయంలో ఇద్దరు దొంగలు ఓమైనా మాట్లాడుకున్నారా...? అని ఆరా తీశారు. అయితే ఆటో డ్రైవర్ వెల్లడించిన సమా చారాన్ని పోలీసులు రహస్యంగా వుంచుతున్నారు. కాగా బీదర్, అఫ్జల్‌గంజ్‌లో కాల్పులు జరిపి ఒక చోట దోపిడికి పాల్పడ్డ ఇద్దరు నిందితుల కోసం తెలంగాణతో పాటు కర్నాటక, బిహార్, ఛత్తీస్‌ఘడ్‌ల లో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. వీరి కోసం తెలంగాణ నుంచి పది బృందాలు, కర్నాటక నుంచి మరో పది బృందా లు, ఛత్తీస్‌ఘడ్ నుంచి ఇంకో పది బృందాలు గాలిస్తున్నాయి. ఈ బృందాలకు బిహార్ పోలీసులు సహకరిస్తున్నారు.

## నకిలీ కరెన్సీ ఆశ చూపి ప్రజలను మోసగిస్తున్న విదేశీయుడి అరెస్టు



పోలీసులు అరెస్టు చేసిన జాక్వెస్ దేవాలోయిస్‌కిట్

**హైదరాబాద్ (హయత్‌నగర్), జనవరి 18, ప్రభాతవార్త:** అసలు కరెన్సీ ఇస్తే అంతకు రెండితలు నకిలీ కరెన్సీ ఇస్తానంటూ ప్రజలను మోసం చేయడానికి యత్నిస్తున్న విదేశీయుడిని హయత్‌నగర్ పోలీసులు శుక్రవారం ఆరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... కామెరున్ దేశానికి చెందిన జాక్వెస్ డివాలోయిస్ కిట్ (42) జులై 2017లో రెండునెలల టూరిస్ట్ వీసా మీద ఇండియాకు వచ్చాడు. అతను స్వదేశానికి వెళ్లకుండా స్నేహితుడి పాస్‌పోర్టుతో బెంగుళూరులో ఉంటున్నాడు. జీవనం కోసం నకిలీ కరెన్సీ వ్యాపారం చేయసాగాడు. ఒరిజినల్ కరెన్సీని నకిలీదిగా చూపుతూ తనకు ఒరిజినల్ కరెన్సీ ఇస్తే అంతకు రెండింతలు నకిలీ కరెన్సీ ఇస్తానంటూ చెపి ్ప వారు ఒరిజినల్ కరెన్సీ ఇవ్వగానే అవితీసుకుని అక్కడి నుంచి పరారయ్యేవాడు. మరో వ్యక్తితో కలిసి హయత్‌నగర్‌లోని చిత్ర ఓయో లాడ్జిలో దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం అందుకున్న హయత్‌నగర్ పోలీసులు అతన్ని లాడ్జిలో పట్టుకున్నారు. మరో వ్యక్తి పరారయ్యాడు. నిందితుడి నుంచి పాస్‌పోర్టును, మొబైల్‌ఫోన్, ఒరిజినల్ నోట్లను స్వాధీనం చేసుకునా ్నరు.

# ఛాంపియన్స్ ట్రోఫీ, వన్డేలకు భారత్ జట్టు ఖరారు

## సిరాజ్, శాంసన్ ఔట్

## శుభ్‌మన్‌కు వైస్ కెప్టెన్



**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరిగే ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ-2025తో పాటు, త్వరలో ఇంగ్లండ్‌తో జరగనున్న మూడు వన్డేలకు భారత్ జట్టు ఖరారైంది. 15 మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో కెప్టెన్‌గా రోహిత్ శర్మ నేతృత్వం వహించనున్నాడు. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) తమ జట్టును ప్రకటించింది. ఈ మెగా టోర్నీలో భాగమయ్యే ఆటగాళ్ల పేర్లను శనివారం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ జట్టు వివరాలను మీడియాకు తెలిపాడు. వన్డేలకు శుభమన్ గిల్ వైస్ కెప్టెన్‌గా నియమించారు. ఈ 15 మంది బృందంలో మహ్మద్ సిరాజ్, సంజూ శాంసన్‌లకు చోటు దక్కలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లో స్థానం కల్పించిన బుమ్రా, ఇంగ్లండ్‌తో జరిగే వన్డేలకు మాత్రం ఆడటం లేదు. ఫిబ్రవరిలో అతని ఫిట్‌నెస్‌ను అంచనా వేయనున్నారు. ఒక వేళ బుమ్రా ఫిట్ అయితే ఆ టోర్నీలో అతడు ఆడతాడు. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాల్గొనబోయే భారత జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా (ఫిట్నెస్ ఆధారంగా) మహ్మద్ షమీ, అర్ష్దీప్ సింగ్ ఉన్నారు. కాగా ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా చాంపియన్స్ ట్రో ఫీ ఆరంభం కానుంది. అయితే, భద్రతా ద్ర కారణాల దృష్ట్యా టీమిండియా అక్కడికి వెళ్లకుండా తటస్థ వేదికైన దుబాయ్‌లో తమ మ్యాచ్‌లను ఆడుతుంది. ఇక ఆతిథ్య జట్టు హోదాలో పాకిస్తాన్ ఈ ఐసిసి ఈవెంటుకు నేరుగా అర్హత సాధించగా, భారత్‌తో జరిగిన వన్డే ప్రపంచ కప్-2023లో అదరగొట్టిన ఏడు జట్లు తమ ప్రదర్శన ఆధారంగా చోటు దక్కించుకున్నాయి. వరల్డ్ కప్ ఛాంపియన్ ఆస్ట్రేలియా, రన్నరప్ టీమిండియాలతో పాటు, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్ ఈ మెగా టోర్నీకి క్వాలిఫై అయ్యాయి. వన్డే ఫార్మాట్లో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ 8 జట్లను 2 గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఎ లో భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, గ్రూప్‌బి లో ఆస్ట్రేలియా, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ ఉన్నాయి. ఈ టోర్నమెంట్లో భారత్ తమ తొలి మ్యాచ్ బంగ్లాదేశ్‌తో తలపడనుంది. దుబాయ్ వేదికగా ఫిబ్రవరి 20న ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇక చిరకాల ప్రత్యర్థులైన టీమిండియా, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరుగనుంది. కాగా చాంపియన్స్ ట్రో ఫీ కంటే ముందు టీమిండియా స్వదేశంలో ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడనుంది. ఈ నెల 22 నుంచి ఇరు జట్ల మధ్య తొలి టీ20తో మెగా సమరం మొదలు కానుంది.




### ఖో ఖో ప్రపంచ కప్‌లో..

## సెమీస్‌లో భారత్ జట్లు

### దూసుకెళుతున్న మహిళ, పురుష టీమ్‌లు

**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న తొలి ఖో ఖో ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత మహిళల, పురుషుల జట్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో రెండు జట్లు సెమీఫైనల్‌కు దూసుకెళ్లాయి. దేశీయ క్రీడలో దుమ్మురేపుతున్న భారత్ జట్లు క్వార్టర్స్‌లో అదే ఆధిపత్యం కనబర్చాయి. ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీలో జరుగుతున్న ఆటల్లో భాగంగా జరిగిన మహిళల క్వార్టర్ ఫైనల్లో భారత్ జట్టు 109-16 పాయింట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను మట్టి కరిపించింది. వరుసగా ఐదో మ్యాచ్‌లో 100 పాయింట్లకు పైగా స్కోరు చేసిన భారత్ అమ్మాయిలు ఆట ఆరంభం నుంచే చెలరేగిపోయారు. ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా వరుస పాయింట్లతో ఉక్కిరి బిక్కిరి చేశారు. కెప్టెన్ ప్రియాంక ఇంగ్లె, నస్రిన్ షేక్, ప్రియాంక, రేష్మ రాథోడ్‌లు తమ సత్తా చాటారు. ఇతర క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఉగాండా 71-26 పాయింట్ల తేడాతో న్యూజిలాండ్‌పై, దక్షిణాఫ్రికా 51-46 పాయింట్ల తేడాతో కెన్యాపై, నేపాల్ 103-8 పాయింట్ల తేడాతో ఇరాన్‌పై గెలిచి సెమీస్‌లోకి అడుగుపెట్టాయి. ఇక పురుషుల క్వార్టర్ ఫైనల్లో భారత్ 100-40 పాయింట్ల తేడాతో శ్రీలంకను చిత్తుచేసింది. రామ్‌జీ కశ్యప్, ప్రతీక్, ఆదిత్య విజృంభించడంతో తొలి రౌండ్లోనే 58 పాయింట్లు సాధించిన భారత్ చివరి వరకు అదేజోరు కొనసాగించింది. రెండో రౌండ్‌లో తీవ్రంగా పోరాడిన శ్రీలంక ఓటమి అంతరాన్ని తగ్గించగలిగింది. ఇతర మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా 58-38తో ఇంగ్లండ్‌పైన, నేపాల్ 67-18తో కెన్యాపై గెలిచి సెమీస్‌కు చేరుకున్నాయి.

### వరల్డ్ టూర్ బ్యాడ్మింటన్ టోర్నీలో..

## ఇంటిదారి పట్టిన సింధు, కిరణ్

### సెమీస్‌కు సాత్విక్, చిరాగ్ జోడీ



**న్యూఢిల్లీ:** స్వదేశంలో జరుగుతున్న ఇండియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సింగిల్స్ విభాగాల్లో భారత ఆశలు మోస్తున్న పివి సింధు, కిరణ్ జార్జి పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పివి సింధు నిష్క్రమించగా, పురుషుల డబుల్స్‌లో రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టి జోడీ ఇండియా ఓపెన్ బీడబ్ల్యూఎఫ్ సూపర్ 750 ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు చేరుకుని త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించింది. పురుషుల డబుల్స్ విభాగంలో సాత్విక్‌చిరాగ్ ద్వయం తమజోరును కొనసాగిస్తూ సెమీస్‌కు దూసుకెళ్లగా సింధు, జార్జి ఓటములు పాలై నిరాశపరిచారు. ఏకంగా 21 మందితో ఈ టోర్నీ బరిలోకి దిగిన భారత్ తరఫున ఇక మిగిలింది సాత్విక్ జోడీనే కావడం గమనార్హం. ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్ పోరులో సాత్విక్, చిరాగ్ ద్వయం 21-10, 21-17తో జిన్ యంగ్‌కంగ్ మిన్ హ్యూక్ (దక్షిణ కొరియా) జంటను చిత్తుచేసింది. ఇక సింధు 9-21, 21-19, 17-21తో జార్జియానా మరిస్క (ఇండోనేషియా) చేతిలో పోరాడిఓడింది. పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి 13-21, 19-21తో వెంగ్ హాంగ్ యంగ్ (చైనా)కు తలవంచాడు. సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి గత ఏడాది కొరియాకు చెందిన యోంగ్ జిన్ మరియు కాంగ్ మిన్ హ్యూక్‌లపై సమగ్ర 21-10, 21-17 తేడాతో విజయం సాధించి, రన్నరప్‌గా నిలిచారు. తదుపరి ఏడో సీడ్‌లు తమ వరుసగా రెండో ఫైనల్‌లో స్థానం కోసం ఇండోనేషియాకు చెందిన స్జెఫీ గో మరియు నూర్ ఇజ్జుద్దీన్‌లతో తలపడతారు.

### ఆస్ట్రేలియన్ ఓపెన్ డబుల్స్‌లో..

## బాలాజీ జోడీ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్‌లో ఎన్ శ్రీరాం బాలాజీ, మిగుల్ ఏంజెల్ రియాస్ వరేలా జోడి.. రెండో రౌండ్‌లో ఓడిపోయింది. భారత ఆటగాడు బాలాజీ, మెక్సికో ప్లేయర్ వరేలా.. ఇద్దరూ గట్టి పోటీ ఇచ్చినా.. 67 (7), 64, 36 స్కోరుతో పోర్చుగీస్ జోడి నునో బోర్జెస్, ఫ్రాన్సిస్కో కాబ్రల్ చేతిలో పరాజయం చవిచూశారు. సుమారు రెండు గంటల 9 నిమిషాల పాటు మ్యాచ్ రసవత్తరంగా సాగింది. తొలి సెట్ 56 నిమిషాలపాటు హోరాహోరీగా సాగింది. ట్రైబేకర్‌లో బోర్జెస్, కాబ్రల్ జోడి వత్తిడిలో పైచేయిసాధించింది. ఆ తర్వాత రెండో సెట్‌లో ఇండో మెక్సిన్ జోడి తీవ్రంగా పోరాడింది. కీలకమై మూడవ సెట్‌లో బోర్జెస్‌కాబ్రల్ జోడి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. అంతకు ముందు జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో భారత ఆటగాడు ఎన్ శ్రీరామ్ బాలాజీ మరియు అతని మెక్సికన్ భాగస్వామి మిగ్యుల్ ఏంజెల్ రెయెస్‌వరేలా రాబిన్ హాస్ మరియు అలెగ్జాండర్ నెడోవిసోవ్‌లపై వరుస సెట్లలో విజయం సాధించి రెండో రౌండ్‌లోకి ప్రవేశించారు. బాలాజీ మరియు రెయెస్ వరేలా తమ ప్రత్యర్థుల 16తో పోలిస్తే 23 మంది విజేతలను అధిగమించి అత్యుత్తమ నిలకడ ప్రదర్శించారు.

## దేశవాళీ క్రికెట్‌కై స్టార్ ఆటగాళ్ల క్యూ



**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ పేలవ ప్రదర్శన చేసిన విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో గెలిచినప్పటికీ ఆ తర్వాత వరుసగా మ్యాచ్‌లు ఓడిపోయి సిరీస్‌ను 31తో కోల్పోయింది. దీంతో ఈ సిరీస్ తర్వాత భారత జట్టును ప్రక్షాళన చేస్తారనే వార్తలువచ్చాయి. ఇందులో భాగంగా ఇటీవల కాలంలో భారత జట్టు టెస్టుల్లో పేలవ ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో బిసిసిఐ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియర్ ప్లేయర్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజాలకు ఉద్వాసన తప్పదని ప్రచారం జరిగింది. అయితే ఈ సిరీస్‌పై బిసిసిఐ సమీక్ష సమావేశం నిర్వహించింది.


ఇందులో ఆటగాళ్లపై చర్యలు తీసుకోనప్ప టికీ డొమెస్టిక్ క్రికెట్‌లో ఆడాలని సూచించింది. జాతీయ జట్టు ఎంపికకు పరిగణలోకి తీసుకోవాలంటే ఇకపై ఆటగాళ్లు దేశవాలీ క్రికెట్‌లో తప్పనిసరిగా ఆడాలి. ఆటగాళ్లు బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్ట్ పొందాలంటే కూడా దేశవాళీ క్రికెట్‌లో తప్పనిసరిగా ఆడాలి. కాగా ప్రపంచ కప్ 2024 తర్వాత విరాట్ కోహ్లి, రోహిత్ శర్మలు ఆ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఇక త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న టి20 సిరీస్‌కు రిషభ్ పంత్‌ను ఎంపిక చేయలేదు. అతడికి విశ్రాంతి ఇచ్చారు. దీంతో ఈ ముగ్గురు రంజీ ట్రోఫీలో ఆడాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.

# వాణిజ్యం

## ప్రపంచంలో తొలి 'సిఎన్‌జి' స్కూటర్

**ముంబై, జనవరి 19:** ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్ ప్రపంచంలోనే తొలి సిఎన్‌జి స్కూటర్‌ను తీసుకురానుంది. దీని కోసం సన్నాహాలు మొదలు పెట్టింది. భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో టీవీఎస్ తన ఫస్ట్ సిఎన్‌జి స్కూటర్‌ను ఆవి ష్కరించింది. జుపిటర్ 125 సిఎన్‌జి పేరుతో దీన్ని పరిచయం చేసింది. సందర్శన సందర్భంగా స్కూటర్‌లోని కొన్ని ఫీచర్లను రివీల్ చేసింది. టీవీఎస్ జుపిటర్ 125 సిఎన్‌జిలో 124.8సీసీ, సింగిల్ సిలిండర్, ఎయిర్‌కూల్డ్ బై ఫ్యూయల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 7.2 హార్స్, ఉత్పత్తి చేస్తుంది. సీవీటీ ఆటోమేటెడ్ గేర్బాక్స్ ఈ స్కూటర్ను తీసుకురానుంది. టాప్‌స్పీడ్ గంటకు 80.5కి రెండు ఇంధన కిలోల సరఫరాతో ఈ స్కూటర్2 లీటర్ల పెట్రోల్ ట్యాంక్, 1.4ల సామర్థ్యం గల సీఎన్‌జీ సిలిండర్ ఉంటాయి. స్కూటర్ ముందు భాగంలో ఫ్యూయల్ ఫిల్లర్ క్యాప్ ఉంటుంది. ఇక సిఎన్‌జి నాజిల్ సీటు వద్ద ఉంటుంది. సిఎన్‌జి పెట్రోల్ కంబైండ్ రేంజ్ 226 కిటకిట ఇస్తుందని టీవీఎస్ గుర్తిం చింది. ఇంటికి మాక్స్ బాడీతో జూపిటర్ 125 సిఎన్‌జిని తీసుకురానున్నారు. ఎస్‌ఈడీ హెడ్‌లైట్, మొబైల్ ఛార్జింగ్ పోర్ట్, ఆల్‌ఇన్‌వన్ లాక్, సైడ్ స్టాండ్ ఇండికేటర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. ఎకోథ్రస్ట్ ఫ్యూయల్ ఇంజెక్షన్, ఇంటెలిగో టెక్నాలజీతో వస్తోంది. టీవీఎస్ జూపిటర్‌తో పాటు ఇథనాల్లో నడిచే రైడర్ 125ను ఆవి ష్కరించింది.

## టెల్కోలకు రూ.లక్ష కోట్ల ఊరట!




**ముంబై, జనవరి 19:** టెలికాం కంపెనీలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఏజీఆర్ (స్థూల సర్దుబాటు ఆదాయం) బకాయిల్లో పెద్ద మొత్తంలో మాఫీ చేయాలని చూస్తోంది. టెలికాం కంపెనీలకు దాదాపు రూ.లక్ష కోట్ల మేరఊరట లభించే అవకాశం ఉంది. గతంలో దక్కించుకున్న స్పెక్ట్రమ్‌కుగానూ బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలన్న నిబంధనను ఇటీవల తొలగించిన ప్రభుత్వం, మరోవిడత ఊరటకు సిద్ధమైనట్లు కథనాలు వెలువడ్డాయి. తాజా నిర్ణయంతో ముఖ్యంగా వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్ వంటి సంస్థలకు మేలు చేకూర్చే అవకాశం ఉందని విశ్లేషకులు నిర్ధారించారు. ఏజీఆర్ విషయంలో ప్రభుత్వ నిర్వహణను సుప్రీంకోర్టు సమర్థిస్తూ తీర్పు వెలువరించడంతో ఆయా కంపెనీలపై దాదాపు రూ.1.47కోట్ల మేర భారం పడిపోయింది. ఇందులో దాదాపు 75 శాతం మేర వడ్డీ, పెనాల్టీ, పెనాల్టీ మీద వడ్డీని పొందుతున్నారు. వొడాఫోన్ ఐడియానే అత్యధికంగా చెల్లించాల్సి ఉండగా.. ఎయిర్‌టెల్, టాటా టెలీ సర్వీసెస్ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. 2025 మార్చి నాటికి వొడాఫోన్ ఐడియా బకాయిలు రూ.80వేల కోట్లకు, ఎయిర్‌టెల్ బకాయిలు రూ.42వేల కోట్లకు పెరిగే అవకాశం ఉందని టెలికాం వర్గాలు చెబుతున్నాయి. టెలికాం కంపెనీల ప్రతినిధులతో టెలికాం విభాగం పలుమార్లు సమావేశమైంది. ఈసందర్భంగా ఆర్థికంగా తాము ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఆయా కంపెనీలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. ఈ నేపథ్యంలో వడ్డీపై 50శాతం, పెనాల్టీలు, పెనాల్టీలపై విధించిన వడ్డీని 100 శాతం మేర మాఫీకి ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపాయి. ఈ ప్రతిపాదన యధాతథంగా కార్యరూపం దాల్చితే దాదాపు రూ.లక్ష కోట్ల మేర టెలికాం కంపెనీలకు ఊరట లభించనుంది. ముఖ్యంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన వొడాఫోన్ ఐడియాకు భారీఊరట లభించనుంది. ఈ నిర్ణయం వల్ల ఆ కంపెనీ బకాయిలు దాదాపు రూ.52 వేల కోట్ల మేర తగ్గనున్నాయి. ఎయిర్‌టెల్‌కు రూ.38వేల కోట్లు, టాటా టెలీసర్వీసెస్‌కు రూ.14 వేలకోట్ల మేర ఊరట లభించనుంది.

## క్రిప్టోకు కలిసొచ్చే కాలం



**వాషింగ్టన్, జనవరి 19:** గత నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరిగిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. అయితే జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ తరుణంలో అమెరికా క్రిప్టోకరెన్సీకి జాతీయ ప్రాధాన్య త ఇచ్చే ఆర్డర్‌ను జారీ చేయాలని యోచిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. ఈ చర్య పాలసీ మార్పును సూచిస్తుందని అలాగే ప్రభుత్వ నిర్ణయాలను రూపొందించడంలో క్రిప్టో పరిశ్రమకు మరింత ప్రముఖ పాత్రను అందించాలని భావిస్తున్నారు. నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఆర్డర్ క్రిప్టోకరెన్సీకి జాతీయ హోదా సూచిస్తుంది, పరిశ్రమతో సహకరించడానికి ప్రభుత్వ ఏజెన్సీలను ప్రోత్సహిస్తుం ది. దీనికితోడు క్రిప్టోకరెన్సీ సలహా మండలిని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బిట్‌కాయిన్ 101,021.39 బిలియన్ డాలర్ల మార్కెట్ క్యాప్‌తో 2 లక్షల కోట్ల వద్ద ట్రేడవు తోంది. డోనాల్డ్ ట్రంప్ ఇనాగురాల్ కమిటీకి కాయిన్‌బేస్, రిపుల్ వంటి ప్రముఖ సంస్థల నుండి విరాళాలతో సహా క్రిప్టోకరెన్సీ పరిశ్రమ నుండి గొప్ప సపోర్ట్ అందుకున్నారు. అతని రెండవ పదవీకాలం ప్రారంభానికి కొద్ది రోజుల ముందు వైట్ హౌస్‌లో పరిశ్రమ అడ్మినిస్ట్రేషన్‌తో సంబం ధాలను జరుపుకుంటూ వాషింగ్టన్‌లో క్రిప్టో బాల్ ప్రారంభం చేసుకునేందుకు సిద్ధమైంది. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరి పాలనలో ఎన్నో నియంత్రణ సవాళ్లను ఎదుర్కొన్న క్రిప్టో రంగానికి ఈ చొరవ భారీ మార్పును సూచిస్తుంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్‌తో సహా ఫెడరల్ ఏజెన్సీలు ఇటీవలి సంవత్సరాలలో క్రిప్టో కంపెనీలకు వ్యతిరేకంగా 100 కంటే పైగా అమలు చర్యలను ప్రారంభించాయి. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో అన్ని ప్రభుత్వ ఏజెన్సీలు డిజిటల్ ఆస్తులపై వాటి విధానాలను సమీక్షించాల్సిన ఆదేశాలు ఉండవచ్చు. క్రిప్టోకరెన్సీ సంస్థలకు సంబంధించిన వాజ్యం గురించి కూడా చర్చ జరుగుతోంది అని సంబంధిత వర్గాలు బ్లూమ్‌బెర్గ్‌కి తెలిపాయి. అయితే బినాన్స్ హోల్డింగ్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలను నిలిపివేయవచ్చు, ఈ చర్యను పరిశ్రమ అత్యంత ప్రాధాన్యతగా పరిగణించింది. పరిశీలనలో ఉన్న మరో కీలక అంశం జాతీయ బిట్‌కాయిన్ స్టాక్‌పైల్‌ను సృష్టించడం అని నివేదిక పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14